

నిష్పక్షపాతం.. సత్యనిష్ఠ..
అంకితభావం..
ప్రజల మేలు కోసం చూపే తెగువ
పత్రికలకు ఆవశ్యం.

# ఆంధ్రపత్రిక


స్వాతంత్ర్య సమరానికి అక్షరాయుధాలు అందించిన ఏకైక దినపత్రిక - స్థాపితం 1914

విజయవాడ సంపుటి : 60 సంచిక : 332 • పేజీలు : 12 • శనివారం 24 ఆగస్టు 2024 • వెల : రూ. 5.00 Published from : Vijayawada| Visakhapatnam |Srikakulam | Rajahmundry|Kurnool|Guntur|Ongole| Nellore Tirupati


- జగన్ అనే భూతాన్ని భూస్థాపితం చేయాలి
- గ్రామాల అభివృదికి పెద్దపీట వేసేలా కార్యక్రమాలు
- ఉపాధి కింద వందరోజుల పని ద్వారా అభివృద్ధి
- నరేగా కింద రూ.4,500 కోట్ల పనులకు అనుమతి
- నియోజక వర్గానికి ఎమ్మెల్యే ఎంత ముఖ్యమో, గ్రామానికి సర్పంచ్ కూడా అంతే ముఖ్యం
- జగన్ సభలు, పర్యటనలు చేయాలంటే స్కూళ్లు మూసేసేవారు..
- గత 5 ఏళ్లలో గ్రామాలకు ఇవ్వాల్సిన డబ్బులు ఇవ్వలేదు
- రాష్ట్ర వ్యాప్తంగా ఒకే రోజు 13,326 పంచాయతీల్లో గ్రామసభలు
- గ్రామ అవసరాల కోసమే పనులు చేయాలి తప్ప కాంట్రాక్టర్ల అవసరాలు కోసం కాదు...



## ప్రజలకు న్యాయం జరిగేలా పాలన..

### స్వర్ణ వానపల్లి గ్రామసభలో సిఎం చంద్రబాబు నాయుడు

**అంబేద్కర్ కోనసీమ,ఆగస్టు 23 (ఆంధ్రపత్రిక):** జగన్ లాంటి వ్యక్తులు ఈ సమాజానికి చేటు అని.. కానీ జగన్ అనే భూతం ఇంకా ఈ రాష్ట్రాన్ని పట్టుకుని వేలాడుతోందని ముఖ్యమంత్రి చంద్రబాబు విమర్శించారు. ఆ భూతాన్ని ప్రజలు శాశ్వతంగా భూస్థాపితం చేస్తేనే రాష్ట్రానికి భవిష్యత్తు అని చంద్రబాబు అన్నారు. గత 5 ఏళ్లలో గ్రామాలకు ఇవ్వాల్సిన డబ్బులు ఇవ్వలేదని.. సర్పంచులని వేధించారని అన్నారు. నియోజక వర్గానికి ఎమ్మెల్యే ఎంత ముఖ్యమో, గ్రామానికి సర్పంచ్ కూడా అంతే ముఖ్యం అని అన్నారు. చివరకు గత 5 ఏళ్లలో,

మిగతా 7లో

## రష్యా-ఉక్రెయిన్ చర్చించుకోవాలి

- ఉక్రెయిన్ చేరుకున్న ప్రధాని నరేంద్ర మోదీ
- జెలెన్స్కీతో మోదీ భేటీ..స్మారక ప్రాంతం సందర్శన
- రష్యా-ఉక్రెయిన్ సంక్షోభంపై ఇరువురు నేతలు చర్చలు
- జెలెన్స్కీ భుజంపై చేతులు వేసి మోదీ ఆత్మీయంగా పలకరింపు
- ఘర్షణకు దిగకుండా..చర్చలు జరిపి పరిష్కరించుకోవాలి
- రష్యా-ఉక్రెయిన్‌ల మధ్య సఖ్యత కోరుకుంటున్న మోదీ..
- చర్చలు-దౌత్యం ద్వారా శాంతికి మార్గం ఉంటుంది..



**కీవ్,ఆగస్టు 23 :** భారత ప్రధాని నరేంద్ర మోదీ ఉక్రెయిన్ అధ్యక్షుడు జెలెన్స్కీతో భేటీ అయ్యారు. భేటీలో ఉక్రెయిన్ రాజ ధాని కీవ్‌లోని అమరుల స్మారక ప్రాంతానికి చేరుకున్న మోదీకి జెలెన్స్కీ ఘనంగా స్వాగతం పలికారు. అనంతరం మోదీని అలిగనం చేసుకొని అక్కడి నుంచి రష్య దాడిలో మరణించిన చిన్నారుల స్మారక ప్రాంతానికి తీసుకొళ్లారు. వెళ్లే

మిగతా 7లో

## అచ్యుతాపురం ఘటన..

- ఈ ఘటనపై ఎన్‌హెచ్ఆర్‌సి సుమోటోగా కేసు
- రెండు వారాల్లోగా సమగ్ర నివేదిక ఇవ్వాలని ఆదేశం



**న్యూఢిల్లీ, ఆగస్టు 23 :** అచ్యుతాపురం సెజ్ ప్రమాద ఘటనపై జాతీయ మానవ హక్కుల కమిషన్ స్పందించింది. దీనిపై

మిగతా 7లో

## కేజ్రీవాల్‌కి తప్పని ఎదురుచూపులు

- 5వ తేదీకి విచారణ వాయిదా వేసిన సుప్రీం



**న్యూఢిల్లీ,ఆగస్టు 23 :** సీబీఐ నమోదు చేసిన ఎక్సైజ్ పాలసీ కేసులో బెయిలు కోసం ఢిల్లీ ముఖ్యమంత్రి అరవింద్ కేజ్రీవాల్ దాఖలు చేసిన పిటిషన్‌పై విచారణను సెప్టెంబర్ 5వ తేదీకి సుప్రీంకోర్టు శుక్రవారం వాయిదా వేసింది. దీంతో బెయిల్ కోసం

మిగతా 7లో

## ఎయిరిండియాకు భారీ జరిమానా

**న్యూఢిల్లీ,ఆగస్టు 23 :** ఎయిరిండియాకు డైరెక్టర్ జనరల్ ఆఫ్ సివిల్ ఏవియేషన్ (డిజిసిఎ) శుక్రవారం రూ.90 లక్షల జరిమానా విధించింది. జులై 9న ముంబయి నుండి రియాద్కు అర్హత లేని సిబ్బందితో విమానాన్ని నడిపినందుకు గాను ఈ జరిమానా విధించింది.ఎయిరిండియా ఆపరేషన్స్ డైరెక్టర్కు రూ. 6 లక్షలు, ట్రైనింగ్ డైరెక్టర్కు రూ. 3 లక్షలు జరిమానా విధించింది. జులై 9 ఘటనలో ట్రైనీ



మిగతా 7లో

## పిన్నెల్లి బెయిల్‌పై హైకోర్టులో విచారణ..

### షరతులతో కూడిన బెయిల్‌ను మంజూరు చేసిన హైకోర్టు



**అమరావతి,ఆగస్టు 23 (ఆంధ్రపత్రిక):** వైఎస్ఆర్ కాంగ్రెస్ పార్టీకి చెందిన పల్నాడు జిల్లా మాచర్ల అసెంబ్లీ నియోజకవర్గం మాజీ ఎమ్మెల్యే పిన్నెల్లి రామకృష్ణారెడ్డికి భారీ ఊరట లభించింది. ఆయనకు బెయిల్ లభించింది. ఈ మేరకు ఆయనకు ఏపీ హైకోర్టుకు షరతులతో

మిగతా 7లో

## యువతకు ఉద్యోగాల కల్పన..



- మంగళగిరిలో పైలట్ ప్రాజెక్టుగా స్కిల్ సెన్సస్ సర్వే
- అధికారులను మంత్రి నారా లోకేశ్ ఆదేశాలు

**అమరావతి, ఆగస్టు 23 (ఆంధ్రపత్రిక):** మంగళగిరిలో పైలట్ ప్రాజెక్టుగా స్కిల్ సెన్సస్ సర్వే చేపట్టాలని అధికారులను మంత్రి నారా లోకేశ్ ఆదేశించారు. స్కిల్ సెన్సస్

మిగతా 7లో

## పంచాయతీ వ్యవస్థ దేశానికి వెన్నెముక



**అన్నమయ్య,ఆగస్టు23 (ఆంధ్రపత్రిక):** రాజకీయాలకు అతీతంగా రాష్ట్రాభివృద్ధి కోసం ఆలోచించాలని ఏపీ డిప్యూటీ సీఎం పవన్‌కల్యాణ్ అన్నారు. గ్రామాలకు ఏం కావాలనేదానిపై చిత్తశుద్ధితో ఆలోచిస్తేనే మంచి జరుగుతుందని చెప్పారు. రాష్ట్ర అభివృద్ధి, స్వర్ణ గ్రామాలు

మిగతా 7లో

- వైకాపా పాలనలో పంచాయితీ వ్యవస్థ నిర్వీర్యం
- గ్రామసభల ద్వారానే అభివృద్ధికి ప్రణాళికలు
- బాధ్యతగా పనిచేయాలన్నదే కూటమి లక్ష్యం
- చంద్రబాబు సమర్థతోనే అప్పల నుంచి బయటపడగలం?
- గ్రామాలు బాగుంటేనే దేశం బాగుంటుంది..
- దాతలు ముందుకొస్తే తాను కూడా నిధులు తీసుకొొచ్చి.. క్రీడా మైదానాలు ఏర్పాటు
- 'స్వర్ణ గ్రామ పంచాయతీ' పేరిట నిర్వహించిన సభలో పవన్

## పథకాల పేర్లు మార్పు..

- ఏపీలో మరో 6 పథకాల పేర్లు మార్చిన కూటమి ప్రభుత్వం..
- ఈ పథకాలన్నీ పాఠశాల విద్యాశాఖ అమలు చేస్తున్న పథకాలు
- ఆరు పథకాల పేర్లను మారుస్తూ ప్రభుత్వం ఉత్తర్వులు జారీ




**అమరావతి, ఆగస్టు 23 (ఆంధ్రపత్రిక):** ఏపీలో కూటమి ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన తర్వాత పలు ప్రభుత్వ పథకాల

మిగతా 7లో



## నేపాల్‌లో ఘోరం

- నేపాల్‌లో నదిలోకి దూసుకెళ్లిన బస్సు
- 14 మంది భారతీయ పర్యాటకుల మృతి
- అదుపుతప్పి నదిలో పడిపోయిన బస్సు
- బస్సులో 40 మంది భారతీయులు..
- భారీ వర్షాలతో సహాయక చర్యలకు ఆటంకం

**ఖాట్మండ్,ఆగస్టు 23 :** నేపాల్‌లో మరో ఘోర ప్రమాదం చోటుచేసుకుంది. భారత పర్యటకులు ప్రయాణిస్తున్న ఓ బస్సు నదిలోకి దూసు కెళ్లింది. తనాహున్ జిల్లాలో ఈ ఘటన చోటుచేసుకుంది. ప్రమాదం సమయంలో బస్సులో 40 మంది ప్రయాణికులున్నారు.వీరంతా

మిగతా 7లో

## వాస్తవాలు మాట్లాడాలి



- తప్పుడు ప్రచారాలతో జగన్ రాజకీయం
- అచ్యుతాపురం ఘటనపై అబద్దాలు తగవు
- ప్రభుత్వం తక్షణమే స్పందించి చర్యలు
- మంత్రి అచ్చెన్నాయుడు వెల్లడి

**అమరావతి,ఆగస్టు 23 (ఆంధ్రపత్రిక):** అబద్దాలే జన్మనక్షత్రం, తప్పుడు ప్రచా రాలు లక్ష్యంగా మాజీ సీఎం జగన్

మిగతా 7లో

## సెజ్ బాధితులకు జగన్ పరామర్శ



- ప్రభుత్వ నిర్లక్ష్యం కొట్టొచ్చినట్లుగా ఉంది..
- అచ్యుతాపురం ఘటన బాధాకరమని వ్యాఖ్య
- బాధితులకు మెరుగైన వైద్యం అందించండి
- పరిహారం ఇవ్వకుంటే నేనే వచ్చి ధర్నా చేస్తా..

**అనకాపల్లి,ఆగస్టు 23 (ఆంధ్రపత్రిక):** అచ్యుతాపురం ఘటన బాధాకరమని.. ప్రమాదం జరిగింది పట్టపగలైనా ప్రభుత్వం పూర్తిగా నిర్లక్ష్యంగా వ్యవహరించిందని వైఎస్ జగన్ అన్నారు. వైసీపీ అధినేత, మాజీ సీఎం వైఎస్ జగన్ శుక్రవారం అనకాపల్లిలో

మిగతా 7లో

ఒరులేయని యొనరించిన నరవర యప్రియము తన మనంబున కగు దా
నొరులకు నవి సేయకునికి పరాయణము పరమ ధర్మపథముల కెల్లన్

ఆంధ్రపత్రిక

వ్యవస్థాపకులు: దేశోద్ధారక విశ్వదాత శ్రీ కాశీనాథుని నాగేశ్వరరావు పంతులు

# నేరచరితులు ఇంకా ఎన్నాళ్ళు?

మొన్ననే సార్వత్రిక ఎన్నికలు ముగిసి, ఫలితాలు వచ్చి, కొత్త ప్రభుత్వం అధికారంలోకి వచ్చింది. తాజా సమాచారం ప్రకారం నేరచరిత్ర కలిగిన చాలామంది నేతలు ఎన్నికల్లో గెలిచి, చట్టసభల్లో ప్రవేశించారు.కొన్ని రాష్ట్రాల అసెంబ్లీ ఎన్నికలు త్వరలో రానున్నాయి. షరా మామూలే అవుతుంది. వివిధ రాజకీయ పార్టీలకు చెందిన నాయకులు ఎందరో నామినేషన్లు వేస్తుంటారు అఫిడవిట్లను సమర్పింస్తుంటారు..వాటిని గమనిస్తే,ఎక్కువ మంది డబ్బున్నవాళ్లే కాక,వివిధ నేరాలకు పాల్పడినవారు,అనేక కేసులు నమోదైనవారు వున్నట్లు తెలుస్తూనే వుంటుంది.అన్నీ మరచి మనం ఓటు వేస్తూనే ఉంటాం. ఇది అంతు లేని తంతు.సరే! నేరం రుజువైతే కానీ, వారి శీలం తెలియదు! అయినప్పటికీ, రాజకీయాలలో, తద్వారా ప్రభుత్వ పాలనలో నేరస్తులు,నేర స్వభావులు భాగస్వామ్యులు కావడం అనారోగ్యకరం,అనర్ధదాయకం.ఈ నేపథ్యంలో,రాజకీయాల్లో నేరచరితులు పెరిగిపోతున్నారని మేధావులు ఘోషించడమేకాదు,నివేదికలు కూడా అవే చెబుతున్నాయి.ఇది చాలా ప్రమాదకరమైన పరిణామం.చాప కింద నీరులాచట్టసభల్లోకి నేరస్తులుతామర తంపరల్లాగా చేరిపోతున్నారనే అంశం దేశానికి మంచిది కాదు.నివేదికల ప్రకారం ప్రస్తుతం దేశంలో 4వేలకు పైగా క్రిమినల్ కేసులు తాజా,మాజీ ఎంపీలు,ఎమ్మెల్యేలపై ఉన్నాయని సమాచారం.ఈ రికార్డులు ఇంకా అప్డేట్ కావాల్సిన అవసరం కూడా వుంది. సుప్రీంకోర్టు మొదలు వివిధ హైకోర్టుల నుంచి అందిన నివేదికలు నేరాలకు సంబంధించిన అంశాన్ని తేటతెల్లం చేస్తున్నాయి.ఇందులోసిట్టింగ్ ప్రజాప్రతినిధులపై సగానికి పైనే కేసులు ఉన్నట్లు తెలుస్తోంది.వీటిపై సత్వరమే విచారణ జరిపి శిక్షించాలని కొందరు ప్రజాప్రయోజన వ్యాజ్యాలు వేస్తూ ఉద్యమబాట పడుతున్నారు.ఈ కేసులపై విచారణ వేగవంతం చెయ్యాలని సుప్రీంకోర్టు ఇప్పటికే సూచించింది.నేరచరితులైన నేతలను విచారించడానికి ప్రత్యేక కోర్టులను ఏర్పాటు చెయ్యాలని రాష్ట్రాలకు సుప్రీం కోర్టు ఆదేశాలు కూడా జారీచేసింది.తీవ్రనేరాలకు సంబంధించి యావజ్జీవిత ఖైదుకు శిక్షార్హమైన కేసులు 413ఉంటే, అందులో 174మంది సిట్టింగ్ ప్రజాప్రతినిధులు ఉండడం ఆశ్చర్యకరం.ఉత్తరప్రదేశ్,బీహార్, కర్ణాటక,మహారాష్ట్రలో తీవ్ర నేరచరిత కలిగిన నేతలు ఎక్కువగా ఉన్నట్లు రికార్డులు చెబుతున్నాయి.చాలా కేసుల్లో తీవ్రమైన నేరాలకు పాల్పడినవారిపై ఇంతవరకూ ఛార్జిషీటు కూడా దాఖలు కాలేదనే సమాచారం. ఉత్తరప్రదేశ్ కు చెందిన 446, కేరళకు చెందిన 310 కేసుల్లో ఎంపీలు /ఎమ్మెల్యేలు ఉన్నట్లుగత నివేదికలు చెప్పాయి. తెలుగురాష్ట్రాల్లో తాజా,మాజీ ప్రజాప్రతినిధులపై 263 కేసులు ఉన్నాయని అంటున్నారు.ఈ సంఖ్య ఇంకా ఎక్కువగానే వుంటుందని చెప్పవచ్చు. ప్రజాప్రతినిధులుగా ఉన్న నేరస్తులకు శిక్ష పడాలని హక్కుల ఉద్యమనేత అశ్వినీకుమార్ ఉపాధ్యాయ ఆ మధ్య ప్రజాప్రయోజన వ్యాజ్యం దాఖలు చేశారు.ఈ కేసులో సుప్రీంకోర్టుకు సహాయం చెయ్యడానికి అమికస్ క్యూరీగా సీనియర్ న్యాయవాదివిజయ్ హన్సారియా నియమితులయ్యారు కూడా. పెండింగ్ కేసులకు సంబంధించిన అఫిడవిట్ ను హన్సారియా సుప్రీంకోర్టులో సమర్పించడం కూడా జరిగింది.ఈ గణాంకాలను చూస్తే భయం వేస్తోంది.ప్రజల తరపున నిలిచి,సమస్యలు పరిష్కరించి,సంక్షేమం చేపట్టి, విచక్షణాయుతంగా సమాజాన్ని,రాష్ట్రాలను,దేశాన్ని ప్రగతివైపు నడిపించాల్సినప్రజారథసారథులు ప్రజాప్రతినిధులు.వారే నేరస్తులుగా ఉంటే, నేరచరితులే చట్టసభలకు ప్రాతినిధ్యం వహిస్తే, రాజ్యాంగస్ఫూర్తి,ప్రజాస్వామ్య పరిరక్షణ,సామాజికనైతికత ఏమైపోవాలని బాధ్యతగల పౌరులు గగ్గోలు పెడుతూనే ఉన్నారు.ఒకప్పుడు ఎక్కువమందిసత్ శీలురు చట్టసభల్లో ఉండేవారు. చిన్న ఆరోపణ వచ్చినా,చిన్న మరక అంటినా వెంటనే పదవికి రాజీనామా చేసి,తమ నైతికతను చాటుకొని స్ఫూర్తిగా నిలిచిన నేతలు మొన్నమొన్నటి వరకూ ఉన్నారు.క్రమేపీ నైతికత కలిగినవారు రాజకీయాల్లోకి రావడం తగ్గిపోయింది. నేరచరితులై వచ్చినవారు,వచ్చిన తర్వాత నేరస్తులుగా మారిపోతున్నవారు పెరిగిపోతున్న దశలో రాజకీయ సమాజం ఉండడం చాలా బాధాకరం.చట్టాలు చెయ్యవలసినవారే చట్టవ్యతిరేక కార్యాలు చేపడితే,రాజకీయాలుఎటు పోతున్నాయని ప్రశ్నించుకోవాలి, ఆవేదన చెందాలి.అదే సమయంలో ఇక్కడ ఒక అంశాన్ని గుర్తుపెట్టుకోవాలి.రాజకీయ కక్షల్లో భాగంగా నిందలు వెయ్యడం వేరు,నిందలు మొయ్యడంవేరు,నిజంగా నేరస్తులై ఉండడం వేరు.ముందు నేరం రుజువవ్వాలి. రుజువై,శిక్ష పడే పరిస్థితి రావాలి. నిష్పక్షపాతం,న్యాయం,ధర్మం విచారణా తీరులో అమలవ్వాలి.నేరస్తుడుగా రుజువైన వ్యక్తిని ఎన్నికలకు అనర్హుడిగా ప్రకటించాలి.నేరస్వభావుడికి,నేరచరితుడికి ఓటు వెయ్యకుండా ప్రజలుతమ పాత్రను పదునుగా పోషించాలి.ఎలక్షన్ కమీషన్, న్యాయవ్యవస్థలు, రాజ్యాంగశక్తులు స్వేచ్ఛాయుత వాతావరణంలో తమ వృత్తిధర్మాన్ని పాటించగలిగే పటిష్ఠమైన పరిస్థితులు నెలకొని ఉండాలి.ఇవన్నీ కాస్త ఆలోచన ఉన్న పౌరులను తొలుస్తున్న ప్రశ్నలు. తప్పు ఎక్కడ ఉందని ప్రశ్నించుకుంటే,అడగడుగునా కనిపిస్తోంది. ఈ ప్రక్షాళన ఆచరణలో సాధ్యమా? అన్నది పెద్ద ప్రశ్న.ప్రతి తప్పుకు–ఇంకొక తప్పుతో ముడిపడి ఉన్న వ్యవస్థలోమనం ఉన్నాం.పండిట్ జవహర్ లాల్ నెహ్రు,లాల్ బహుదూర్ శాస్త్రి, మొరార్జీదేశాయ్,పటేల్, ప్రకాశంపంతులు వంటి నేతల చరిత చరిత్ర పుటల్లోకి వెళ్ళిపోయింది. ఇప్పటికీ సత్ శీలురైన ప్రజాప్రతినిధులు లేకపోలేదు.కాకపోతే,ఆ సంఖ్య తగ్గిపోతూ ఉండడమే ఆవేదన రగిల్చే అంశం.పెండింగ్ కేసులు సత్వరం పరిష్కారం కాకపోవడానికి సిబ్బంది కొరత ఒక కారణం.రాజకీయ వత్తిళ్లు,ప్రభావం ప్రధానమైన కారణాలుగా భావించవచ్చు.చట్టాల్లో ఉండేకొన్ని లోపాలు లేదా తమకు అనుకూలంగా ఉండేకొన్ని అంశాలు కూడా నిజమైన నేరస్తులను శిక్ష పడకుండా రక్షిస్తూ ఉన్నాయనే వాదనలు కూడా ఉన్నాయి.నేరస్వభావిని అధికారపు అందలం ఎక్కకుండా ఆపటం ప్రజల చేతుల్లోనే ఉంది,అది ఓటుకున్న శక్తి.నేరస్తుడ్ని ఎన్నికల నుంచి బహిష్కరించడం రాజ్యాంగ శక్తుల్లో ఉంది.ఇవన్నీ కచ్చితంగా జరిగితే,జరగనిస్తే మంచివాళ్లు రాజకీయాల్లోకి వచ్చే అవకాశం ఉంటుంది.కోట్లాది రూపాయల డబ్బుమయంగా మారినఎన్నికల ప్రక్రియ మారకపోతే నేరచరితుల సంఖ్య ఇంకా పెరగడం తప్ప,తరగడం జరిగేపని కాదు. టిఎన్ శేషన్ వంటి అధికారులు పుట్టుకురావాలని మొన్నామధ్య సుప్రీం న్యాయమూర్తులు కూడా వ్యాఖ్యానించారు.కెజె రావు వంటి వారు కలిసి 'ఎలక్షన్ వాచ్' ద్వారా అక్రమాలను వెలికితీయడానికి కొంత ప్రయత్నం చేశారు.ఇటువంటి ప్రయత్నాలు ఎంతోకొంత సహకరించినా,మూల వ్యవస్థలలో మార్పులు రాకాపోతే ఆశించిన న్యాయం జరుగదు.ప్రస్తుత సామాజిక దృశ్యంలో,నైతికత అనే మాట ఒక ఆచరణ సాధ్యంకాని అంశంగానే మిగిలివుంది.అసమర్థుడి మొదటి లక్షణం గానే నిలిచివుంది.మనిషి ఆశాజీవి కదా,ఏదో రోజు పెనుమార్పు,సరికొత్త చైతన్యం వస్తాయని ఆశిద్దాం.రావాలని బలంగా కోరుకుందాం

# అన్న క్యాంటీన్ సరే, నాణ్యమైన అన్నం ఎక్కడ ?

- డబ్బే పరమావధిగా దోచుకుంటున్న దాబాలు హోటళ్లు
- డా. యం. సురేష్‌బాబు, నివాసితులు సంక్షేమ సంఘం

ఆగస్టు 15 నుంచి ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వం రాష్ట్రంలో వంద అన్న క్యాంటిన్లకు శ్రీకారం చుట్టింది. ఇది కేవలం లక్ష మంది పేదల క్షుద్బాధ తీరుస్తోంది. మంచిదే కానీ చాలా నియోజకవర్గాల్లో, మండలాల్లో ఈ పథకం అమలుకు నోచుకోలేదు. గ్రామాల నుంచి అవసరాల నిమిత్తం పట్టణాలకు వచ్చే పేదవారికి ఉపయుక్తంగా ఉంటుంది. కానీ అక్కడ తినలేని మధ్యతరగతి జీవికి జేబుకు చిల్లు పడుతుంది. దాహార్తి తీర్చుకోవడానికి వందలు ఖర్చు చేయాల్సిందే, సింగల్ యూజ్ ప్లాస్టిక్ నిషేధిస్తామని ఉత్తర ప్రగల్భాలకు పలుకుతున్నారు. నగరాలలో ఎక్కడా టాయిలెట్స్ కనిపించవు, కనిపించినా పూర్తిగా దుర్గంధం వెద జల్లుతుంటాయి.బ్రిటిష్ హయాంలో 1800 లో ఏర్పడిన ఇండియన్ సరైస్ చట్టంలో హోటళ్లు లాడ్జీలు టాయిలెట్లకు అనుమతి ఇవ్వాలని బాటసారులకు ఉచిత నీటిని అందించాలని ఉంది. ఈ చట్టం ప్రకారం, మీరు హోటళ్లలో నీటిని ఉచితంగా అడగవచ్చు నేరుగా వాష్‌రూమ్‌ను ఉపయోగించవచ్చు. దేశంలోని అనేక రాష్ట్రాలు జిల్లాలు సరైస్ చట్టం, 1867 కింద హోటళ్ల రిజిస్ట్రేషన్‌ను తప్పనిసరి చేశాయి. ఈ చట్టం ప్రకారం పెంపుడు జంతువులకు నీటిని కూడా అడగవచ్చు. కాబట్టి, హోటళ్లలో ఉచితంగా నీరు త్రాగడానికి వాష్‌రూమ్ సౌకర్యాలను ఉపయోగించుకునే హక్కు ప్రతి పౌరుడికి ఉంది. మహిళలు, పిల్లలు హోటళ్లలో మంచినీరు, మరుగుదొడ్లు వినియోగించుకునేలా ప్రభుత్వం చర్యలు చేపట్టాలి. హోటల్ రెస్టారెంట్ బార్ వారు తిరస్కరించి నట్లయితే, వారి ఆరోగ్య లైసెన్స్ రద్దు చేయబడే ప్రమాదం ఉందని వారి ట్రేడ్ లైసెన్స్ పునరుద్ధరించబడదని ఈ చట్టంలో పేర్కొంది. ఈ చొరవ కింద కొన్ని రాష్ట్రాల్లో, హోటళ్లలోనే కాదు, పబ్బులు మరియు బార్‌లలో కూడా వాష్‌రూమ్‌లను ఉచితంగా ఉపయోగించవచ్చు. కొన్ని రాష్ట్రాల్లో అలాంటి ప్రణాళికలు లేకపోయినా, టాయిలెట్లను ఉపయోగించవచ్చు, ఉచిత నీటి కోసం అడగవచ్చు. మన జీవితాలను సులభతరం చేయడానికి ఇటువంటి హక్కులు ఉన్నాయి. కాబట్టి, దానిని సరైన మార్గంలో ఉపయోగించుకునే బాధ్యత కూడా మనదే. హైవేల వెంబడి హోటళ్ల వ్యాపారుల చేతిలో కస్టమర్లు మోసపోవడం సాధారణమైంది. ప్రభుత్వ నియమం ప్రకారం, హోటల్ యజమానులు వారు అందించే ఉత్పత్తులు /సేవ, మెనూ, ధర ట్యాగ్‌ను పోస్ట్ చేయాలి. అయినప్పటికీ, ఇది సక్రమంగా అమలు చేయబడదు మరియు వారు అందించే ఆహా



ర నాణ్యతలో కూడా ఎటువంటి మెరుగుదల లేదు. చాలా మంది ప్రయాణికులు గత్యంతరం లేక హోటళ్లకు వెళుతున్నారు. రహదారి వెంట ఉన్న హోటళ్లలో నాణ్యత ఏమాత్రం ఉండదు. మంచినీరు ఉండదు, నీరు కావాలంటే ప్లాస్టిక్ బాటిల్ కొనాల్సిందే. కస్టమర్లు ఎక్కువమంది ఉన్నప్పుడు రెండు లీటర్ల బాటిల్స్ కూడా ఉండవు. మంచి నీరు ఉండదు కానీ ఫౌంటెన్ నుండి నీరు పడుతుంటుంది. టర్కీ కోళ్లు, ఫారం కోళ్లు, కుందేళ్లు, బాతులు కృతిమ వాతావరణంలో పెంచుతుంటారు. కస్టమర్లను దోచుకోవడం పరమావధిగా ప్రవర్తిస్తుంటారు. కస్టమర్లు బిల్లు కూడా చూడకుండా డబ్బులు కడుతున్నారు. నగరాల్లో ఉండే రద్దీ హోటల్స్ లోనే వారం రోజుల క్రిందటి చికెన్ మటన్ దర్శనమిస్తుంది, ఎక్కడో అడవిలో ఉండే హోటల్స్ లోని తిండిపదార్థాల గురించి చెప్పక్కర్లేదు. వీటిని నియంత్రించడానికి ఎవరూ ఉండరు, సానిటరీ ఇన్స్పెక్టర్లు, ఫుడ్ ఇన్స్పెక్టర్లు, రెవెన్యూ సిబ్బంది, మునిసిపల్ సిబ్బంది ఎవరూ పట్టించుకోరు. ఒక్క హోటల్ లోను ధరల పట్టిక ఉండదు. టీ వాటర్ బాటిల్ కొని వంద రూపాయలు ఇస్తే చిల్లర రాదు. ఇద్దరు టిఫిన్ చేస్తే ఐదువందల రూపాయలు. మరిన్ని హోటళ్లు థర్మల్ స్టేషన్ లో ఉత్పత్తి అయ్యే విద్యుత్ కేవలం వీరి వెలుగు కోసం అన్నట్లు జిగేల్ జిగేలమని వెలుగుతుంటాయి. ఎవడెట్లా పోతే నాకేంటి అని కస్టమర్లు నోరు మెదపక ఉన్నారు. తరచూ ప్రయాణాలు చేసే వారికి వేరే మార్గం లేదు, వినియోగదారులు తక్కువ నాణ్యత గల ఆహారం కోసం ఎక్కువ ధర చెల్లిస్తున్నారు. బస్సు ప్రయాణం చేసే వారికి మధ్యస్థంగా ఉండే హోటల్స్ దగ్గర బస్సులు నిలుపుతున్నారు. అక్కడ రుచి శుచి శుభ్రత ఏమాత్రం ఉండదు. టాయిలెట్స్ ఛండాలంగా ఉంటున్నాయి, హోటల్ పరిసర ప్రాంతాలల్లో మూత్ర విసర్జన చేయడంతో దుర్గంధం వెదజల్లుతుంటుంది. సిగరెట్లు బీడీలు బహిరంగంగా త్రాగడం వలన మహిళలు పిల్లలు కూర్చోవడానికి ఇష్టపడరు. డ్రైవర్లకు హెల్పర్లకు కొంతమేర లబ్ది చేకూర్చడానికి, డ్రైవర్, హెల్పర్లకు కూడా ఉచితంగా భోజనం అందించాలి కావున కస్టమర్ల నుంచి డబ్బు గుంజుతున్నారు. హై వే దాబాలు డ్రైవర్లకు అతని సహాయకుడికి ప్రతి నెల రెండు వేల నుండి ఆరువేలు డబ్బు ఇచ్చి వాహనాలను నిలుపుకుంటున్నారు. ఎంఆర్పి కంటే రెట్టింపు ధరలకు చిప్స్, బిస్కెట్స్, కూల్ డ్రింక్స్, సమోసా అమ్ముతున్నా కిక్కురుమనకుండా భరిస్తున్నారు. ప్రభుత్వం ఆహార కల్తీని నిరోధించలేకపోతున్నారు. కల్తీ ఆహారం తిని ప్రయాణికులు జబ్బులు పాలవుతున్నారు. కల్తీ నూనెలు, వంట నూనెలు కందెనని తలపిస్తుంటుంది. ఈ మధ్యకాలంలో చికెన్ లాలీ పాప్, పకోడాలలో చికెన్ వేస్ట్ కాళ్ళు, స్కిన్, ప్రేగులు కలపడం సాధారణం. హై వే దాబా లో కుళ్ళిన మాంసం పెడుతున్నారని, చికెన్ బిర్యానీ బదులు కుక్క బిర్యానీ పెడుతున్నారని చాల వార్తలు చదువుతూనే ఉన్నాం. ఒక్క మాంసమే కాదు బయట చేసే ఫాస్ట్ ఫుడ్స్ అన్నింటిలో ఆహార కల్తీ ఉంటుంది. అన్ని కూడా ఆహారంలో కల్తీ అవుతూనే ఉంటున్నాయి. పరిమితికి మించి రంగులు వాడకం ఎక్కువగా ఉంటున్నది. రైల్వే స్టేషన్, బస్ స్టేషన్ కాఫీ టీ స్టాల్స్ లో సింథటిక్ పాలు వినియోగం ఎక్కువగా ఉంటున్నది. ఇక ఫాస్ట్ ఫుడ్, టిఫిన్ సెంటర్లలో కల్తీ నూనెలు ఎక్కువగా వినియోగిస్తున్నారు. పానీ పూరి చేసే ఇళ్లల్లో పందులు కూడా నివసించవు. ఫ్రూట్ సలాడ్, ఐస్ క్రీమ్, ఐస్, నూడుల్స్ తయారు చేసే ప్రదేశాలలో శుచి శుభ్రత పాటించక అవి తిన్న వారు అనారోగ్యాన్ని కొని తెచ్చుకుంటున్నారు. రంగు రంగుల కూల్ డ్రింక్ బాటిల్స్, కొన్ని వాటికి ఊరు పేరుండదు, కుర్కురే, లేస్, చిప్స్, బిస్కెట్, ముంగ్ దాల్, బాదాం మిల్క్, రోజ్ మిల్క్ అన్నీ నకిలీ ఉత్పత్తులే. ఎప్పుడో వండి పెట్టిన సమోసా, బజ్జిలు దుమ్ము పట్టి ఉంటాయి. ఫుడ్ ఇన్స్పెక్టర్లు ప్రతి రోజు తనిఖీ చేయాలి, తయారీ కేంద్రాలను పరిశీలించాలి, ఎక్కువ మోతాదులో రంగుల వాడకాన్ని , కల్తీ పాల వాడకాన్ని నియంత్రించి తగిన చర్యలు తీసుకోవాలి. ప్రభుత్వం ఇలాంటి విషయాల పట్ల ఉదాసీనంగా ఉండటం సిగ్గుచేటు. వినియోగదారులు, ప్రజలు జాగరూకత అవసరం సామాజిక మాధ్యమాలలో హైవే దోపిడీ గురించి పోస్ట్ చేయాలి, అశుభ్రత, కనీస వసతులు కల్పించలేని హోటల్స్ పై ఫిర్యాదు చేయడానికి టోల్ నంబర్లు ప్రకటించాలి.

# రాజ్యాంగాన్ని పాఠ్యాంశంగా ప్రవేశ పెట్టాలి

కేంద్రప్రభుత్వం నూతన విద్యావిధానంలో భాగంగా ప్రభుత్వ 'ప్రైవేట్ విద్యా' సంస్థల్లో ప్రాథమిక స్థాయి నుండి పీజీస్థాయి వరకు రాజ్యాంగాన్ని" కంపల్సరీ పాఠ్యాంశంగా" ప్రవేశ పెట్టి పౌరులకు రాజ్యాంగంపై అవగాహన కలిగించాలి.భారత రాజ్యాంగం ఉనికిలోకి వచ్చి 75సంవత్సరాలై ఆజాద్కా అమృతోశ్చవాలు జరుపుకుంటున్నప్పటికి జనబాహుళ్యంలో ఆశించిన మేరకు రాజ్యాంగం గురించిన అవగాహన పరిజ్ఞానం ప్రచారం చేయడములో కేంద్ర' రాష్ట్ర ప్రభుత్వాలు విఫలమైనాయి. రాజ్యాంగంలోని అంశాలు స్థానిక రాష్ట్ర ' కేంద్ర ప్రభుత్వాల ఏరుపాటు చట్టసభలు 'అభ్యర్థుల ఎన్నిక విధానం 'రాష్ట్రపతి 'ఉపరాష్ట్రపతి ఎన్నిక గవర్నర్ల నియామకం కేంద్ర జాబితా రాష్ట్ర జాబితా ఉమ్మడి జాబితా అంశాల పట్ల అవగాహన ఎన్నికల సంఘం సుప్రీమ్ కోర్ట్ హై కోర్టు లకు జడ్జీల నియామకం ప్రభుత్వాల ఏర్పాటు. చట్టాలు ప్రాథమికహక్కులు ' పౌరహక్కుల రాజకీయ " సామాజిక భద్రత చట్టాలపట్ల ప్రజలకు అవగాహన కలిగించే ప్రయత్నం జరుగలేదు.రాజ్యాంగం బ్రహ్మ పదార్థం రాజ్యాంగం అంటేఎవ్వరికీ అర్థం కానీబ్రహ్మపదార్థం"ఐయ్యింది.రాజ్యాంగమంటే "ఆంభేడ్కర్" రచించాడు అని మాత్రమే చాలా మందికి తెలుసు.రాజ్యాంగం ప్రజలకు అవగాహనలికేంద్ర ప్రభుత్వం ప్రతి పౌరునికి ఆధార్ కార్డు ఇచ్చి పౌరసత్వ గుర్తింపు ఇచ్చినట్లే ప్రతి పౌరునికి రాజ్యాంగాన్ని ఉచితంగా అందించాలి.రోడు మీద 'భగవత్గీత ' బైబిల్ కురాన్మత గ్రంథాలను ఉచితంగా లేదాతక్కువ ధరలకు అమ్మి నట్లురాజ్యాంగాన్ని వాడుకబాషలో ప్రింట్ చేసి ప్రజలకు పంచిపెట్టాలి. రాజ్యాంగ పట్ల అవగాహన 'చైతన్య సదస్సులు' చర్చాఘోస్టులునిర్వహించాలి .వివిధ సామాజిక మాధ్యమాల ద్వారా కళారూపాల ద్వారా వాడుక బాషలో నాటక ప్రదర్శన ద్వారా గ్రామీణులకు రాజ్యాంగం పట్ల అవగాహన కలిగించాలి.,రాజ్యాంగం విశ్వసనీయతఇటీవల రాజ్యాంగాన్ని మార్చాలని రద్దుచేయాలని అడ్డదారిలో రాజ్యాంగాన్ని నిట్టనిలువునా చీల్చే వ్యూహాలను నిలువరించాలి . జాతీయ స్థాయిలోచర్చలు వాదోపవాదాలు జరుగుతున్నాయి. సర్వసత్తాక ప్రజాస్వామ్య లౌకికస్వామ్య వాధ లక్ష్యాల అమలుతోనే సామాజిక ఆర్థిక న్యాయం సిద్ధిస్తుంది. ప్రపంచ చరిత్రలోనే అరుదైన అపురూప రాజ్యాంగాన్ని చట్టాలను రక్షించే పరిజ్ఞానం అవగాహన చైతన్య ము వచ్చినప్పుడేరాజ్యాంగ ఫలాలు పేదవర్గాలకుఅందుతాయి.




చట్టాలు పేదవర్గాలకు చుట్టాలు అనే విశ్వసనీయత ప్రజల్లో నెలకొనే విధంగా ప్రభుత్వం వ్యవస్థాగత సంస్కరణలు చేపట్టాలి. రాజ్యాంగం ప్రగతిశీల పాలన ఏడు దశాబ్దాల స్వాతంత్ర్య చరిత్ర లో అధికారంలో వున్న పార్టీలు ప్రభుత్వాలు రాజ్యాంగ బద్దంగా పాలనా వ్యవహారాలను నిర్వహిస్తే ఆశించిన ప్రజా సంక్షేమము సామాజిక ఆర్థికప్రగతి సిద్దించేది .ప్రజలలోరాజ్యాంగ అంశాలు ఆర్టికల్స్ పట్ల అవగాహన పరిజ్ఞానంవుంటే ప్రగతిశీల సమాజము ఆవిర్భవిస్తుంది. నిజానికి రాజ్యాంగం గురించి తెలిస్తే ప్రజలు పాలకులను ప్రభుత్వ అధికారులను ప్రశ్నిస్తారు. పాలనలో పౌరుల సంపూర్ణ భాగస్వామ్యం పెరిగి రాజ్యాంగ పీఠికలో పేరుకొన్న స్వేచ్ఛ స్వాతంత్ర్యం సమానత్వం సిద్ధించిసామాజిక ఆర్థిక రాజకీయ రంగాలలో అందరికీ సమాన అవకాశాలు కలిగి సామాజిక న్యాయం పంపిణీ న్యాయం జరుగుతుంది. రాజ్యాంగం పట్ల అవగాహన పరిజ్ఞానం వున్న ప్రజలు అంటే అధికారంలో వున్నరాజకీయ పార్టీకి అధికారంలో వున్న ప్రభుత్వాలకు పాలకవర్గాలకు ప్రభుత్వ యంత్రాంగానికి భయం నెలకొనిది.ప్రజాసమస్యల పరిష్కారదిశగా దృష్టి పెట్టకుండా ప్రజలను" మాటల మాయా ప్రపంచంలోకి "నెట్టి వేస్తూ ప్రజల దృష్టిని సమస్యలపరిష్కారము కొరకు కాకుండా కాలయాపన చేస్తున్నారు సమయాన్ని దుర్వినియోగం చేస్తున్నారు. రాజ్యాంగం లో పేరుకొన్న సంక్షేమ రాజ్య స్థాపన సంక్షోభాలను నిలయం కావడం శోచనీయం రాజ్యాంగం మేధావులు దేశములోకొంత మంది మేధావులకు మాత్రమే రాజ్యాంగం మీద అవగాహన వుంది..దేశములో రాజ్యాంగంపై సంపూర్ణ అవగాహన వున్న అడ్వకేట్స్ సంఖ్య కొద్దిగానే వుంది.విద్యావంతుల మేధావుల రా జ్యాంగ నిపుణుల సూచనలు సలహాలు పాటించే పాలకులు ప్రభుత్వాలుఅధికారంలో వున్న రాజకీయ పార్టీలకు శ్రద్ధ లోపించింది. రాజకీయ పార్టీలు రాజ్యాంగం చట్టాలు శిక్షణ" రాజకీయ పార్టీలు తమ కార్యకర్తలకు రాజ్యాంగం చట్టాల పట్ల. శిక్షణ అవగాహన తరగతులు నిర్వహించాలి .రాజకీయపార్టీలు రాజ్యాంగ పరిజ్ఞానం చట్టాలఉద్దేశ్యాలు వాటిఅమలు తీరుతెన్నులు సమాజము పైచట్టాల ప్రభావంపై అవగాహన పరిజ్ఞానం దేశ చరిత్ర సంస్కృతి భౌగోళిక వనరులు సహజవనరుల లభ్యత వినియోగం పై అవగాహన వున్న అభ్యర్థులకు ఎన్నికల్లోటికెట్లు ఇవ్వాలి . ప్రజల అభివృద్ధికి ఏమిచెయ్యాలి? ఎలా చేయాలి? ఎవరికోసం చెయ్యాలి? అన్న అంశాల మీద పరిజ్ఞానం వున్న వారే ప్రజా ప్రతినిధులుగా ఎన్నికై ప్రజాస్వామ్య వ్యవస్థ పటిష్టతకు కృషి చెయ్యాలి. కుటుంభం యూనిట్ గా రాజ్యాంగ అవగాహన కుటుంబాన్ని యూనిట్గా తీసుకోని తల్లితండ్రులు తమ పిల్లలకురాజ్యాంగం మీద అవగాహన కలిగించాలి. దేశానికి స్వాతంత్ర్యం వచ్చి 75 వసంతాలు పూర్తిచేసుకొన్న సందర్భంగా ప్రతి ఇంటి మీద జాతీయ జెండాను ఎగురవేసినట్లు ప్రభుత్వం ప్రతి ఇంటికి రాజ్యాంగాన్ని కానుకగా ఇవ్వాలి. ,,రాజ్యాంగం పాఠ్యాంశంగా ప్రవేశపెట్టాలివిధ్యాసంస్తల్లో విద్యార్థి సంఘాల కు ఎన్నికలు నిర్వహించి విద్యార్థి దశ లోనే ప్రజాస్వామ్యం రాజ్యాంగ ము పైనఅవగాహన చైతన్యం కలిగించాలి. ప్రభుత్వం కేజీటు పిజి వరకు రాజ్యాంగాన్ని పాఠ్యాంశంగా ప్రవేశపెట్టాలి

నేదునూరి కనకయ్య

# కెమెరాకే ట్రిక్కులు నేర్పిన రాజన్ బాబు

అద్భుతమైన జ్ఞాపకాలు, తియ్యటి అనుభూతులు, మధుర ఘట్టాలు, గొప్ప సన్నివేశాలు, అపురూప సంఘటనలు, మనసు దోచే దృశ్యాలు, ఆలోచింప జేసే రూపాలు... అరుదైన చిత్రాలు...వెరసి ఫొటోగ్రఫీ. వెలకట్టలేని దృశ్యాలను పదికాలాల పాటు పదిలంగా మన కళ్ల ముందు ఉంచేది ఫొటో. వంద మాటలతో చెప్పలేనిది ఒక్క ఫొటోతో చెప్పడం సాధ్యం. అంతటి శక్తి వంతమైనది ఫొటోగ్రఫీ. అలాంటి శక్తిని వశం చేసుకుని ఫొటోతో అద్భుతాలు సృష్టించిన కెమెరా మాంత్రికుడు బండి రాజన్ బాబు. కెమెరాకే ట్రిక్కులు నేర్పిన నేర్పరి రాజన్ బాబు. అంతర్జాతీయ ఖ్యాతి గడించిన రాజన్ బాబు తెలంగాణకు చెందిన వారు కావడం గర్వకారణం.బండి రాజన్ బాబు (ఫిబ్రవరి 9, 1939 – ఆగస్టు 24, 2011) ప్రఖ్యాత ఛాయా చిత్రకారులు. దృశ్య ప్రధానమైన ఛాయా గ్రహణంలో పేరు తెచ్చుకొన్న బండి రాజన్ బాబు 1939, ఫిబ్రవరి 9 న కరీంనగర్ జిల్లా కోరుట్లలో జన్మించారు. రాజన్ బాబంటే తొలుత గుర్తుకు వచ్చేవి అరకు లోయల్లో తీసిన బొండా గిరిజన మహిళల అగణిత ఛాయా చిత్రాలు. బాల్యంలో రంగులు వేయడం, చిత్రాలను గీయడం పట్ల ఆసక్తిని కనబరిచిన రాజన్ బాబు, మంచి చిత్రకారుడు కావల్సి ఉండగా, కుంచె నుండి కెమేరాకు మారడం యాదృచ్ఛికం. బాల్యం నుంచి చిత్రకళ పై మక్కువ ఉన్న రాజన్, 7వ తరగతి చదువు తున్నప్పుడు తన కజిన్ బహుకరించిన సాధారణ కొడాక్ 620 కెమేరాతో తీసిన చిత్రాలు పెక్కుమంది ప్రశంసలు అందుకొని రాజన్ లోని ఛాయాగ్రాహకుడిని వెలికి తీసింది. హైదరాబాదులోని జేఎన్టీయూ ఫైన్ ఆర్ట్స్ కళాశాలలో కమర్షియల్ ఆర్ట్ (వ్యాపార చిత్రకళ) లో డిప్లొమా కోర్స్ లో చేరిన సమయంలో, రాజన్ బాబు ప్రఖ్యాత ఛాయాగ్రహకుడు దివంగత రాజా త్రయంబక్ రాజా బహదూర్ ను కలవటం జరిగింది. రాజా త్రయంబక్ రాజా, రాజన్ బాబును కుంచె స్థానంలో కెమేరా పట్టుకోమన్న సలహా రాజన్ జీవితాన్ని మలుపు తిప్పింది. 5 సంవత్సరాల డిప్లొమా చేసి, కళాశాలలో డిస్టింక్షన్‌లో



ఉత్తీర్ణుడయి, కళాశాల యాజమాన్యం మెప్పు పొంది అదే కళాశాలలో అధ్యాపకుడిగా చేరాడు. తరువాత ఇక్రిశాట్ లో సైంటిఫిక్ ఫొటొగ్రాఫర్ గా పనిచేశారు. 1978 లో తన ఫొటో స్టుడియో స్థాపించి, రాజన్ స్కూల్ ఆఫ్ ఫొటోగ్రఫీ ప్రారంభించి ఎందరో విద్యార్థులను నిపుణులైన ఛాయా గ్రహకులుగా తీర్చిదిద్దాడు.ఛాయాగ్రహణంలో రాజన్ తొక్కిన కొత్త పుంతలు తనకు దేశీయ, అంతర్జాతీయ గుర్తింపు తెచ్చింది. 1987లో నగ్న చిత్రాలపై ఛాయాచిత్ర కళాకృతులను సమర్పించి రాయల్ ఫొటోగ్రఫీ సొసైటీ ఫెలోషిప్ పొందాడు. ఆంధ్రప్రదేశ్ స్టేట్ అకాడెమీ ఆఫ్ ఫొటోగ్రఫీ కార్యదర్శిగా ఉంటూ, భగవాన్ దాస్ తర్వాత లెన్స్ లైట్ అనే ఛాయాగ్రాహక పత్రికకు సంపాదకత్వం వహించారు. డిజిటల్ ఛాయాగ్రహణానికి ముందు ఛాయాచిత్రాలు డార్క్‌రూం (చీకటి గది) లోనే స్థిర రూపం దాల్చేవి. నెగటివ్ లు వృద్ధి చేయటానికి, స్థిరపరచడానికై రాజన్ తానే రూపొందించుకొన్న రసాయనిక సూత్రం పై ద్రవణాలు కలిపి డెవలపర్ తయారు చేసి, నెగటివ్ లను స్థిరపరిచేవారు. ఈ విధానంలో...చిత్రంలో, నలుపు, తెలుపులను ప్రస్ఫుటంగా చూపే హైడ్రోక్వినాన్ లేకుండా కేవలం మెటల్ తోనే ఫిల్మ్ ను వృద్ధిపరచి, స్థిరపరచి, నలుపు తెలుపులో ఎన్నో కళాఖండాలు సృష్టించారు. ఇది రాజన్ ప్రతిభకు నిదర్శనం. ఫొటొషాప్ లాంటి సాఫ్ట్వేర్లు లేని సమయంలో కూడా రాజన్ అద్భుతాలు చేశారు. తన కళా నైపుణ్యంతో తన ఛాయా చిత్రాలను పలు మార్లు వన్ మాన్ షో లో ప్రదర్శించి, పలువురి ప్రశంసలందుకున్నరు. రాజన్ తీసిన నగ్న చిత్రాలలో రసికత ఉంటుంది కాని అసభ్యతకు చోటు ఉండదు. అందుకే అవి రసజ్ఞుల ప్రశంసలు పొందాయి. కొడాక్ 620 తో మొదలుపెట్టిన రాజన్, తన విద్యార్థులకు ఛాయా గ్రహణ పాఠాలలో భాగంగా బోధించ టానికై, చాలా కెమేరాలు సేకరించారు. వాటిలో ఛాయాచిత్ర కారులలో హోదాకు చిహ్నమైన కూడా ఉంది. ఫిల్మ్ కెమేరా నుంచి, ఛాయాగ్రహణం డిజిటల్ దిశగా సాగిన పయనంలో రాజన్ వాడే వాతు. ఛాయాగ్రహణ శాఖలలో ఒకటైన ఇండస్ట్రియల్ ఫోటోగ్రఫీలో కూడా రాజన్ తన సత్తా చూపారు. నగ్న చిత్రాలకు, అసభ్య చిత్రాలకు మధ్య ఒక గీత ఉంటుంది అనేవారు రాజన్ బాబు. ఛాయాగ్రహణం ఒక భాషైతే, ఈ మెళకువ గ్రహించిన వాడు మంచి ఛాయాగ్రాహకు డవుతాడని రాజన్ అంటుండే వారు. పిక్టోరియల్ ఫొటొగ్రఫీలో తనదైన ముద్ర వేసిన రాజన్ బాబు 2011, ఆగష్టు 24 న తన 73వ ఏట, అనారోగ్యంతో, హైదరా బాదులో మరణించారు. రాష్ట్ర, జాతీయ అంతర్జాతీయ వేదికలపై ఫోటో ప్రదర్శనలు ఏర్పాటు చేసి, లెక్కకు మించిన అవార్డులు, బహుమతులు సొంతం చేసుకున్న రాజన్ బాబు ఫొటోగ్రఫీ కళా కారునిగా చిరకాలం గుర్తుండి పోతారు.

రామ కిష్టయ్య సంగన భట్ల

# ఎన్టీఆర్ జిల్లాకు రూ.80 కోట్ల నిధులు మంజూరు

## కొండపల్లి మున్సిపాలిటీలో త్వరలోనే ఇంటింటికీ నీటికుళాయి

### జూపూడిలో ఎమ్మెల్యే కృష్ణప్రసాదుతో కలసి గ్రామసభలో పాల్గొన్న కలెక్టర్ జి సృజన



**మైలవరం, ఇబ్రహీంపట్నం(జూపూడి), ఆగస్టు 23: (ఆంధ్రపత్రిక):** జాతీయ గ్రామీణ ఉపాధి హామీ పథకం .(ఎన్.ఆర్.ఈ.జి.ఎస్) కింద ఎన్టీఆర్ జిల్లాకు రూ.80 కోట్ల నిధులు మంజూరు చేసినట్లు జిల్లా కలెక్టర్ జి సృజన వెల్లడించారు. ఇబ్రహీంపట్నం మండలం జూపూడి గ్రామంలో 2024-25 ఆర్థిక సంవత్సరానికి గాను మహాత్మా గాంధీ జాతీయ గ్రామీణ ఉపాధి హామీ పథకం పనులు గుర్తింపు గ్రామసభను శుక్రవారం నిర్వహించారు. ముందుగా జాతిపిత మహాత్మా గాంధీ చిత్రపటానికి పూలమాలలు వేసి ఘనంగా నివాళులర్పించారు. ఈ కార్యక్రమంలో మైలవరం శాసనసభ్యులు వసంత వెంకట కృష్ణ ప్రసాద్ హాజరయ్యారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ సృజన మాట్లాడుతూ గ్రామ ప్రజల అభిప్రాయాలకు అనుగుణంగా పనులను గుర్తించి గ్రామాన్ని అభివృద్ధి చేసేందుకు చర్యలు తీసుకుంటున్నట్లు వెల్లడించారు. మరుగుదొడ్లు, విద్యుత్, కుళాయి, వంటగ్యాస్ కనెక్షన్లు, మురు గునీరు-ఘన వ్యర్థాల నిర్వహణ, వీధి దీపాలు, సిమెంటు రహదారులు, గ్రామాల్లో రోడ్ల నిర్మాణం, మండల కేంద్రాలకు లింక్ రోడ్లు, ఇంకుడు గుంతలు, పంటకుంటల నిర్మాణం. ఉద్యానవన, పట్టు పరిశ్రమ అభివృద్ధికి సదుపాయాలు, పశువుల పెంపకం, షెడ్ల నిర్మాణానికి సహకారం తదితర అంశాలపై చర్చలు జరిపి గ్రామ సమగ్ర అభివృద్ధికి ప్రణాళికలు రూపొందిస్తున్నామని వెల్లడించారు. తనను గ్రామసభకు ఆహ్వానించిన మైలవరం ఎమ్మెల్యే వసంత కృష్ణప్రసాద్ కి ప్రత్యేకంగా కృతజ్ఞతలు తెలిపారు. అనంతరం ఎమ్మెల్యే వసంత కృష్ణప్రసాద్ మాట్లాడుతూ గత ప్రభుత్వం మొక్కుబడిగా గ్రామ సభలను నిర్వహించిందన్నారు. కానీ మహాకూటమి ప్రభుత్వం ప్రజలను భాగస్వాములుగా చేసు కుంటూ గ్రామసభలు నిర్వహించి గ్రామాభివృద్ధికి కృషి చేస్తుందన్నారు.

జూపూడి గ్రామ సమగ్రాభివృద్ధికి దాదాపు రూ2.5 కోట్లకు పైగా నిధులు అవసరం అన్నారు. ఈ ఏడాది తొలివిడతగా రూ.55 లక్షలు మంజూరు చేస్తున్నట్లు పేర్కొన్నారు. వీటితో సిమెంట్ రహదారులు, డ్రైనేజీల నిర్మాణాలు చేపట్టనున్నట్లు వెల్లడించారు. మిగతా నిధులు రాబోయే కాలంలో విడుదల చేస్తామన్నారు. మరిన్ని నిధులు రాష్ట్ర ప్రభుత్వం నుంచి కేటాయిస్తామని హామీ ఇచ్చిన కలెక్టర్ కి ప్రత్యేకంగా కృతజ్ఞతలు తెలిపారు.గ్రామ పంచాయతీలకు చెల్లించాల్సిన దాదాపు 13 వేల కోట్ల రూపాయలు నిధులు గత ప్రభుత్వం వేరే అవసరాలకు మళ్ళించడం వల్ల గ్రామాల్లో కనీసం బ్లీచింగ్ పౌడర్ కూడా చల్లించే పరిస్థితి లేదన్నారు. దీనివల్ల గ్రామాల్లో అభివృద్ధి పూర్తిగా కుంటుపడిందన్నారు. కానీ ప్రస్తుత ముఖ్యమంత్రి నారా చంద్రబాబునాయుడు, ఉప ముఖ్యమంత్రి పవన్ కళ్యాణ్ నాయకత్వంలో మహాకూటమి ప్రభుత్వం గ్రామ పంచాయతీలకు రూ.990 కోట్లను కేటాయించినట్లు పేర్కొన్నారు. దీనివల్ల గ్రామాల్లో మరిన్ని అభివృద్ధి పనులు చేపట్టే అవకాశం లభిస్తుందన్నారు. జూపూడి గ్రామంలో పరిశ్రమలు, వివిధ కళాశాలలు ఉన్నందున పన్ను వసూళ్ళు కూడా సకాలంలో పూర్తి చేసి, ఆ నిధులను గ్రామాభివృద్ధికి సద్వినియోగం చేయాలని ఆదేశించారు. అదేవిధంగా డాక్టర్ నార్ల తాతారావు థర్మల్ పవర్ స్టేషన్ నుంచి వెలువడుతున్న కాలుష్యంతో జూపూడితో పాటు పవర్ స్టేషన్ చుట్టుపక్కల ఉన్న కొన్ని గ్రామాల ప్రజలు ఎన్నో ఇబ్బందులు పడుతున్నారని పేర్కొన్నారు. ఈ థర్మల్ పవర్ స్టేషన్ నుంచి సి.ఎస్.ఆర్ నిధులు దాదాపు రూ.20 కోట్లు మంజూరు చేయాల్సి ఉందన్నారు. వీటిని విడుదల చేసేందుకు తాను గత ప్రభుత్వంలో ఉండగానే ఎన్నో ప్రయత్నాలు చేశానన్నారు. కానీ గత ప్రభుత్వ నిర్ణయాల వల్ల విద్యుత్ ఉత్పాదక సంస్థలు నిర్వీర్యం అయ్యాయన్నారు.

ఇప్పుడు తాజాగా కూటమి ప్రభుత్వంలో విద్యుత్తు రంగాన్ని కూడా ముఖ్యమంత్రి గాడిలో పెడుతున్నారన్నారు. అన్ని విషయాలు పరిగణలోకి తీసుకొని ఎన్టీటీపీఎస్ ఉన్నతాధికారులతో మాట్లాడి సి.ఎస్.ఆర్ నిధులు మంజూరయ్యేందుకు కలెక్టర్ చొరవ చూపాలని విజ్ఞప్తి చేశారు. ఆయా నిధులతో మైలవరం నియోజకవర్గాన్ని దశల వారీగా అభివృద్ధి చేస్తామన్నారు.

జిల్లా మైనింగ్ నిధులు కూడా త్వరలోనే మంజూరు అవుతాయన్నారు. అమరావతి రాజధాని అభివృద్ధి పనులు కూడా ప్రారంభమయ్యాయన్నారు. గొల్లపూడి వద్ద నిర్మించిన అమరావతికి వెళ్లే వంతెన కూడా మరో మూడు మాసాల్లో ప్రారంభమవుతుందన్నారు. ఈ ప్రాంతం బాగా అభివృద్ధి చెందితే నిరుద్యోగ యువతకు మరిన్ని ఉద్యోగ అవకాశాలు లభిస్తాయన్నారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే కృష్ణప్రసాదు, జిల్లా కలెక్టర్ జి.సృజనకి ఓ విజ్ఞప్తి చేశారు.

ప్రపంచ వ్యాప్తంగా గుర్తింపు పొందిన కొండపల్లి కళాకారుల సంక్షేమమే ప్రధాన లక్ష్యంగా కొండపల్లి బొమ్మలను జిల్లా వ్యాప్తంగా అన్ని కార్యక్రమాలలో వినియోగించాలని, తద్వారా కొండపల్లి బొమ్మల కళాకారులను మరింత ప్రోత్సహించాలని కోరారు. కొండపల్లి మున్సిపాలిటీకి త్వరలోనే జలజీవన్ మిషన్ కింద ఇంటింటికి నీటి కుళాయి పథకం పనులకు ప్రతిపాదనలు సిద్ధం చేసి పంపించి రాష్ట్ర ప్రభుత్వం నుంచి నిధులను మంజూరు చేయిస్తానని ఎమ్మెల్యే కృష్ణప్రసాదు స్పష్టం చేశారు. గతంలో ఈ పనులు టెండర్ దశ వరకు చేరాయన్నారు. కానీ గత ప్రతిపాదనల్లో కొండపల్లి మున్సిపాలిటీలో గాజులపేట లే అవుట్, ఈలప్రోలు లే అవుట్ లకు పైపులైన్ వేసే అవకాశం లేదన్నారు. ఆయా లే అవుట్ లలో నివాసం ఉంటున్న వారి తాగునీటి అవసరాలను దృష్టిలో ఉంచుకుని తాజాగా ఇంటింటికి నీటి కుళాయి పథకం ప్రతిపాదనలు సిద్ధం చేసి, నిధులు మంజూరు చేయించి, త్వరగా పనులను కూడా పూర్తి చేస్తామని పేర్కొన్నారు.

జాతీయ గ్రామీణ ఉపాధి హామీ పథకం కింద చేపట్టిన పనులలో అవకతవకలు జరుగుతున్నట్లు గుర్తిస్తే ప్రజాప్రతినిధులు, అధికారులు, మీడియా సంయుక్త ఆకస్మిక తనిఖీలతో తక్షణమే తగు చర్యలు తీసుకుంటామని స్పష్టం చేశారు. మహాకూటమి ప్రభుత్వంలో అక్రమాలకు తావు లేదన్నారు. ఈ సందర్భంగా తన దృష్టికి వచ్చిన సమస్యలను ఎమ్మెల్యే కృష్ణప్రసాదు అప్పటికప్పుడు పరిష్కరించారు. ఆయా సమస్యల పరిష్కారానికి అధికారులకు తగు ఆదేశాలు జారీ చేశారు. ముందుగా కలెక్టర్ సృజనను ఘనంగా స్వాగతించి పుష్పగుచ్ఛాలు అందజేసి శాలువాలు కప్పి ఘనంగా సత్కరించారు. అనంతరం అక్కడ మొక్కలను నాటారు. ఈ కార్యక్రమంలో అధికారులు, ప్రజాప్రతినిధులు, ఎన్డీఏ మహాకూటమి నాయకులు, తదితరులు పాల్గొన్నారు.

# ఆంధ్రపత్రిక వార్షికోత్సవ సంచికను ఆవిష్కరించిన

### తిరువూరు నియోజకవర్గ ఎమ్మెల్యే కొలికపూడి శ్రీనివాస రావు



**తిరువూరు ఆగస్టు 23 (ఆంధ్రపత్రిక):** స్వాతంత్ర్య సమరోద్యమానికి అక్షరాయు ధాలు అందించిన ఆంధ్రుల అభిమాన దిన పత్రిక ఆంధ్రపత్రిక 20 24 వార్షికోత్సవ సంచికను తిరువూరు నియోజకవర్గ ఎమ్మెల్యే కొలికపూడి శ్రీనివాస రావు శుక్రవారం తిరువూరులో వారి కార్యాలయం వద్ద ఆవిష్కరించారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఆంధ్రపత్రిక వార్షికోత్సవ సంచిక అద్భుతంగా ఉందని కొనియాడారు మేనేజ్మెంట్ను అభినందించారు. అదేవిధంగా ప్రజలకు ప్రభుత్వానికి వారధిగా ఉంటూ రాష్ట్ర అభివృద్ధి లో తన వంతు పాత్ర పోషిస్తుందని పేర్కొన్నారు. ఆంధ్ర పత్రిక దినదినాభివృద్ధి చెందాలని ఆకాంక్షించారు. ఈ కార్యక్రమంలో పలువురు స్థానిక నాయకులు తిరువూరు సిఐ కె. గిరిబాబు పాల్గొన్నారు.

# మహాత్మా గాంధీ జాతీయ గ్రామీణ ఉపాధి హామీ పథకం పనుల గుర్తింపునకు గ్రామసభ



**ఎ. కొండూరు ఆగస్టు 23 (ఆంధ్రపత్రిక):** ఎ. కొండూరు మండ లంలో ని రామచంద్రాపురం గ్రామం లో శుక్రవారం జాతీయ గ్రామీణ ఉపాధి హామీ పథకం పనులు గుర్తింపునకు గ్రామసభను సర్పంచ్ ముచ్చు సీతయ్య అధ్యక్షతన నిర్వహిం చారు. ఈ సందర్భంగా ఎ. కొండూరు మండల తెలుగుదేశం పార్టీ అధ్యక్షుడు గడ్డి కృష్ణారెడ్డి ముఖ్య అతిథిగా పాల్గొని మాట్లాడుతూ గ్రామ ప్రజల అభిప్రాయాలకు అనుగుణంగా పనులు గుర్తించి గ్రామాన్ని అభివృద్ధి చేసేందుకు చర్యలు తీసుకుంటున్నట్లు పేర్కొన్నారు. వ్యక్తిగత మరుగుదొడ్లు విద్యుత్. ఇంటింటికి కుళాయిలు వంట గ్యాస్ కనెక్షన్లు వీధి దీపాలు అంతర్గత రహదారులు ఇంకుడు గుంతలు తదితర అంశాలను గుర్తించనున్నట్లు తెలిపారు. గ్రామపంచాయతీలలో గ్రామ స్వరాజ్య స్థాపన పంచాయతీరాజ్ వ్యవస్థ బలోపేతమే ధ్యేయంగా ఒకేరోజు గ్రామసభలు నిర్వహించటం అభినందనీయమని ఆయన అన్నారు. స్థానిక పరిపాలనలో సమూల మార్పులు తెచ్చే లక్ష్యంతో ఇకమీదట గ్రామసభల నిర్ణయం మేరకే పంచాయతీలలో అభివృద్ధి జరుగుతుందని గడ్డి కృష్ణారెడ్డి పేర్కొన్నారు. ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు ఉపముఖ్యమంత్రి పవన్ కళ్యాణ్ ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర అభివృద్ధికి గ్రామసభలు పట్టుకొమ్మలని ఆలోచించి గ్రామావృద్ధే ధ్యేయంగా గ్రామసభలను ఏక కాలంలో ఒకే రోజు ఏర్పాటు చేయడం జరిగిందని ఈ గ్రామ సభలలో జాతీయ ఉపాధి హామీ పథకం ద్వారా మన గ్రామాన్ని అభివృద్ధి పథంలో నడిపించుకోవడానికి ఉన్న వనరులను వాడుకొని కేటాయించిన నిధులను సక్రమంగా వినియోగిస్తూ గ్రామాభివృద్ధికి అందరూ సహకరించాలని ఈ సందర్భంగా గడ్డి కృష్ణారెడ్డి పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో సచివాలయ సెక్రెటరీ ఎం నాగబాబు ఏఈఓ ఏ రామచంద్రరావు అంగన్వాడి సూపర్వైజర్ టి శివకుమారి తదితరులు పాల్గొన్నారు.

# పల్లె సీమల ప్రగతి కోసం సీఎం కృషి

### ఎమ్మెల్యే శ్రీరామ్ రాజగోపాల్



**పెనుగంచిప్రోలు, ఆగస్టు 23 (ఆంధ్ర పత్రిక):** ప్రతి గ్రామాన్ని పూర్తి స్థాయి లో అభివృద్ధి పరిచేందుకు తెలు గుదేశంకూటమి ప్రభుత్వం ప్రత్యేకంగా కృషి చేస్తుందని శాసన సభ్యులు శ్రీరా ం రాజగోపాల్ అన్నారు. శనగ పాడు గ్రామ పంచాయితీ కార్యాల యం వద్ద జరిగిన మహాత్మ గాంధీ జాతీయ గ్రామీణ ఉపాధి హామీ పథక ం గ్రామ సభ లో అధికారులు మరియు నాయకులతో కలిసి శాసన సభ్యులు శ్రీరాం రాజగోపాల్ పాల్గొన్నారు.బిఈ సందర్భంగా గ్రామంలో ఎన్ఆర్ఈజీఈఎస్ నిధుల నుండి గ్రామానికి ఆర్ అండ్ బి రోడ్డుకు ఇరువైపులా డ్రైనేజీని ఏర్పాటు కొరకు 40 లక్షల రూపాయలు నిధులు మంజూరు చేయించిన టువంటి శాసనసభ్యులు శ్రీ శ్రీరాం రాజగోపాల్ కు గ్రామ సర్పంచ్ కీసర సైదులు మరియు నాయకులు, ప్రజలు కృతజ్ఞతలు తెలిపారు. ఉజ్వల పథకం నుండి ఉచిత 20 గ్యాస్ కనెక్షన్లను అర్హులైన వారికి తాతయ్య అందజేశారు.ఈ సందర్భంగా తాతయ్య మాట్లాడుతూగ్రామంలో ప్రధానంగా ఉన్నటువంటి వాటర్ సమస్య, అంతర్గత డ్రైనేజీ సమస్య, విద్యుత్ సమస్య ల పరిష్కారానికి కృషి చేస్తామని వారికి హామీ ఇచ్చారు.గత వైసిపి ప్రభుత్వం లో అభివృద్ధి జరగకుండా బిల్లులు పెట్టుకుని రాష్ట్రాన్ని దోచేశారు అవన్నీ ఎంక్వయిరీ చేయిస్తామన్నారు.మా మీద నమ్మకంతో కూటమి ప్రభుత్వానికి 164 సీట్లు ఇచ్చి గెలిపించారు. మా మీద ఇంకా బాధ్యత పెరిగిందన్నారు.గ్రామాలు అభివృద్ధి చేయడానికి అన్నిచోట్ల ఒకేరోజు గ్రామసభలు ఏర్పాటు చేశాం మీ సమస్యలు పరిష్కారం అవటానికి ముందుకు తీసుకెళ్తామన్నారు.రాష్ట్రంలో 5 సంవత్సరాల వైసిపి పాలనలో అభివృద్ధి కుంటుపడిందన్నారు.రాష్ట్రం గత ఐదు సంవత్సరాల్లో అభివృద్ధి అట్టడికి కి వెళ్ళిపోయిందన్నారు.లక్షల కోట్లు వైసిపి ప్రభుత్వం అప్పులు చేశారు, రాష్ట్రాన్ని సర్వ నాశనం చేశారన్నారు.వైసీపీ ప్రభుత్వంలో రాష్ట్రంలో అభివృద్ధి 20 సంవత్సరాలు వెనక్కి వెళ్ళింద న్నారు.బివిజన్ ఉన్న నాయకుడు చంద్రబాబు నాయుడు గారు రాష్ట్రాన్ని అభివృద్ధి దిశగా ముందుకు తీసుకు వెళు న్నారు అన్నారు.బాధ్యతతో పనిచేచి గ్రామాలను అభివృద్ధి చేస్తామన్నారు.ఈ కార్యక్రమం లో పెనుగ ంచిప్రోలు మండల తెలుగుదేశం పార్టీ అధ్యక్షులు చింతల సీతారామయ్య, మాజీ మార్కెట్ యార్డ్ చైర్మన్ కట్టా వెంకట నరసింహారావు , గ్రామ పార్టీ అధ్యక్షులు పారుపల్లి రాధాకృష్ణ , గ్రామ సర్పంచ్ కీసర సైదులు , చెరుకూరి శివరాం , వార్డ్ మెంబర్ బెంజి , కీసర రవికుమార్. రావూరి మోషే. పాపగంటి అశ్వాద్ధామ , గోకర్ల ప్రభాకర్. సంపశాల శ్రీనివాసరావు. బండి కృష్ణా , బంక కుమార్ , మరియు అధికారులు నాయకులు కార్యకర్తలు పాల్గొన్నారు.

# గ్రామ సీమల అభివృద్ధి కోసమే గ్రామసభ

### ఎమ్మెల్యే కొలికపూడి శ్రీనివాసరావు



**తిరువూరు ఆగస్టు 23( ఆంధ్రపత్రిక):** విసన్నపేట మండలంలోని నరసాపురం గ్రామ జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో శుక్రవారం ఏర్పాటుచేసిన గ్రామసభలో ముఖ్యఅతిథిగా పాల్గొని ఎమ్మెల్యే కొలికపూడి శ్రీనివాసరావు మాట్లాడుతూ ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు మరియు ఉపముఖ్యమంత్రి పవన్ కళ్యాణ్ ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర అభివృద్ధికి గ్రామసభలు పట్టుకొమ్మలని ఆలోచించి గ్రామ అభివృద్దే ధ్యేయంగా గ్రామసభలను ఏకకాలంలో ఒకేరోజు ఏర్పాటు చేయడం జరిగిందని గ్రామ ఈ గ్రామ సభలలో జాతీయ ఉపాధి హామీ పథకం ద్వారా మన గ్రామాన్ని అభివృద్ధి పథంలో నడిపించుకోవడానికి ఉన్న వనరులను వాడుకొని కేటాయించిన నిధులను సక్రమంగా వినియోగిస్తూ గ్రామాభివృద్ధికి అందరూ సహకరించాలని కోరారు. గత ప్రభుత్వం మొక్కుబడిగా గ్రామసభలను నిర్వహించిందన్నారు. కానీ ఎన్డీఏ కూటమి ప్రభుత్వం ప్రజలను భాగస్వామ్యులుగా చేసుకుంటూ గ్రామసభలు నిర్వహించి గ్రామాభివృద్ధికి కృషి చేస్తుందన్నారు. రాజకీయాలతీతంగా అభివృద్ధికి అందరూ తోడ్పడాలని అభివృద్ధిని అడ్డుకుంటే సహించేది లేదన్నారు. పిట్టల వారి గూడెం ఎత్తిపోతల పథకం పూర్తయితే ఎన్నో గ్రామాలో లక్షలాది ఎకరాల పంట భూములు సస్య శ్యామలంగా మారి సాగు త్రాగు నీటి ఎద్దడిని నివారించవచ్చు అన్నారు. గత వైసిపి ప్రభుత్వం నిర్లక్ష్య కారణంగానే చింతలపూడి ఎత్తిపోతల పథకం అసంపూర్తిగానే అసంపూర్తి నిర్మాణంలోనే నిలిచిపోయిందన్నారు. అనంతరం నరసాపురం జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో పరిశీలించి ఉపాధ్యాయులతో మరియు విద్యార్థినీలతో కలిసి సహపంక్తి భోజనం చేశారు. మెనూ ప్రకారం విద్యార్థులకు నాణ్యత ప్రమాణాలతో కూడిన భోజనాన్ని వడ్డించాలని ఉపాధ్యాయులని ఆదేశించారు. విద్యార్థులు కూడా ఇష్టంతో కష్టపడి చదివి ఉన్నత శిఖరాలను అధిరోహించాలని కోరారు. అంతకుముందు నరసాపురం గ్రామంలోని శ్రీ సూర్య లక్ష్మీనారాయణ దేవాలయంలో ప్రత్యేక పూజలు నిర్వహించి అనంతరం నరసాపురం గ్రామంలోని జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో మహాత్మా గాంధీ చిత్రపటానికి పూలమాలలు వేసి ఘనంగా నివాళులర్పించారు. ఈ కార్యక్రమంలో గోటేటి సుబ్రహ్మణ్యేశ్వర రావు (బుడ్డియ్య), మండల టిడిపి అధ్యక్షుడు మట్టా వేణు, మండల టిడిపి నాయకులు డాబా శ్రీను, ఎన్నారై గిరిబాబు, గ్రామ సర్పంచ్, స్పెషల్ ఆఫీసర్ కూటమి నాయకులు కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

# పరిశ్రమలో సెఫ్టి ఆడిట్ నిర్వహించి కార్మికులకు భద్రత ,రక్షణ కల్పించాలి

### ఐటియు ఎన్టీఆర్ జిల్లా కార్యదర్శి ఎ కమల డిమాండ్




**జగ్గయ్యపేట,ఆగస్టు 23: (ఆంధ్రపత్రిక):** పట్టణంలో ఎన్టీఆర్ సర్కిల్ వద్ద శుక్రవారం సిఐటియు ఆధ్వర్యంలో నిరసన కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా సిఐటియు ఎన్టీఆర్ జిల్లా కార్యదర్శి ఎ కమల మాట్లాడుతూ ఫార్మా రంగంలో గత 25 సంవత్సరాలలో అచ్యుతాపురం ఎసెన్షియ ఫార్మా కంపెనీలో జరిగిన ప్రమాదం 18 మంది ప్రమాదంలో మరణించటం చాలా బాధాకరం, గతంలో కంపెనీ యాజమాన్యం నిర్లక్ష్యం వల్లే జరిగిందని, గతంలో ఎల్ జి పాలిమర్ లో ఘటనా జరిగిందని నివారణకు చర్యలు తీసుకోవడంలో ప్రభుత్వాలు విఫలం అయ్యాయని భద్రత వైఫల్యాలపై చర్యలు తీసుకోవాలని కోరారు. ఫార్మా రంగంలో పనిచేస్తున్న కార్మికులకు కనీస వేతనాలు అమలు చేయాలని, భద్రత ప్రమాణాలు పాటించాలని, రక్షణ కల్పించాలని, ఫ్యాక్టరీ ఆఫ్ ఇన్స్పెక్టర్ సెఫ్టి ఆడిట్ నిర్వహించాలని పరిశ్రమలలో తనిఖీలు నిర్వహించి కార్మికుల ప్రాణాలు కాపాడాలని కోరారు. జగ్గయ్యపేటలో కూడా చాలా కంపెనీలు, సిమెంట్ పరిశ్రమలు ఉన్నాయని, వాటిలో ప్రమాదాల నివారణకు చర్యలు తీసుకోవాలన్నారు. తరుచూ ప్రమాదాలు జరుగుతున్నాయని వాటిపై నిఘా చర్యలు తీసుకోవాలని కోరారు ... ఈ కార్యక్రమంలో సిఐటియు మండల కార్యదర్శి షేక్ గౌస్ మియా, కోటా కృష్ణ, మున్సిపల్ వర్కర్స్ యూనియన్ నాయకు రాలు పార ఎలకమ్మ, మున్సిపల్ కార్మికులు భక్తుల బుజ్జి, భద్రమ్మ, చింత కోటమ్మ, కోటా సమాధానం, బి గుణ, శంకర్ తదితరులు పాల్గొన్నారు.

2. జగ్గయ్యపేట: జగ్గయ్యపేట సామాజిక ఆరోగ్య కేంద్రంలో పనిచేస్తున్న స్వీపర్ల జీతాలు వెంటనే చెల్లించాలని కోరుతూ నిరసన కార్యక్రమం.

పట్టణంలోని సామాజిక ఆరోగ్య కేంద్రంలో గత 10 సంవత్సరాల నుండి స్వీపర్లు పనిచేస్తున్నారని వీరికి 5 నెలల నుండి జీతం పెండింగ్ లో ఉన్నాయని వెంటనే పెండింగ్ లో గల జీతాలను చెల్లించాలని లేనిపక్షంలో సెప్టెంబర్ 5 నుండి సమ్మె చేస్తామని సిఐటియు ఎన్టీఆర్ జిల్లా కార్యదర్శి ఎ కమల హెచ్చరించారు. పట్టణంలోని సామాజిక ఆరోగ్య కేంద్రంలో శుక్రవారం సిఐటియు ఆధ్వర్యంలో స్వీపర్లు నిరసన కార్యక్రమం చేపట్టారు. ఈ సందర్భంగా తమకు పెండింగ్ గల జీతాలు వెంటనే చెల్లించాలని, రక్షణ పరికరాలను అందజేయాలని, జీతాలు చెల్లించేంతవరకు పోరాడుతామని నినాదాలు చేశారు. అనంతరం హాస్పిటల్ సూపర్నెండెంట్ హరీష్ కు సెప్టెంబర్ 5 లోపు స్వీపర్లకు వేతనాలు చెల్లించకుంటే తాము సమ్మె చేస్తామని సమ్మె నోటీసును అందజేశారు. ఈ సందర్భంగా సూపర్నెండెంట్ హరీష్ మాట్లాడుతూ కాంట్రాక్టర్ తనకు ప్రభుత్వం నుండి రావాల్సిన బకాయి రాలేదని, వచ్చిన వెంటనే కార్మికులకు వేతనాలు ఇస్తానని చెబుతున్నారని, జిల్లా వ్యాప్తంగా చాలా చోట్ల ఇలానే జరుగుతుందని, తనకు అందజేసిన నోటీసును తాను పై అధికారులకు పంపిస్తానని తెలిపారు. ఈ సందర్భంగా సిఐటియు ఎన్టీఆర్ జిల్లా కార్యదర్శి కమల మాట్లాడుతూ కార్మికులకు నెలకు 16 వేల వేతనం ఉంటే పీఎఫ్, ఈఎస్ఐ కటింగ్ పోను 11,850 రూపాయలు మాత్రమే స్వీపర్లకు వేతనం వారి ఎకౌంటులో వేస్తున్నారని పిఎఫ్, ఈఎస్ఐ కు ఎంత కటింగ్ అవుతుందో తెలియటం లేదన్నాడు.

గత 5 నెలల నుండి వేతనాలు అధికారులను అడుగుతుంటే అదిగో ఇస్తాం ఇదిగో ఇస్తామంటూ కాలం వెల్లదిస్తున్నారని 5 నెలలుగా స్వీపర్లకు వేతనాలు రాకుండా ఉంటే వారి కుటుంబాలు వెలగడుతున్నాయో అధికారులు అర్థం చేసుకోవాలని కోరారు. స్వీపర్ల వేతనాలు సెప్టెంబర్ 5 లోపు వారి అకౌంట్ కు వెయ్యకపోతే సమ్మె చేస్తామని హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో స్వీపర్లు చేకూరి జయమ్మ, త్రివేణి, కే కృష్ణ, హేమలత, శాంతకుమారి, సూపర్వైజర్ విజయ్, మున్సిపల్ వర్కర్స్ యూనియన్ నాయకులు పార ఎల్లకమ్మ పాల్గొన్నారు.

# గ్రామ సీమల అభివృద్ధికే గ్రామ సభలు



**ఎ. కొండూరు ఆగస్టు 23 (ఆంధ్రపత్రిక):** ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా రాష్ట్రవ్యాప్తంగా చేపట్టిన గ్రామ సభ కార్యక్రమం లో భాగంగా శుక్రవారం తిరువూరు నియోజకవర్గంలోని చీమల పాడు గ్రామంలో జరిగిన గ్రామసభలో పాల్గొన్న తిరువూరు నియోజకవర్గ జనసేన పార్టీ సమన్వయకర్త మనుబోలు శ్రీనివాసరావు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ రాష్ట్రవ్యాప్తంగా ఉన్న13,326 గ్రామ పంచాయతీలలో గ్రామ స్వరాజ్య స్థాపన పంచాయతీరాజ్ వ్యవస్థ బలోపేతమే ధ్యేయంగా ఒకేరోజు గ్రామ సభలు నిర్వహించడం అభినందనీయమని ఆయన అన్నారు. స్థానిక పరిపాలనలో సమూల మార్పులు తెచ్చే లక్ష్యంతో ఇకమీదట గ్రామ సభల నిర్ణయం మేరకే పంచాయతీలలో అభివృద్ధి జరుగుతుందని ఈ సందర్భంగా ఆయన తెలిపారు. ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు మరియు ఉప ముఖ్యమంత్రి పవన్ కళ్యాణ్ ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర అభివృద్ధికి గ్రామ సభలు పట్టుకొమ్మలని ఆలోచించి గ్రామాభివృద్ధే ధ్యేయంగా గ్రామసభలను ఏకకాలంలో ఒకేరోజు ఏర్పాటు చేయడం జరిగిందని ఈ గ్రామ సభలలో జాతీయ ఉపాధి హామీ పథకం ద్వారా మన గ్రామాన్ని అభివృద్ధి పదంలో నడిపించుకోవడానికి ఉన్న వనరులను వాడుకొని, కేటాయించిన నిధులను సక్రమంగా వినియోగిస్తూ గ్రామాభివృద్ధికి అందరూ సహకరించాలని ఈ సందర్భంగా ఆయన సూచించారు. జాతీయ ఉపాధి హామీ పథకంలో భాగంగా గ్రామ అభివృద్దే లక్ష్యంతో గ్రామ అభివృద్ధికి ఉపాధి హామీ పథకంలో రైతుల అభివృద్ధి ధ్యేయంగా కొన్ని మార్పులు చేయటం జరిగిందని ఆయా పథకాలను ఉపయోగి ంచుకొని ఏకకాలంలో ఉపాధి హామీ పొందుతూనే గ్రామ సర్వతో ముఖాభివృద్ధే ధ్యేయంగా ప్రతి ఒక్కరు పని చేయాలని ఆయన సూచించారు.. నియోజకవర్గంలో ఉన్న సర్పంచులు మరియు స్థానిక సంస్థల ప్రజా ప్రతినిధులు తిరువూరు నియోజకవర్గాన్ని అభివృద్ధి పథంలో నడిపించడానికి అహర్నిశలు కృషి చేస్తున్న శాసనసభ్యులు కొలికపూడి శ్రీనివాసరావు మరియు విజయవాడ ఎంపీ కేశినేని శివనాథ్ (చిన్ని) ల సహకారంతో తిరువూరు నియోజకవర్గాన్ని అభివృద్ధి పథంలో నడపాలని సూచించారు.

నియోజకవర్గంలోని ప్రతి గ్రామం జాతీయ ఉపాధి హామీ పథకంలో ఉన్న సేవలను ఉపయోగించుకొని అభివృద్ధి బాటలో నడవాలని ఆకాంక్షించారు.. ఈ సందర్భంగా గ్రామ జనసేన పార్టీ అధ్యక్షుడు వల్లారపు పూర్ణాతో కలిసి ఏపీవో రామారావుకు చీమలపాడు గ్రామ హిందూ స్మశాన వాటిక అభివృద్ధి నిర్మాణ పనులు, హై స్కూల్ రోడ్డు డ్రైనేజీ గురించి, మరియు మంచినీళ్ళ బావి రోడ్డు డ్రైనేజీ నిర్మాణ పనులు గురించి, వినతిపత్రాలు అందజేసి, అదే సందర్భంలో చీమలపాడు గ్రామంలో ఖాళీగా ఉన్న బందీలదొడ్డి స్థలంలో ప్రజా అవసరాల కోసం బహుళ అంతస్తుల నిర్మాణం చేపట్టి దానిలో గ్రంథాలయం ఏర్పాటు చేయాలని విన్నవించుకోవడం జరిగింది.ఈ కార్యక్రమంలో సచివాలయ సెక్రెటరీ గోపికృష్ణ, గ్రామ సర్పంచ్ మోర్ల లక్ష్మి, జడ్పిటిసి సభ్యులు భూక్యా గనియా , టిడిపి గ్రామ అధ్యక్షులు బెజవాడ శంకర్, టిడిపి సీనియర్ నాయకులు నాయకులు మరీదు జమలయ్య, జంగా కిషోర్, మేకల జాన్, ఆదం షరీఫ్, సిపిఎం నాయకులు పానెం ఆనందరావు తదితరులు పాల్గొన్నారు.

# రూ 10,000 వేలు ఆర్థిక సహాయాన్ని అందజేసిన ఎమ్మెల్యే కొలికపూడి శ్రీనివాసరావు



**తిరువూరు ఆగస్టు 23( ఆంధ్రపత్రిక):** తిరువూరు పట్టణంలోని దారా పూర్ణయ్య టౌన్షిప్ హాల్ లోని ఎమ్మెల్యే కొలికపూడి శ్రీనివాసరావు కార్యాలయానికి అనారోగ్య సమస్యతో ఇబ్బంది పడుతున్న నిరుపేద కుటుంబం వారి సమస్యను ఎమ్మెల్యే కొలికిపూడి శ్రీనివాసరావు దృష్టికి తీసుకురాగా. ఈ విషయమై తక్షణమే స్పందించిన ఎమ్మెల్యే కొలికపూడి శ్రీనివాసరావు రూ 10,000 వేలు ఆర్థిక సహాయాన్ని శుక్రవారం అందజేశారు. ఈ సందర్భంగా నిరుపేద కుటుంబం ఎమ్మెల్యే కొలికపూడి శ్రీనివాసరావు కు కృతజ్ఞతలు తెలిపారు.

# బొల్లాపల్లి మండలం ఓటు పోలీస్ స్టేషన్ కొత్తగా వచ్చిన ఎస్సై బాలకృష్ణ



**బొల్లాపల్లి, ఆగస్టు 23( ఆంధ్రపత్రిక):** బొల్లాపల్లి మండలం తెలుగుదేశం పార్టీ ఎస్సీ నాయకులు కార్యకర్తలు ఆయనకు శాలువా కప్పి స్వీట్లు పంచడం జరిగింది వీరందరూ ఎస్సై కి అభినందనలు తెలియపరిచారు ఈ కార్యక్రమంలో తెలుగుదేశం పార్టీ రాష్ట్ర ఎస్సీ సెల్ ఉపాధ్యక్షులు దాసరి కోటేశ్వరరావు మాట్లాడుతూ బొల్లాపల్లి మండలంలో ఎస్సీ ఎస్టీ బీసీలు ఎక్కువ జనాభా ఉన్న మండలం ఈ మండలంలో గొడవలు లేకుండా ప్రశాంతంగా చేయాలని మనస్ఫూర్తిగా అభినందనలు తెలియపరిచారు ఈ కార్యక్రమంలో పాల్గొన్నవారు శిఖరామయ్య గున్నపల్లి దాసు ధూపాటి లక్ష్మయ్య స్వర్ణ నాగయ్య మన్నెం బుడ్డయ్య ధూపాటి బాబు ధూపాటి ఎర్రకోటయ్య వంగల మహేష్ వినుకొండ అజయ్ బాబు మన్నెం వెంకయ్య పోలేపల్లి దిలీప్ ప్రత్తిపాటి పవన్ శిఖా ఎలమంద సికాసుధీర్ బాబు శిఖా మరి బాబు మన్నెం నాని బంధారపు విజి తదితరులు పాల్గొన్నారు.

# పేకాటరాయుళ్లపై కొరడా ఝులిపించిన ఎస్.ఐ పైడి బాబు



**కృత్తివెన్ను,ఆగస్టు 23( ఆంధ్రపత్రిక):** మండలంలో గల ఒర్ల గొంది తిప్ప గ్రామంలో పేకాట ఆడుతున్నారనే విశ్వసనీయ సమాచారం ప్రకారం కృత్తివెన్ను ఎస్ ఐ పైడి బాబు తన సిబ్బందితో కలిసి రైడ్ చేసి 12 మంది పేకాటరాయుళ్లను రెడ్ హ్యాండెడ్ పట్టుకోవడం జరిగింది అని వారి వద్ద రూ 1110 నగదును స్వాధీనం చేసుకుని నగదును సీజ్ చేసి కృష్ణా జిల్లా ఎస్పీ ఆర్ గంగాధర్ ఆదేశాల మేరకు, మచిలీపట్నం డి ఎస్ పి అబ్దుల్ సుభాని పర్యవేక్షణలో పెడన సిఐ కె నాగేంద్రబాబు ఆధ్వర్యంలో కేసు నమోదు చేయడం జరిగిందని కృత్తివెన్ను ఎస్ఐ ఏ పైడి బాబు తెలిపారు.

# టంగుటూరి స్ఫూర్తితో ముందుకు సాగాలి



బాపట్ల ఆగస్టు 23 (ఆంధ్రపత్రిక) : బ్రిటీష్ తూటాలకు ఎదురొడ్డి నిలిచిన ధైర్యశాలి ఆంధ్రకేసరి టంగుటూరి ప్రకాశం పంతులు స్ఫూర్తితో మనందరం ముందుకు సాగాలని జిల్లా కలెక్టర్ జె వెంకట మురళి తెలిపారు. ఆంధ్రకేసరి టంగుటూరి ప్రకాశం పంతులు జయంతి కార్యక్రమం శుక్రవారం స్థానిక కలెక్టరేట్ లో జరిగింది. పీజీఆర్ఎస్ సమావేశ మందిరంలో ఏర్పాటు చేసిన ప్రకాశం పంతులు చిత్రపటానికి జిల్లా కలెక్టర్ జె వెంకట మురళి, జిల్లా సంయుక్త కలెక్టర్ బి సుబ్బారావు పుష్పమాలలతో ఘనంగా నివాళులర్పించారు. స్వాతంత్రం కొరకు ఎన్నో ఉద్యమాలు నడిపిన స్వాతంత్ర సమరయోధుడుగా టంగుటూరి ప్రకాశం పంతులు చరిత్రలో చిరస్థాయిగా నిలిచి పోయారని జిల్లా కలెక్టర్ చెప్పారు. పేద కుటుంబంలో జన్మించిన ఆయన విద్యార్థి దశ నుంచే పోరాట పటిమను అలవర్చుకున్నారని తెలిపారు. లా విద్యను అభ్యసిస్తూనే పోరాటాలు చేశారని, తెలుగు ప్రజలను చైతన్యపరిచిన గొప్ప నాయకుడిగా ఎదిగారన్నారు. పొరుగు జిల్లాలోనే జన్మించినప్పటికీ ఉప్పు సత్యాగ్రహం, స్వాతంత్ర ఉద్యమంలో కీలకపాత్ర పోషించారన్నారు. అలాంటి మహనీ యులను రాష్ట్ర ప్రభుత్వం గుర్తు చేసుకుని రాష్ట్ర పండుగ్గా జరపడం సంతోషదాయకమన్నారు. ఆయన ఖ్యాతిని గుర్తు చేసుకుంటూ... ఆయన ధైర్యం, స్ఫూర్తితో పరిపాలనలో ముందుకు సాగాలని చెప్పారు. ఆంధ్రప్రదేశ్ రాష్ట్రానికి తొలి ముఖ్యమంత్రిగా పనిచేసిన ఘనత ఆయనకే దక్కిందన్నారు. తెలుగు ప్రజల ఖ్యాతిని మరింత ఇనుమడింప చేశారన్నారు. ఆయన సేవలకు గుర్తుగా కృష్ణా నదిపై నిర్మించిన వంతెనకు ఆనాటి ప్రభుత్వం ప్రకాశం బ్యారేజ్ గా నామకరణం చేసిందని ప్రశంసించారు. ఈ కార్యక్రమంలో జిల్లా రెవెన్యూ అధికారి సి హెచ్ సత్తిబాబు, ఉప కలెక్టర్ లక్ష్మీకుమారి, వైద్య ఆరోగ్యశాఖ అధికారి ఎస్ విజయమ్మ, కలెక్టరేట్ సిబ్బంది, తదితరులు పాల్గొన్నారు.

## సెయింట్ ఆన్స్ విద్యార్థులకు ఫైనాన్షియల్ మార్కెట్ పై అవగాహన



వేటపాలెం, ఆగస్టు 23 (ఆంధ్రపత్రిక): సెయింట్ ఆన్స్ కాలేజ్ ఆఫ్ ఇంజనీరింగ్ అండ్ టెక్నాలజీ చీరాల విద్యార్థులకు ఫైనాన్షియల్ మార్కెట్ పై అవగాహన కార్యక్రమం నిర్వహించినట్లు కళాశాల సెక్రటరీ వనమా రామకృష్ణారావు, కరస్పాండెంట్ శ్రీమంతుల లక్ష్మణరావు శుక్రవారం ఒక ప్రకటనలో తెలిపారు. ఈ సందర్భంగా కళాశాల ప్రిన్సిపల్ డాక్టర్ కె జగదీష్ బాబు మాట్లాడుతూ ప్రతి విద్యార్థి ఫైనాన్షియల్ మార్కెట్ పై అవగాహన కలిగి ఉండాలని, స్టాక్ మార్కెట్లో పెట్టుబడులు సరైన సమయంలో ఎలా నమోదు చేసి అధిక రాబడులు పొందాలో తెలిసి ఉండాలన్నారు. అనంతరం ఎంబీఏ విభాగాధిపతి డాక్టర్ ఇమ్మానియేల్ మాట్లాడుతూ చీరాల స్టీల్ సిటీ సెక్యూరిటీస్ లిమిటెడ్ సహకారంతో నిర్వహించిన ఈ అవగాహన కార్యక్రమంలో ముఖ్యఅతిథిగా యం.సీ.ఎక్స్ నుండి ఎం సాంబశివరావు పాల్గొన్నారు. ఆయనను ప్రిన్సిపల్ దృశ్యాలువతో సత్కరించారని తెలిపారు. అనంతరం ఏం సాంబశివరావు మాట్లాడుతూ భారతదేశంలో ఫైనాన్షియల్ మార్కెట్ పరిధి చాలా పెద్దదని దీని ద్వారా ప్రభుత్వానికి టాక్స్ ల రూపంలో ఆదాయం సమకూర్తుందని తెలిపారు. స్టాక్ మార్కెట్లో ఎంతోమందికి ఉపాధి అవకాశాలు ఉన్నాయని అందువల్ల ఎంబీఏ విద్యార్థులకు స్టాక్ మార్కెట్, మ్యూచువల్ ఫండ్స్ గురించి పూర్తి అవగాహన కలిగి ఉండాలన్నారు. షేర్ మార్కెట్లో ఇన్వెస్టర్స్, స్పెక్యులేటర్స్, హెడ్జర్స్, ఆర్బి ట్రేడర్స్ గురించి తెలిపి ఎన్.ఐ.ఎస్.ఎం సర్టిఫికెట్ వల్ల కలిగే ఉపయోగాలు గూర్చి తెలిపారు. కార్యక్రమంలో ఎంబీఏ అధ్యాపకులు విద్యార్థినీ విద్యార్థులు పాల్గొన్నారు.

## నేషనల్ స్పేస్ డే జిల్లా క్విజ్ పోటీలలో ముట్లూరు జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల విద్యార్థులు ద్వితీయ స్థానం



గుంటూరు, ఆగస్టు 23 (ఆంధ్రపత్రిక): నేషనల్ స్పేస్ డే లో భాగంగా జిల్లా స్థాయిలో జరిగిన క్విజ్ పోటీలలో జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల ముట్లూరు విద్యార్థులు ద్వితీయ స్థానం సాధించారు. వీరికి గైడ్ ఉపాధ్యాయుడిగా భౌతిక శాస్త్ర ఉపాధ్యాయుడు వి ఎస్ రామాంజనేయులు వ్యవహరించారు. విద్యార్థులు సందు పవన్ దుర్గా, మణికంఠ సాయి సోమనాదు. వీరిని డిఈఓ, డిఎస్ఓ మరియు ఉపాధ్యాయులు అభినందించారు. గతంలో ఇంజనీరింగ్ కాలేజీలో నిర్వహించిన స్పేస్ వారోత్సవాల్లో విద్యార్థులు ప్రథమ తృతీయ స్థానాలు సాధించడం విశేషం. ముఖ్యంగా భౌతిక శాస్త్ర ఉపాధ్యాయుడు వి ఎస్ రామాంజనేయులు ఆధ్వర్యంలో గతంలో సైన్స్ క్విజ్, రాష్ట స్థాయి ఇన్స్పైర్, ఇస్రో యంగ్ సైంటిస్ట్, వంటి జిల్లా మరియు రాష్ట స్థాయి పోటీలలో పాల్గొని బహుమతులు సాధించడం జరిగింది. అంతేకాకుండా ఇటీవల జరిగిన స్వాతంత్ర దినోత్సవ వేడుకలలో మంత్రి నారా లోకేష్ చేతుల మీదగా ప్రశంస పత్రాన్ని కూడా అందుకున్నారు ముఖ్యంగా విద్యార్థుల్లో దాగి ఉన్న ప్రతిభను వెలికి తీసి మరియు విద్యార్థులలో విజ్ఞానాన్ని పెంపొందించేందుకు అవసరమైన అన్ని అంశాలపై కూడా విద్యార్థులకు అవగాహన కల్పిస్తూ వారిలో మనోధైర్యాన్ని నింపుతూ విద్యార్థుల విజయానికి తోడ్పాటున అందిస్తున్న రామాంజనేయులు సేవలను ప్రధానోపాధ్యాయులు ప్రత్యేకంగా ప్రశంసించారు.

## రాజీలేని తత్వం ప్రకాశం పంతులు సొంతం

### గుంటూరులో ఘనంగా ప్రకాశం పంతులు జయంతి వేడుకలు: ఎమ్మెల్సీ లేళ్ళ అప్పిరెడ్డి



గుంటూరు, ఆగస్టు 23 (ఆంధ్రపత్రిక): విలక్షణ రాజకీయంతో విప్లవాత్మకమైన సంస్కరణలతో మొట్టమొదటి ముఖ్యమంత్రిగా మన రాష్ట్ర అభివృద్ధి, సంక్షేమంకై చిత్తశుద్ధితో కృషి చేసిన మహనీయుడు టంగుటూరి ప్రకాశం పంతులు అని శాసనమండలి సభ్యులు, వైయస్సార్ కాంగ్రెస్ పార్టీ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి, పార్టీ కేంద్ర కార్యాలయ పర్యవేక్షకులు లేళ్ళ అప్పిరెడ్డి కీర్తించారు. ఎలా పాలించాలో ఆచరణలో చేసి చూపిన గొప్ప పరిపాలనా దక్షుడని కొనియాడారు. ప్రముఖ స్వాతంత్ర్య సమరయోధులు, ఆంధ్రరాష్ట్ర మొట్టమొదటి ముఖ్యమంత్రి ప్రకాశం పంతులు జయంతి వేడుకలు గుంటూరు ఘనంగా జరిగాయి. ఈ సందర్భంగా శుక్రవారం శంకర్‌విలాస్ సెంటర్‌లోని ప్రకాశం చౌక్ వద్ద ఆంధ్రకేసరి అభిమాన సంఘం ఆధ్వర్యంలో జరిగిన కార్యక్రమంలో మాజీ మంత్రి డాక్టర్ మేరుగ నాగార్జున తదితరులతో కలిసి ప్రకాశం పంతులు విగ్రహానికి ఎమ్మెల్సీ లేళ్ళ అప్పిరెడ్డి పూలమాల వేసి ఘనంగా నివాళులు అర్పించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్సీ లేళ్ళ అప్పిరెడ్డి మాట్లాడుతూ, సామాన్య కుటుంబంలో పుట్టి, వారాలు చేసుకుంటూ చదువుకుని ఆంధ్ర రాష్ట్ర మొట్ట మొదటి ముఖ్యమంత్రి అయిన ధీరోదాత్తుడుగా టంగుటూరి ప్రకాశం పంతులును ఆయన అభివర్ణించారు. పట్టుదలనే పెట్టుబడిగా చేసుకుని, గుండెధిటవునే సాధనంగా మలచుకుని, సమరమే ఊపిరిగా, దేశ స్వేచ్ఛా స్వాతంత్ర్యాలనే ఉచ్ఛ్వాశనిశ్వాసాలుగా భావించి జూలు విదిల్చిన సింహమై జీవితం కొనసాగించిన మహోన్నతుడని కొనియాడారు. తెల్లదొరల తూపాకీ గుండుకు తన గుండెను ఎదురొడ్డిన ఆయన వీరత్వం దేశ దాస్య విమోచన యజ్ఞంలో ఆంధ్రులను ఒక్క తాటిపై నడిపించిన ఆయన మార్గదర్శకత్వం అందరికీ ఆదర్శమని తెలిపారు. తెలుగువారి తెగువకు నిలువెత్తు రూపం ప్రకాశం పంతులు అని ఎమ్మెల్సీ లేళ్ళ అప్పిరెడ్డి తెలిపారు. "ప్రమాదములున్నచోటే ప్రకాశం పంతులు గారు ఉంటారు" అన్న ప్రముఖ స్వాతంత్ర్య సమరయోధులు భోగరాజు పట్టాభి సీతారామయ్య మాటలు అక్షర సత్యాలని ఆయన వ్యాఖ్యానించారు. 1922లో సహాయ నిరాకరణ ఉద్యమం ముమ్మరంగా సాగుతున్న సమయంలో 30వేల మంది స్వచ్ఛందకులతో గుంటూరులో భారీ ప్రదర్శన నిర్వహించారనీ... తద్వారా గుంటూరుతో ఆయనకు గట్టి సంబంధం ఏర్పడిందనీ ఆయన వివరించారు. దానికి గుర్తుగానే ఆనాడు తామంతా ఒకటే కమిటీగా ఏర్పడి, ఆయన పాదయాత్ర చేసిన ఈ ప్రాంతంలో ప్రకాశం పంతులు విగ్రహాన్ని ఏర్పాటు చేయడంతో పాటు దీనికి ప్రకాశం చౌక్‌గా నామకరణం కూడా చేసుకున్న ఉదంతాన్ని ఆయన ఈ సందర్భంగా గుర్తు చేసుకున్నారు. మాజీ మంత్రి డాక్టర్ మేరుగ నాగార్జున మాట్లాడుతూ, దేశం కోసం, దేశ స్వాతంత్ర్యం కోసం తన యావదాస్తినీ త్యాగం చేయడమే కాక తాను ముఖ్యమంత్రిగా పనిచేసిన స్వల్పకాలంలోనే ఆంధ్ర రాష్ట్ర అభివృద్ధి కోసం అనేక సంస్కరణలు ప్రవేశపెట్టిన మార్గదర్శకుడు ప్రకాశం పంతులు అని కొనియాడారు. మహాత్మా గాంధీ స్ఫూర్తితో దేశ స్వాతంత్ర్య ఉద్యమంలో ప్రవేశించినప్పటికీ అవసరమైతే గాంధీనే ప్రశ్నించే రాజీలేని తత్వం ప్రకాశం పంతులు సొంతమని పేర్కొన్నారు. ప్రతి తెలుగోడిలో స్వాతంత్ర్యోధ్యమ స్ఫూర్తిని రగిలించిన మార్గదర్శకుడన్నారు. ఆయన త్యాగనిరతి అందరికీ ఆదర్శనీయమన్నారు. ఆయన ఆలోచనలను నిత్యం స్మరణ చేసుకుంటూ ప్రతి ఒక్కరూ ముందుకు సాగాలని కోరారు. గుంటూరు అర్బన్ బ్యాంక్ డైరెక్టర్ బందా రవీంద్రనాథ్, కార్పొరేటర్ ఈచంపాటి వెంకటకృష్ణ (ఆచారి) ఆధ్వర్యంలో జరిగిన ఈ కార్యక్రమంలో వైయస్సార్ కాంగ్రెస్ పార్టీ జిల్లా అధ్యక్షుడు మందపాటి శేషగిరిరావు, కార్పొరేటర్లు అంబేద్కర్, దూపాటి వంశీ, షేక్ రోషన్, అచ్చాల వెంకటరెడ్డి, పడాల సుబ్బారెడ్డి, జిల్లా గ్రంథాలయ సంస్థ మాజీ ఛైర్మన్ బత్తుల దేవానంద్, గీతామందిరం ఛైర్మన్ వెలుగూరి రత్నప్రసాద్, విజయమాధవి, కొత్తపేట సతీశ్, సింగు నరసింహారావు, ఆలా కిరణ్ , నర్సిరెడ్డి, పొత్తూరి శ్యామ్, భాగ్యారావు, సుబ్బరాజు, రేజేటి నవీన్, విజయ రెడ్డి, మహేంద్ర గులెచ, పండ్ల నారాయణ తదితరులు పాల్గొన్నారు.

## వైసీపీకి రాజీనామా చేసిన మహిళా సమైక్య అధ్యక్షురాలు



మైలవరం, ఆగస్టు 23, (ఆంధ్రపత్రిక): ఎన్టీఆర్ జిల్లా మైలవరం మండల మహిళా సమాఖ్య అధ్యక్షురాలు సందిపాము వెంకట రత్నం వైఎస్ఆర్ కాంగ్రెస్ పార్టీ ప్రాథమిక సభ్యత్వానికి శుక్రవా రం రాజీనామా చేశారు. తన రాజీనామా పత్రాన్ని మైలవరం మండల వైఎస్ఆర్సిపి అధ్యక్షులు గర్నెపూడి వెంకట్రావుకు, జిల్లా అధ్యక్షులు వెల్లంపల్లి శ్రీనివాసరావుకు పంపినట్లు ఆమె ఒక ప్రకటనలో తెలియజేశారు. వైఎస్ఆర్సిపి విధానాలు నచ్చక ఆ పార్టీకి తాను రాజీనామా చేసినట్లు ఆ ప్రకటనలో ఆమె వెల్లడిం చారు. కూటమి ప్రభుత్వం అమలు చేస్తున్న పలు అభివృద్ధి, సంక్షే మ పథకాలకు ఆకర్షితురాలినై, అదేవిధంగా మైలవరం నియో జకవర్గ ఎమ్మెల్యే వసంత కృష్ణ ప్రసాద్ నియోజకవర్గ అభివృద్ధికి చేస్తున్న కృషిని గుర్తించి ఆయనతో పాటు నడిచేందుకు నిర్ణయించుకున్నట్లు ఆమె వెల్లడించారు. త్వరలో ఎమ్మెల్యే వసంత కృష్ణ ప్రసాద్ సమక్షంలో టిడిపి తీర్థం తీసుకోనున్నట్లు ఆమె ప్రకటిం చారు. పదవులకు, ప్రలోభాలకు తాను ప్రాధాన్యత ఇవ్వకుండా స్వచ్ఛందంగా ఎమ్మెల్యే వసంత కృష్ణ ప్రసాద్ వెంట నడిచేందుకు తాను నిర్ణయించుకున్నట్లు ఆమె ఆ ప్రకటనలో తెలియజేశారు.

## వాసవి క్లబ్ ఆధ్వర్యంలో సరస్వతీ దేవి విగ్రహ ఆవిష్కరణ



వేటపాలెం, ఆగస్టు 23 (ఆంధ్రపత్రిక): వాసవి క్లబ్ ఆధ్వర్యంలో చల్లారెడ్డి పాలెం పంచాయితీ చేనేతపురి గ్రామం ఎంపీయుపి స్కూల్ ఆవరణలో సరస్వతీ దేవి విగ్రహ ఆవిష్కరణ చేపట్టారు. శుక్రవారం చీరాల నియోజకవర్గ ఎమ్మెల్యే ఎం ఎం కొండయ్య ముఖ్యఅతిథిగా పాల్గొని విగ్రహా ఆవిష్కరణ చేశారు. ఈ సందర్భంగా ఏర్పాటు చేసిన కార్యక్రమంలో ఆయన పాల్గొని ప్రజలతో మమేకమై మాట్లాడారు. చీరాలలోని అన్నా క్యాంటీన్ నిర్వహణకు విరాళాలు ఇవ్వాలని ఎమ్మెల్యే ఇచ్చిన పిలుపుమేరకు 1,05,580/- రూపాయల చెక్కును తెలుగుదేశం నాయకులు దొగిపర్తి బాలకృష్ణ చేతుల మీదుగా అందజేయడం జరిగింది. వీరిలో పత్తి ముత్తు కుమరన్ 50,116/-, సరళా దేవి వైఫ్ ఆఫ్ పాతినేని సుధాకర్ 25,116/-, దొగిపర్తి బాలకృష్ణ 10,116/-, చల్లారెడ్డి పాలెం తెలుగుదేశం పార్టీ గ్రామ పార్టీ అధ్యక్షులు కీర్తి పూర్ణచంద్రరావు 10,116/-, బుర్ల సాంబ శివరావు 10,116/- ఉన్నారు. కార్యక్రమంలో పలువురు నాయకులు, కార్యకర్తలు, విద్యార్థిని విద్యార్థులు పాల్గొన్నారు.

## గోరంట్ల వెంకటేశ్వర స్వామి దేవస్థానంలో శ్రావణ లక్ష్మి పూజలు



గుంటూరు, ఆగస్టు 23 (ఆంధ్రపత్రిక): స్థానిక గోరంట్ల అన్నపూర్ణ నగర్ శ్రీ వెంకటేశ్వర స్వామి సొసైటీ దేవస్థానం (పెద్ద గుడి) లో మూడవ శ్రావణ శుక్రవారం పురస్కరించుకొని 300 మంది ముత్తైదుగులొచ్చే శ్రావణ లక్ష్మి పూజలు దేవస్థానం ప్రధాన ఆచార్యులు శ్రీనివాసచార్యులు నేతృత్వంలో భక్తి ప్రపత్తులతో వైభవంగా నిర్వహించారు. కార్యక్రమాన్ని చైర్మన్ కంచర్ల ఆంజనేయులు ప్రత్యక్ష పర్యవేక్షణలో అధ్యక్షులు గజవల్లి వెంకట అప్పారావు, ఉపాధ్యక్షులు యర్రంశెట్టి వేణుగోపాల్, సభ్యులు గజవల్లి శివన్నారాయణ, ఆళ్ల శివారెడ్డి కె.వి.రెడ్డి దేవరశెట్టి సురేష్, జల్లేపల్లి ముసలయ్య, పూసల శివయ్య, కటకం శెట్టి శివరామకృష్ణలు నిర్వహించారు.

### డాక్టర్ పై హత్యాచారంపై పెనుగంచిప్రోలు గ్రామంలో

## నిరసన ర్యాలీ



పెనుగంచిప్రోలు,ఆగస్టు 23 (ఆంధ్రపత్రిక): మండలం కేంద్రం లోని పెనుగంచిప్రోలు గ్రామంలో పార్టీలకతీతంగా మహిళలు ఉపాధ్యాయులు విద్యార్థులు నిరసన వ్యక్తం చేస్తూ ర్యాలీ నిర్వహిం చారు. ఈ నిరసన కార్యక్రమం కలకత్త మహానగరం లో డాక్టర్ పై జరిగిన హత్య చారానికి నిరసన్గా ఈ రోజు కెవిఆర్ బాలు ర పాఠ శాల లోని ఆడపిల్లలు రోడ్ మీదకు వచ్చి దోషులను వెంటనే శిక్షించాలి అని మహిళ పై జరిగిన హత్య చారం ఖండిస్తూ న్యా యం కావలి అని బాధతో ర్యాలీ నిర్వహించారు. ఈ కార్యక్రమం లో పెనుగంచిప్రోలు గ్రామ పంచాయతీ.సర్పంచి వేల్పుల పద్మ కుమారి, విశ్వబ్రాహ్మణ మహిళా అధ్యక్షురాలు రాష్ట్ర బిజెపి నాయకురాలు. కల్లూరు శ్రీవాణి. కె.వి.ఆర్ జడ్పీహెచ్ఎస్ స్కూల్ హెచ్ఎం జలజ, జనసేన.శివ .వినయ్.అంగన్వాడి టీచర్ లు. మహిళా విద్యార్థులు సువార్చలా, విమల,మంజుల తదితరులు, మాజీ మండల సమైక్య అధ్యక్షురాలు. కాకా ని పద్మ,ఆశ వర్కర్ లు,హాస్పిటల్ సిబ్బంది నర్సులు,స్కూల్ ఉపాధ్యాయ బృందం..మొదలగు వారు నిరసన వ్యక్తం చేశారు.. వైసిపి కూటమి టిడిపి బిజెపి.జనసేన నాయకులు మహిళలు పాల్గొన్నారు.

## రుద్ర సహిత శ్రీ చండి మూల మంత్ర, నవగ్రహ నక్షత్ర హెూమం



జగ్గయ్యపేట, ఆగస్టు 23 (ఆంధ్రపత్రిక): జై ముత్యాలమ్మ జై జై ముత్యాలమ్మ జగ్గయ్యపేట శ్రీ ముత్యాలమ్మ అమ్మవారి వీది, లో వెలసిన శ్రీ ముత్యాలమ్మ అమ్మవారి దేవాలయంలో శ్రావణమాస మహెూత్సవం లో భాగంగా శ్రావణమాస మూడవ శుక్రవారం న రుద్ర సహిత శ్రీ చండి మూల మంత్ర, మరియు నవగ్రహ నక్షత్ర హెూమం జరిగి నది ఈ హెూమం కు అప్పన మణికుమార్ అప్పన వెంకట పిచ్చయ్య కొత్త రమేష్ కుమార్ పమ్మి అంజి రెడ్డి చెన్నై ధర్మారావు యలగందుల వెంకటరమణ పీటల మీద కూర్చున గ మార్తి సాంబశివ శాస్త్రి బృందం తో నిర్వహించబడినది.

## మక్కెనవారిపాలెం గ్రామ సభకు మంత్రి రాక



సంతమాగులూరు ఆగస్టు 23 (ఆంధ్రపత్రిక): మండలంలోని మక్కిన వారిపాలెంలో జరిగే ఉపాధి గ్రామ సభను అధికారులు నిర్వహి ంచారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా విద్యుత్ శాఖ మంత్రి గొట్టిపాటి రవికుమార్ హాజరయ్యారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ గ్రామంలో చేపట్టాల్సిన ఉపాధి హామీ పనుల ఆమో దం గురించి ఈ కార్యక్రమాన్ని నిర్వహించడం జరిగింది. ఉపాధి పనులను ప్రతి ఒక్కరూ సద్వినియోగం చేసుకోవాలని అన్నారు. ఉపాధి హామీ పనుల అమలకు విధి విధానాలు దిశా నిర్దేశం, మన పంచాయతీ -మన సాధికారత ఊరుకోసమే అన్నారు. ఈ కార్యక్రమంలో సచివాలయ అధికారులు, ఉపాధి హామీ సిబ్బంది మరియు గ్రామ ప్రజలు పాల్గొన్నారు.

## ఆర్టీసీహౌస్‌లో టంగుటూరిపక్రాశం పంతులు 153వ జయంతి వేడుకలు





విజయవాడ, ఆగస్టు 23 (ఆంధ్రపత్రిక): టంగుటూరిపక్రాశం పంతులు 153వ జయంతి వేడుకలు ఆర్టీసీపధ్రాన కార్యాలయం, ఆర్టీసీహౌస్ నందు ఘనంగా నిర్వహించారు. ఈ వేడుకలకు సంస్థఎగ్జిక్యూటివ్ డైరెక్టర్(అడ్మిన్) కె. ఎస్. బహ్మ్ర నంద రెడ్డిముఖ్య అతిథిగా హాజరయ్యారు. జ్యోతి పజ్వ్రలన అనంతరంటంగుటూరిచిత్రపటానికిపూలమాల వేసినివాళులు అర్పించారు. ముందుగా డిప్యూటీసి.పి.ఎం.(ఏ) జయ శంకర్ మాట్లాడుతూ టంగుటూరిచరితని క్లుప్తంగా తెలిపారు. టంగుటూరిగొప్ప స్వాతంత్ర్యసమరయోధులని కీర్తించారు. 1872 లో పక్రాశం జిల్లాలోటంగుటూరిపక్రాశం పంతులు జన్మించారని ఆయన విద్యాభ్యాసం రాజమండ్రిలో పూర్తిచేసిన్యాయశాస్త్రంచదివారని వివరించారు. 1928 లో మద్రాసులో జరిగిన సైమన్ కమిషన్ బహిష్కరణ ఉద్యమంలో పాల్గొని ఎదురుతిరిగి కాల్చమని గుండెలు చూపించిన ధైర్య శాలి పక్రాశం అని కొనియాడారు. అప్పటి నుండి ఆయనను ఆంధ్రకేసరిబిరుదు నిచ్చిగౌరవించడం జరుగుతుందని తెలిపారు. అనంతరం సంస్థ ఎగ్జిక్యూటివ్ డైరెక్టర్ (అడ్మిన్) కె. ఎస్. బహ్మ్రనందరెడ్డిమాట్లాడుతూ పభ్రుత్వం ఇచ్చిన పిలుపు మేరకు గత 4 ఏళ్లుగా మహనీయుల వేడుకలు నిర్వహించడం జరుగుతుందని, దానిలో భాగం గా ఈ టంగుటూరిజయంతి వేడుకలు జరుపుకుంటున్నందుకు ఆనందంగా ఉందని తెలిపారు. ఈ వేడుకలు జరుపుకోవడానికిముఖ్య ఉద్దేశ్యం మహనీయుల త్యాగాలను గుర్తు చేసుకోవడమేకాకుండా వారంతా సమాజానికి ఇచ్చిన స్ఫూర్తిని, సందేశాన్ని స్మరించుకుని వారిబాటలో నడిచేపయత్నం చేయడానికి మన మంతా సంసిద్ధులమైఉండాలనేభావాన్ని తెలియజేయడమేఅని పేర్కొన్నారు. ముఖ్యంగా టంగు టూరి ప్రకాశం గొప్ప సంఘ సంస్కర్త అని, ఆయన కీర్తి అజరామరణమని, ఆయన చరిత్ర భావి తరాలకు అదర్శమని కొనియాడారు. సైమన్ కమిషన్ బహిష్కరణ ఉద్యమంలో ఆయన చూపించిన ధైర్యం ఆంధ్రులకు స్ఫూర్తినిచ్చిందని తెలిపారు. ఆంధ్రప్రదేశ్ తొలి ముఖ్యమంత్రిగా ఆయన చేసిన సేవలు, అభివృద్ధి మరువలేనివని కీర్తించారు. ఆంధ్ర కేసరిగా ఆయన చరిత్రకి నిదర్శనంగా ప్రకాశం జిల్లా పేరు పెట్టడం జరిగిందని ఆయన వ్యాఖ్యానించారు. మహనీయుల స్ఫూర్తితో సమాజ అభివృద్ధికి అందరూ కృషి చేయాలని, మన అనే భావంతో పనిచేసినప్పుడు సంస్థ అభివృద్ధి చెందుతుందని వివరించారు. సంస్థ పరంగా ఆర్టీసీ ఉద్యోగులు వారి ఆరోగ్యం పట్ల శ్రద్ధ వహించాలని సూచించారు. ఉద్యోగుల సంక్షేమమే ప్రధానంగా సంస్థ ముందుకెళ్తొందని ఎగ్జిక్యూటివ్ డైరెక్టర్ (అడ్మిన్) కె. ఎస్. బ్రహ్మ నందరెడ్డి తెలిపారు. ఈ వేడుకలు సంస్థ హెచ్.ఆర్.డి అండ్ వెల్ఫేర్ విభాగం ఆధ్వర్యంలో నిర్వహించబడ్డాయి. ఈ వేడుకలకు సంస్థ ఎగ్జిక్యూటివ్ డైరెక్టర్ (ఆపరేషన్స్) చంద్ర శేఖర్,, ఎగ్జిక్యూటివ్ డైరెక్టర్ (ఇంజనీరింగ్) జి. వి. రవి వర్మ, ఎఫ్.ఎ., సి. ఏ.ఓ. సుధాకర్, డిప్యూటీ సిపిఎం (హెచ్.ఆర్.డి అండ్ వెల్ఫేర్) డి. సాంబ్రాజ్యం, ఇంకా తదితర అధికారులు, సూపర్వైజర్లు, పండిట్ నెహ్రూ బస్ స్టేషన్ సిబ్బంది, వివిధ అసోసియేషన్ల ప్రతినిధులు, హాజరై టంగుటూరి ప్రకాశం త్యాగనిరతిని గుర్తు చేసుకుని నివాళులర్పించారు.

## విజ్ఞాన్స్ వర్సిటీకు ప్రతిష్టాత్మక అబెట్ అక్రిడిటేషన్.



గుంటూరు,ఆగస్టు 23 (ఆంధ్రపత్రిక): చేబ్రోలు మండలం వడ్లమూడి విజ్ఞాన్స్ యూనివర్సిటీకు ప్రతి ష్టాత్మక యూఎస్ఏ బేస్డ్ అబెట్ (అక్రిడిటేషన్ బోర్డ్ ఫర్ ఇంజినీరింగ్ అండ్ టెక్నాలజీ) అక్రిడిటేషన్ లభించిందని వర్సిటీ వైస్ చాన్సలర్ కల్నల్, ప్రొఫెసర్ పీ.నాగభూషణ్ శుక్రవారం తెలిపారు. ఈ సందర్భంగా ఏర్పాటు చేసిన కార్యక్రమంలో ఆయన మాట్లాడుతూ దేశంలో కేవలం 12 యూని వర్సిటీలకు మాత్రమే అబెడ్ అక్రిడిటేషన్ ఉందని, అందులో విజ్ఞాన్స్ యూనివర్సిటీ కూడా ఒకటని తెలియజేసారు. రెండు తెలుగు రాష్ట్రాలలో అబెట్ అక్రిడిటేషన్‌ను సాధించిన మొట్ట మొదటి యూని వర్సిటీగా విజ్ఞాన్ నిలిచిందన్నారు. యూనివర్సిటీలోని 5 బ్రాంచ్‌లకు సీఎస్ఈ, ఈఈఈ, ఈసీఈ, మెకానికల్, బయోటెక్నాలజీ అబెట్ అక్రిడిటేషన్ 6 సంవత్సరాల పాటు లభించిందని వెల్లడించారు. అమెరికా నుంచి వచ్చిన 10 మంది సభ్యులతో కూడిన తనిఖీ బృందం యూనివర్సిటీలో మూడు రోజుల పాటు తనిఖీ నిర్వహించి అక్రిడిటేషన్‌ను అందించిందన్నారు. అబెట్ అక్రిడిటేషన్ వలన విదేశాలలో ఉన్నత విద్యతో పాటు ఉపాధి అవకాశాలు బాగా మెరుగవుతాయని తెలియజేసారు. వీటితో పాటు విదేశాలలో ఉన్న యూనివర్సిటీలతో విద్యార్థులకు ట్రైనింగ్ ప్రోగ్రామ్స్, ఎక్స్‌చేంజ్ ప్రోగ్రామ్స్, అవగాహన ఒప్పందాలు కుదుర్చుకోవడానికి ఎక్కువ అవకాశాలు ఉంటాయన్నారు. అబెట్ అక్రిడిటేషన్ ఉన్న యూనివర్సిటీలకు ఎప్పటికప్పుడు సెల్ఫ్ అసెస్‌మెంట్‌తో పాటు కంటిన్యూస్ ఇంప్రూవ్‌మెంట్ ఉంటుందని పేర్కొన్నారు. యూఎస్ఏ బేస్డ్ అబెట్ అక్రిడిటేషన్ పొందడంలో కృషి చేసిన ఐక్యూఏసీ సిబ్బందిని విజ్ఞాన్స్ విద్యాసంస్థల చైర్మన్ డాక్టర్ లావు రత్తయ్య, వైస్ చాన్సలర్ కల్నల్, ప్రొఫెసర్ పీ.నాగభూషణ్, రిజిస్ట్రార్ డాక్టర్ ఎంఎస్ రఘునాథన్, ఆయా విభాగాల డీన్లు, అధిపతులు ప్రత్యేకంగా అభినందించారు.

## గ్రామ అభివృద్ధి కూటమి ప్రభుత్వ లక్ష్యం

### గ్రామస్తుల సంక్షేమం కోసమే ఉపాధి హామీ పథకం పనులు

**టిడిపి రాష్ట్ర ఉపాధ్యక్షులు బూరగడ్డ వేదవ్యాస్**



గూడూరు ,ఆగస్టు 23 (ఆంధ్రపత్రిక): గ్రామాలను అభివృద్ధి చేసేందుకే కేంద్ర ప్రభుత్వ సహాయంతో ఉపాధి హామీ పథకం పనులను కూటమి ప్రభుత్వం అమలు చేస్తోందని మాజీ ఉప సభాపతి, రాష్ట్ర టిడిపి ఉపాధ్యక్షుడు బూరగడ్డ వేదవ్యాస్ అన్నారు. నియోజకవర్గంలోని గూడూరు మండలం తరకటూరు గ్రామంలో శుక్రవారం జరిగిన గ్రామ సభలో ఆయన పాల్గొన్నారు. రాష్ట్ర ముఖ్యమంత్రి చంద్రబాబునాయుడు ఉపముఖ్యమంత్రి పవన్ కళ్యాణ్ ప్రతిష్టాత్మకంగా నిర్వహిస్తున్న జాతీయ మహాత్మా గాంధీ ఉపాధి హామీ పథకం పనులను గూర్చి సమగ్రంగా వివరించారు. గ్రామ పంచాయతీల నందు నిర్వహించే పంచాయతీరాజ్ శాఖ ఆధ్వర్యంలో ఉపాధి హామీ పనుల నిర్వహణ పర్యవేక్షణ తదితర విషయాలను సమగ్రంగా గ్రామసభ కార్యక్రమంలో తెలియజేశారు. ఉపాధి హామీ పనుల వల్ల గ్రామస్తుల జీవనస్థితిగతులు మెరుగుపడతాయని గాంధీ మహాత్ముడు కలలు కన్న గ్రామ స్వరాజ్యం ఏర్పడుతుందన్నారు. పేదరికాన్ని రూపుమాపడమే చంద్రబాబు, పవన్ కళ్యాణ్ ల లక్ష్యం అన్నారు. తరకటూరు గ్రామంలో నూతన రోడ్లు, డ్రైన్లు పనులు గురించి అధికారులను అడిగి తెలుసుకున్నారు. ఈ కార్యక్రమంలో గూడూరు మండల అధ్యక్షుడు పోతనస్వామి సర్పంచ్, అధికారులు నాయకులు కార్యకర్తలు అభిమానులు గ్రామస్తులు తదితరులు పాల్గొన్నారు.

## జాతీయ అంతరిక్ష దినోత్సవ వేడుకలు



పెనుగంచిప్రోలు,ఆగస్టు 23 (ఆంధ్రపత్రిక): గత ఏడాది ఇదే రోజున చంద్రయాన్ , చంద్రుని దక్షిణ ధృవం పై ల్యాండ్ అయిన సందర్భంగా శుక్రవారం నాడు పెనుగంచిప్రోలు కెవిఆర్ జిల్లా పరిషత్ బాలుర ఉన్నత పాఠశాలలో జాతీయ అంతరిక్ష దినోత్సవ వేడుకలు ఘనంగా నిర్వహించారు. ప్రధానోపాధ్యాయులు కె జలజ అధ్వర్యంలో జరిగిన ఈ కార్యక్రమంలో స్టాఫ్ సెక్రటరీ ముక్కా సత్యనారాయణ అంతరిక్ష దినోత్సవ ప్రాముఖ్యత, భారతదేశ అంతరిక్ష విజయాలు వివరించారు. అందరూ క్రమశిక్షణతో చదువుకొని వృద్ధిలోకి రావాలని, శాస్త్రవేత్తలు కావాలని ప్రధానోపాధ్యాయురాలు కె జలజ ఆకాంక్షించారు. విద్యార్థినులు అప్పటికప్పుడు చేసిన నమూనాలు, వేసిన చిత్రాలు ఆకట్టుకున్నాయి. ఈ కార్యక్రమంలో సైన్స్ మాస్టారు సొంగ ప్రసాద్, పి సునీల్ కుమార్, వేగినేటి వెంకట రమణ, దానయ్య, నిరంజన్, కాంత,జిలాని, ప్రభుదాస్, రాములు మాస్టారు, బాబూ ప్రసాద్, సుబ్బారావు పాల్గొన్నారు.

# 45వ డివిజన్లో ఊపందుకున్న శానిటేషన్ పనులు





**మచిలీపట్నం,ఆగస్టు 23 (ఆంధ్రపత్రిక):** మంత్రి రవీంద్ర, ఎంపీ బాలసౌరి లు నగరంలో శానిటేషన్, డ్రైనేజీ సమస్యపై ప్రత్యేక దృష్టి సారించారు. నగరంలోని అన్ని డివిజన్లోనూ శానిటేషన్ పనులను స్పెషల్ డ్రైవ్ గా స్వీకరించి ముమ్మరంగా పనులను చేయిస్తామని, మంత్రి రవీంద్ర,బందరు ఎంపీ వల్లభనేని బాల శౌరి ఈ విషయంలో ప్రత్యేక శ్రద్ధ తీసుకోవడం జరిగిందని నగరపాలక సంస్థ కమిషనర్ బాపి రాజు తెలిపారు. నగరం యావత్తు సుందర నగరంగా తీర్చిదిద్దడమే ఏకైక లక్ష్యం అన్నారు. స్పెషల్ శానిటేషన్ డ్రైవ్ లో భాగంగా నగర కార్పొరేషన్ 45వ డివిజన్ లో శుక్రవారం శానిటేషన్ డ్రైవ్ నిర్వహించారు.కమిషనర్ బాపిరాజు మీడియాతో మాట్లాడుతూ నగరాన్ని సుందర నగరంగా తీర్చిదిద్దడమే ప్రభుత్వ ఏకైక లక్ష్యం అన్నారు. నగరంలో శానిటేషన్ పై ప్రత్యేక దృష్టి సారించామని కమిషనర్ బాపిరాజు తెలిపారు. ప్రజలు కూడా శానిటేషన్ తదితర విషయాలలో నగర కార్పొరేషన్ అధికారులకు సహకరిస్తూ నగరాభివృద్ధికి కృషి చేయాలని కోరారు.తెలుగుదేశం పార్టీ కృష్ణా జిల్లా ప్రచార కార్యదర్శి, మచిలీపట్నం నగర కార్పొరేషన్ 45వ డివిజన్ తెలుగుదేశం పార్టీ ఇంచార్జ్, పి. వి. ఫణి కుమార్ మీడియాతో మాట్లాడుతూ మంత్రి కొల్లు రవీంద్ర, ఎంపీ వల్లభనేని బాలసౌరి లు నగర అభివృద్ధికి చిత్తశుద్ధితో పనిచేస్తున్నారని, గత వైసిపి పాలనలో నగరంలో శానిటేషన్ అధ్వానంగా తయారయిందని, సదరు విషయాన్ని గ్రహించిన మంత్రి, ఎంపీ శానిటేషన్ పై ప్రత్యేక దృష్టి సారించి, ప్రతిరోజు ఒక డివిజన్ లో ప్రత్యేక శానిటేషన్ డ్రైవ్ నిర్వహించడం జరుగు తోందని అందులో భాగంగా శుక్రవారం 45వ డివిజన్ లో ప్రత్యేక శానిటేషన్ డ్రైవ్ నిర్వహించడం జరిగిందన్నారు. కేంద్ర ప్రభుత్వం నుండి నిధులు వచ్చినా,ఆ నిధులను వినియోగించకుండా డ్రైనేజీ వ్యవస్థను వైసీపీ పాలకులు నిర్లక్ష్యం చేశారని, మంత్రి రవీంద్ర, ఎంపీ బాలసౌరి లు పెద్ద ఎత్తున నిధులు తెచ్చి డ్రైనేజీ వ్యవస్థ ను సరి చేసేందుకు కృషి చేస్తున్నారన్నారు.త్వరలో బందరు నగరాన్ని సుందర నగరంగా తీర్చిదిద్దడం ఖాయమన్నారు.ఫణి కుమార్ డివిజన్లోని పలు సమస్యలను కమిషనర్ దృష్టికి తీసుకువెళ్లారు.ఈ కార్యక్రమంలో డాక్టర్ బొల్లా ప్రసాద్, కాళీపట్న పు రఘు, టిడిపి నాయకులు వాలిశెట్టి తిరుమలరావు, మాదివాడ వెంకట నరసింహారావు, శ్యామ్, వెంకటేశ్వరరావు డివిజన్ సచివాలయ అడ్మిన్, షేక్ అల్లాబక్షు తదితర సచివాలయ సిబ్బంది పాల్గొన్నారు.

## కూటమి ప్రభుత్వం వచ్చాక ఆలయాలు

# ఊపిరి పీల్చుకుంటున్నాయి

### షిర్డీ సాయిబాబా ఆలయం వార్షికోత్సవంలో పాల్గొన్న ప్రత్తిపాటి





**చిలకలూరిపేట, ఆగస్టు 23 (ఆంధ్రపత్రిక):** అయిదేళ్ల వైకాపా పాలనలో బిక్కుబిక్కుమన్న ఆలయాలు కూడా కూటమి ప్రభుత్వం వచ్చిన తర్వాత ఊపిరి పీల్చుకుంటున్నాయన్నారు మాజీమంత్రి, తెలుగుదేశం పార్టీ చిలకలూరిపేట ఎమ్మెల్యే ప్రత్తిపాటి పుల్లారావు. రాష్ట్రవ్యాప్తంగా అన్ని ఆలయాల్లో ఆధ్యాత్మిక వాతవరణానికి ఎలాంటి ఇబ్బందులు లేకుండా చూడడం, భక్తుల మనోభావాలు గౌరవించడం, సౌకర్యాలు పెంచడమే లక్ష్యంగా ప్రభుత్వం చేస్తోందన్నారు. చిలకలూరిపేట ఎన్టీఆర్ కాలనీలో శ్రీ షిర్డీ సాయినాథుని మందిరంలో శుక్రవారం సహస్ర కలశాభిషేకం నయనానందకరంగా సాగింది. ఆలయ 6వ వార్షికోత్సవ వేడుకల్లో భాగంగా కలశాలతో స్వామివారి అభిషేకం వైభవంగా నిర్వహించారు. సుగంధ ద్రవ్యాలతో వేదమంత్ర పఠనాలతో అభిషేక మహాపర్వాన్ని చేపట్టారు. స్థానిక ఎమ్మెల్యే ప్రత్తిపాటి పుల్లారావు ముఖ్య అతిథిగా పాల్గొని ప్రత్యేక పూజలు నిర్వహించారు. వేద పండితులు వేదాశీర్వచనాలు, తీర్థప్రసాదాలు అందజేశారు. అనంతరం మాట్లాడిన ఆయన నిరంతరం ప్రజల మేలు కోసమే ఆలోచిస్తున్న ప్రభుత్వ ప్రయత్నాలకు ఆ దేవుడి ఆశీర్వాదాలు కూడా తోడవ్వాలని కోరుకుంటున్నట్లు తెలిపారు.

## ఏపీ స్టేట్ అక్టోపస్ ఎస్పీ రవిచంద్రను సన్మానించిన

# ఐక్యవేదిక కమిటీ





**కొరిశపాడు ఆగస్టు 23 (ఆంధ్రపత్రిక):** రాష్ట్ర పోలీస్ శాఖ అక్టోపస్ విభాగం లో, ఉత్తమ సేవా పురస్కారాన్ని ఇండియన్ పోలీస్ మెడల్(ఐపీఎం)ఆగస్టు 15 2024 స్వాతంత్ర దినోత్సవ సందర్భంగా ముఖ్యమంత్రి వర్యులు నారా చంద్రబాబు నాయుడు డిజిపి ద్వారక తిరుమలరావు చేతులమీదుగా, అందుకొన్న సందర్భ ంగా, నేడు ఆంధ్రప్రదేశ్ ఎస్సి ఎస్టీ బీసీ ,మైనారిటీస్ ఐక్య వేదిక కార్యవర్గ సభ్యులు తాడేపల్లి కేంద్ర కార్యాలయం లోని తన ఛాం బర్లో ఎస్పీ బల్లి .రవిచంద్రని ఘనంగా సన్మానించి, అభినంద నలు తెలిపారు .

ఈ కార్యక్రమం లో ఐక్యవేదిక రాష్ట్ర అధ్యక్షులు జ్యోతి రమేష్ బాబు, ప్రధాన కార్యదర్శి శ్రీమన్నా రాయణ మూర్తి, మరియు సభ్యులు దాసరి బాలకృష్ణ కావలి తన్నీరు కోటయ్య నెల్లూరు, బాలచంద్ర, తిరుపాలు, బుజ్జి బాబు , పాల్గొన్నారు.

## సంతమాగులూరులో టంగుటూరు

# జయంతి వేడుకలు



**సంతమాగులూరు ఆగస్టు 23 (ఆంధ్రపత్రిక):** మండల గ్రంథాలయ కేంద్రంలో టంగుటూరి ప్రకాశం పంతులు జయంతి వేడుకలు లైబ్రేరియన్ విజయ్ భాస్కర్ రెడ్డి ఆధ్వర్యంలో శుక్రవారం ఘనంగా నిర్వహించారు.అనంతరం ఆయన చేసిన సేవలను స్మరించుకుంటూ వారి చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు.ఈ సందర్భంగా ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర తొలి ముఖ్యమంత్రిగా, ఆంధ్రులకు అనలేని సేవ చేశారనీ ఆంధ్రుల ఆత్మగౌరవానికి ప్రతీకగా టంగుటూరి ప్రకాశం పంతులు జీవితం యంతో ఆదర్శనీమని ఆయన అన్నారు.

# మన పంచాయితీ- మన సాధికారత



**కానూరు( బందరు మండలం) ,ఆగస్టు 23 (ఆంధ్రపత్రిక):**తాళ్ళపాలెం గ్రామ సచివాలయం నందు కృష్ణ జిల్లా తెలుగు రైతు అధ్యక్షులు గోపు సత్యనారాయణ ఆధ్వర్యం లో మన పంచాయితీ- మన సాదికారత (గ్రామ సభ) నిర్వహించడం జరిగింది. ఈ కార్యక్రమం నందు గోపు సత్యనారాయణ గ్రామ ప్రజలను ఉద్దేశిస్తూ కానూరు , తాళ్లపాలెం గ్రామ అభివృద్ధి కొరకు చేయవలసిన పనులను గ్రామ సభ ద్వారా ప్రజలను అడిగి జరగవలసిన పనులు గుర్తించడమైనది అంగన్వాడీ బడులకు ప్రహరీ గోడ, రిపేర్ వర్క్స్ , పంచాయితీ నందు గల శ్మశాన వాటికలకు ప్రహరీ గోడ, షెడ్డు , గ్రామనికి సీసీ రోడ్లు , డ్రెయిన్లు మొదలగు పనులను చేయించాలని గుర్తించడం జరిగింది. మినీ గోకులం గురించి ప్రజలకు అవగాహన కల్పించడం జరిగింది. పైన తెలిపిన పనులన్నిటికీ మహాత్మా గాంధీ జాతీయ గ్రామీణ ఉపాధి హామీ పథకం ద్వారా చేయాలని అన్నిటికీ ఆమోదం తెలుపుతూ గ్రామ ప్రజలంతా ఏక గ్రీవంగా తీర్మానించారు.

# బిల్డర్స్ అసోసియేషన్ ఆఫ్ ఇండియా రాష్ట్రస్థాయి సమావేశం



**విజయవాడ పశ్చిమ, ఆగస్టు 23, (ఆంధ్రపత్రిక):** వివిధ సమస్యల పరిష్కారానికై బిల్డర్స్ అసోసియేషన్ ఆఫ్ ఇండియా (బిఎఐ) రాష్ట్ర స్థాయి ప్రతినిధుల సమావేశం విజయవాడ లబ్బిపేటలోని ఒక హొటల్ లో నిర్వహించారు. దీనికి రాష్ట్రంలోని వివిధ చాప్టర్స్ నుండి సుమారు 100 మంది ప్రతి నిధులు హాజరయ్యారు. రాష్ట్రం నిర్మాణ రంగం ఎదుర్కొంటున్న వివిధ సమస్యలు శాండ్, నైపుణ్యం గల నిర్మాణ కార్మికులు, ముఖ్యంగా కాంట్రాక్టర్స్ గత 5 సంవత్సరాలుగా అంతకు ముందు జరిగిన రోడ్స్, భవనాలు మొదలగు వాటికీ రావలిసిన పేమెంట్స్ గురించి ప్రతి నిధులు తీవ్ర బాధను ఆవేదనను వ్యక్తపరిచారు. ప్రతినిధుల భావాలకు అనుగుణంగా ఒక కమిటీని నియమించి ప్రభుత్వ వర్గాలతో సంప్రదింపుల ద్వారా సమస్యలను ముఖ్యంగా, పేమెంట్స్ సాధించేదుకు ప్రయత్నిం చాలని నిర్ణయించారు. దరిమిలా నిర్మాణ రంగం లోని కార్మికులకు నైపుణ్య శిక్షణ, సాంకేతిక విషయా లపై అవగాహనా మొదలగు కార్యక్రమాలు నిర్వహిం చుటకు "స్కూల్ ఆఫ్ ప్లానింగ్ మరియు ఆర్కి టెక్చర్ "వారితో బిల్డర్స్ అసోసియేషన్, ఆంధ్ర ప్రదేశ్ శాఖ ఎంఓయు చేసుకోవడం జరిగింది. ఈ కార్యక్రమానికి బిఎఐ రాష్ట్ర శాఖ చైర్మన్ అత్తలూరి నాగమల్లేశ్వరావు అధ్యక్షత వహించగా ముఖ్య అతిధి గా స్పా డైరెక్టర్ సిరికొండ రమేష్ పాల్గొన్నారు. అతిధులుగా చెరువు రామకోటయ్య, పూర్వ జాతీయ ఉపాధ్యక్షులు వల్లభనేని వెంకటేశ్వరావు , పూర్వ జాతీయ ఉపాధ్యక్షులు, పి. రాజబాబు, బి. రాఘవరావు, పూర్వ రాష్ట్ర అధ్యక్షులు, కెవిఎస్. బుచ్చి రాయుడు, రాష్ట్ర కార్యదర్శి, పి. శేషగిరిరావు , రాష్ట్ర శాఖ కోశాధికారి, ఎన్. నాగేశ్వరరావు, రాష్ట్ర ఉపాధ్యక్షులు ఎ. కాశీ విశ్వేశ్వరావు, రాష్ట్ర ఉపాధ్యక్షులు, రాష్ట్రంలోని, వివిధ సెంటర్ చైర్మన్స్, యస్. పి. ఏ విజయవాడ కు చెందిన ప్రొఫెసర్స్ పాల్గొన్నారు.

## ట్రాఫిక్ సంస్కరణల దిశగా

## భవానీపురం ట్రాఫిక్ సిఐ సురేష్



**విజయవాడ పశ్చిమ, ఆగస్టు 23 (ఆంధ్రపత్రిక):**భవానిపురం సెక్టార్ ట్రాఫిక్ సి ఐ గా ఇటీవలే భాద్యతలు చేపట్టిన ఎమ్. సురేష్ ట్రాఫిక్ నియంత్రణకు, సజావు ట్రాఫిక్‌కు అవసరమైన చర్యలు తీసుకుంటున్నారు. ఈ క్రమంలో భాగంగా ఏపీఎస్ఆర్టీసీ సిటీ బస్సులు బస్ స్టాఫ్ ల్లోనే ఆపేలా చూస్తున్నారు. ట్రాఫిక్ అంతరాయం, ట్రాపిక్ అస్తవ్యస్తంగా మారకుండా చూడాలనే నిర్ణయంతో ఆర్టీసీ సిటి బస్సులు, ఆటోలపై ట్రాఫిక్ సి ఐ సురేష్ శుక్రవారం దృష్టి సారించారు. ఆర్టీసీ సిటీబస్సులకు కేటాయించిన బస్ స్టాపుల్లో వాటిని ఆపకుండా డ్రైవర్లు ఇష్టారాజ్యంగా అపుతున్నారని సి ఐ గ్రహించారు. అందుకే శుక్రవారం ఉదయం చిట్టినగర్ సర్కిల్లో కాపుకాసి ఆర్టీసీ సిటీబస్సు ఎక్కడెక్కడ ఆపాలో బస్సుల డ్రైవర్, కండక్టర్‌లకు తగిన సూచనలిచ్చారు. శ్రీనివాస్ మహల్ వైపునుండి వచ్చే బస్సులు చిట్టినగర్‌లోని శ్రీలీల కూల్ డ్రింక్స్ ఎదురుగా స్పీడ్ బ్రేకర్ వెనుకే ఆపాలని ఆర్టీసీ డ్రైవర్, కండక్టర్ లకు తగిన సూచనలు ఇచ్చారు. పశ్చిమ నియోజకవర్గ పరిధిలోని అన్ని చోట్లా ట్రాఫిక్ పోలీసులు కేటాయించిన నిర్దిష్టమైన స్టాప్‌ల్లో మాత్రమే ప్రయాణికులని దించడంగాని ఎక్కించుకోవడంగాని జరగాలని ఆదేశించారు.

# హాస్టల్ బాలురకు రూ.15 వేలు విలువైన కాన్వాస్ షూస్ వితరణ



**మచిలీపట్నం,ఆగస్టు 23 (ఆంధ్రపత్రిక):** మైత్రీ ఫౌండేషన్ ఆధ్వర్యంలో స్థానిక నోబుల్ కాలనీలోని కే ఎన్ హెచ్ వాయిస్ హాస్టల్లోని విద్యార్థులకు 15 వేల రూపాయల విలువ గల కాన్వాస్ షూస్ వితరణ చేయడం జరిగింది. ఈ కార్యక్రమంలో మాజీ మున్సిపల్ చైర్మన్ మోటమర్రి బాబా ప్రసాద్ పాల్గొని ఆయన చేతుల మీదుగా బాలురందరికి కాన్వాస్ షూస్ అందజేశారు. ఈ సందర్భంగా బాబా ప్రసాదు మీడియాతో మాట్లాడుతూ అనన్య సామాన్యమని, ముమ్మందు వారి సేవలను ఇలాగే కొనసాగించాలని ఆకాంక్షించారు. హాస్టల్ లో 50 మందికి పైగా బాలురు ఆశ్రయం పొందుతున్నారన్నారు .వారంతా పేద కుటుంబాల నుంచి వచ్చిన కారణంగా వారికి సరైన షూస్ లేకపోవడం తో మైత్రీ ఫౌండేషన్ సభ్యులు మరియు లైఫ్ స్టైల్ ఫుట్వేర్ అధినేత చొప్పర అనిల్ కుమార్, విజయవాడ పాపులర్ కంపెనీ యాజమాన్యం సహకారంతో శుక్రవారం హాస్టల్ బాలురకు షూస్ అందజేయడం జరిగిందన్నారు . ఈ సందర్భంగా హాస్టల్ యాజమాన్యం హాస్టల్ బాలురు చొప్పర అనిల్ గారికి మైత్రీ ఫౌండేషన్ కు కృతజ్ఞతలు తెలిపారు.

# విద్యార్థులతో గగనయాన్ ప్రాజెక్ట్ హెడ్ ఆన్‌లైన్ సమావేశం



**విజయవాడ పశ్చిమ, ఆగస్టు 23, (ఆంధ్రపత్రిక):** జాతీయ అంతరిక్ష దినోత్సవం సందర్భంగా ఇస్రో సీనియర్ సైంటిస్ట్, గగన్ యాన్ ప్రాజెక్ట్ మేనేజ్మెంట్ హెడ్ డాక్టర్ మూర్తి రేమిళ్ళ బెంగుళూరు నుండి శుక్రవారం విద్యాధరపురంలోని దళవాయి సుబ్బరామయ్య నగర పాలక సంస్థ ఉన్నత పాఠశాల విద్యార్థులు, ఉపాధ్యాయులతో ఆన్ లైన్ లో సంభాషించారు. అంతరిక్ష విజ్ఞానం, ఇస్రో, మన దేశం సాధించిన విజయాలు, భవిష్యత్తులో చేపట్టే ప్రాజెక్ట్స్, లక్ష్యాలు అన్ని విషయాల గురించి వివరించారు. చంద్రయాన్ విజయం వెనుక జరిగిన కృషిలో ఎంతో మంది, ఎన్నో విభాగాల సిబ్బంది, శాస్త్రవేత్తలు వున్నారని, అందరి సమిష్టి కృషి వలన మాత్రమే సాధ్యం అయిందని అన్నారు. అయినా ఒకోసారి ఎన్ని జాగ్రత్తలు తీసుకున్నా సాంకేతికంగా అనివార్య పరిస్థితుల్లో విఫలం కావచ్చు కానీ ఆ విఫలం కారణాలను గుర్తించి విజయం వైపు పయనించాలని. ఈ విషయం విద్యార్థులు కూడా స్ఫూర్తిగా తీసుకోవాలని సూచించారు.

ఉన్నత పాఠశాల విద్యార్థులు ఒక పది సంవత్సరాలు కేవలం చదువు మీద దృష్టి పెట్టి చదివితే భవిష్యత్తు అంతా మీదేనని అన్నారు. గంటన్నరకు పైగా కొనసాగిన ఈ కార్యక్రమంలో విద్యార్థులు అడిగిన పలు సందేహాలకు సమాధానాలు ఇచ్చారు. ఈ.కార్యక్రమంలో ఉపాధ్యాయ సిబ్బంది ప్రసాద్, జ్యోతిర్మయి, శివ పార్వతి, నాగరాజు భాను ప్రకాష్ తదితరులు పాల్గొన్నారు.

## ఆహార విజ్ఞాన శాస్త్ర సాంకేతిక కళాశాల

## అసోసియేట్ డీన్‌గా సర్దార్ బేగ్



**బాపట్ల ,ఆగస్టు 23 (ఆంధ్రపత్రిక):** ఆచార్య ఎన్జీ రంగా విశ్వవిద్యాలయం, డాక్టర్ ఎన్టీఆర్ ఆహార విజ్ఞాన శాస్త్ర సాంకేతిక కళాశాలకు డాక్టర్ ఎం సర్దార్ బేగ్ అసోసియేట్ డీన్ గా శుక్రవారం బాధ్యతలు చేపట్టారు. డాక్టర్ ఎం సర్దార్ బేగ్ ఇదే కళాశాలలో ఇంతకు ముందు అసిస్టెంట్ ప్రొఫెసర్ గా బాధ్యతలు నిర్వహించారు. పులివెందుల ఆహార విజ్ఞాన శాస్త్ర సాంకేతిక కళాశాల లో అసోసియేట్ ప్రొఫెసర్, తర్వాత అసోసియేట్ డీన్ గా విజయవంతంగా విధులు నిర్వహించి శుక్రవారం బదిలీపై బాపట్ల ఆహార విజ్ఞాన శాస్త్ర సాంకేతిక కళాశాలలో అసోసియేట్ డీన్ గా బాధ్యత చేపట్టడం జరిగింది. ఈ సందర్భంగా బోధనేతర సిబ్బంది పూల గుచ్ఛంతో హృదయపూర్వకంగా ఆహ్వానం పలకడం జరిగిం ది. అదే విధంగా సర్దార్ బేగ్ అధ్యాపకులను ఉద్దేశించి మాట్లా డుతూ ఈ కళాశాలకు అసోసియేట్ డీన్ గా రావడం చాలా సంతో షాన్ని కలిగించిందన్నారు. ఉపాధ్యాయుల బృందం సమన్వయంతో కళాశాల అభివృద్ధికి సమిష్టిగా కృషిద్దామని పిలుపునిచ్చారు. అదేవిధంగా ఈ అవకాశం కల్పించినందుకు యూనివర్సిటీ అధికారులకు కృతజ్ఞతలు తెలియజేశారు.

# ఏల్చూరిలో ఉపాధి హామీ గ్రామసభ

**సంతమాగులూరు, ఆగస్టు 23 (ఆంధ్రపత్రిక):** ప్రభుత్వ ఆదేశాల మేరకు మండలంలోని ఏల్చూరు గ్రామంలో ఉపాధి హామీ గ్రామసభను శుక్రవారం ఉపాధి హామీ అధికారులు నిర్వహించారు. ఈ సందర్భంగా గ్రామంలోని ప్రతి ఒక్కరూ ఉపాధి హామీలో పనులను సద్వినియోగం చేసుకోవాలని కోరారు. జాబ్ కార్డ్ లేని వారు దరఖాస్తు చేసుకోవాలని, కార్డులో పేరు లేని వారు నమోదు చేసుకోవచ్చని అన్నారు.ప్రతి పంచాయతీలో ఉపాధి పనుల ఆమోదం కోసం గ్రామసభలను ఉప ముఖ్యమంత్రి,పంచాయతీ రాజ్ శాఖ మంత్రి పవన్ కళ్యాణ్ ఈ గ్రామ సభలను అత్యంత ప్రతిష్టాత్మకంగా నిర్వహిస్తునందున అన్ని అంశాలపై చర్చించారు. ఈ కార్యక్రమానికి పంచాయతీ సెక్రటరీ,గ్రామ ప్రజలు హాజరయ్యారు.

# కోల్‌కతా డాక్టర్ హత్యాచారంపై నిరసన ప్రదర్శన




**విజయవాడ పశ్చిమ, ఆగస్టు 23, (ఆంధ్రపత్రిక):** కోల్‌కతాలో మహిళా డాక్టర్ పై అత్యాచారం హత్యను ఖండిస్తూ అఖిల భారత ప్రజాతంత్ర మహిళా సంఘం ఆధ్వర్యంలో విద్యార్థిని విద్యార్థులతో ప్రదర్శన ఖాదర్ సెంటర్ నుండి పంజాబ్ సెంటర్ వరకు నిర్వహించడం జరిగింది. ఈ సందర్భంగా పెద్ద ఎత్తున మహిళలకు రక్షణ కల్పించాలని, బాలికలకు రక్షణ కల్పించాలని , మాదక ద్రవ్యాలు, మత్తు పదార్థాలు, గంజాయి అరికట్టాలని నినాదాలు చేసారు. మహిళల రక్షణకై కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలు రక్షణ చర్యలను పటిష్టంగా అమలు చేయాలని, అశ్లీల సాహిత్యం యూట్యూబ్ ,సోషల్ మీడియాలో నిషేధించాలని డిమాండ్‌చేసారు. ప్రపంచవ్యాప్త మానవులందరూ తీవ్రంగా ఖండిస్తున్న ఈ అంశంపై ప్రధానమంత్రి ,ముఖ్యమంత్రి నోరు మెదపకోవడం అన్యాయం అన్నారు. ఈ కార్యక్రమంలో ఐద్వా జిల్లా కార్యదర్శి కె.శ్రీదేవి, 50వడివిజన్ కార్పొరేటర్ బోయి సత్యబాబు, ఐద్వానగర కార్యదర్శి జి. ఆదిలక్ష్మి ,కె.వి టాలెంట్ స్కూల్ ప్రధానోపాధ్యాయులు ఎస్ కే ఖాదర్ భాషా తదితరులు పాల్గొన్నారు.

# కొండలమ్మ అమ్మవారి దేవస్థానంలో

# వైభవంగా వరలక్ష్మీ వ్రతాలు..!





**వేమవరం (గుడ్లవల్లేరు మండలం )ఆగస్టు 23 (ఆంధ్రపత్రిక):** గుడ్లవల్లేరు మండలం వేమవరం గ్రామంలో వేంచేసి ఉన్న కొండలమ్మ అమ్మవారి దేవస్థానంలో మహిళలు శుక్రవారం భక్తిశ్రద్ధలతో వైభవోపేతంగా వరలక్ష్మీ వ్రతాన్ని నిర్వహించారు. టికెట్ల ద్వారా 164 మంది, ఉచితంగా 150 మంది మహిళలు వరలక్ష్మీ వ్రతాన్ని అత్యంత భక్తిశ్రద్ధలతో నిర్వహించారు. మహిళలకు కావలసిన ఏర్పాట్లను ఆలయ ఈవో కానూరి సురేష్ బాబు దగ్గరుండి పర్యవేక్షించారు. ఆలయ సిబ్బంది భక్తులకు ఏ విధమైన అసౌకర్యం కలగకుండా పూజా సామాగ్రి అందించడం జరిగింది. వరలక్ష్మీ వ్రత అనంతరం దేవస్థానంలో భక్తులకు అన్నప్రసాద వితరణ నిర్వహించారు.

ఈ కార్యక్రమంలో ఎయిర్పోర్ట్ అథారిటీ డెవలప్మెంట్ కమిటీ మెంబరు కామేపల్లి తులసి బాబు, గుడ్లవల్లేరు మండల టిడిపి,జనసేన, బిజెపి, నాయకులు పాల్గొన్నారు.

## మహాత్మా గాంధీ ఉపాధి హామీ పథకం

# గ్రామాల అభివృద్ధే ప్రధాన లక్ష్యం

### కృష్ణా జిల్లా కలెక్టర్ డీకే బాలాజీ





**బంటుమిల్లి ,ఆగస్టు 23 (ఆంధ్రపత్రిక):** మహాత్మా గాంధీ గ్రామీణ ఉపాధి హామీ పథకం దేశవ్యాప్తంగా ప్రత్యేక చట్టం ద్వారా అమలవుతున్న పథకమని, గ్రామాల అభివృద్ధి ప్రధాన లక్ష్యమని జిల్లా కలెక్టర్ డీకే బాలాజీ అన్నారు. బంటుమిల్లి గ్రామపంచాయతీ కార్యాలయం వద్ద శుక్రవారం ఉపాధి హామీ పథకం కింద గ్రామ సభ నిర్వహించారు. జిల్లా కలెక్టర్ గ్రామసభలో ముఖ్యఅతిథిగా పాల్గొన్నారు. ఉపాధి హామీ పథకం కింద బంటుమిల్లిలో చేపట్టవలసిన పనుల జాబితా గ్రామసభలో ఏపీడి శర్మ చదివి వినిపించారు. బంటుమిల్లి లో 23 సీసీ డ్రైన్లు, 6 సిసి రోడ్లు ప్రతిపాదించగా గ్రామసభ ఆమోదించింది. గ్రామసభ ఆమోదించిన పనులన్నీ చేపట్టడం జరుగుతుందని, కొత్తగా ఏవైనా పనులు ప్రతిపాదిస్తే వాటిని తదుపరి గ్రామసభలో ఆమోదించి చేపట్టడం జరుగుతుందని కలెక్టర్ అన్నారు.

జిల్లా కలెక్టర్ ఉపాధి హామీ పథకం లక్ష్యాలు గ్రామసభలో వివరిస్తూ, గ్రామాల్లో పనులు కోరేవారు దరఖాస్తు చేసిన 15 రోజుల్లో పని కల్పించడం ప్రభుత్వ బాధ్యత అన్నారు. ఈ పథకం కింద ప్రతి కుటుంబానికి కనీసం 100 రోజులు పని కల్పించాలని లక్ష్యం అన్నారు.ప్రతి ఇంటికి విద్యుత్ కనెక్షన్, తాగునీటి కొళాయి, టాయిలెట్ సౌకర్యం, ఎల్పిజి గ్యాస్ సౌకర్యం కల్పించడం ప్రభుత్వ లక్ష్యం అన్నారు. ప్రతి గ్రామంలో తాగునీటి సరఫరా, డ్రైనేజీ, వీధి దీపాల ఏర్పాటు, సాలిడ్ వేస్ట్ మేనేజ్మెంట్ , వాటర్ కన్జర్వేషన్ సదుపాయాలు కల్పించడం, గ్రామాలకు లింక్ రోడ్లు, గ్రామంలో అంతర్గత సిసి రోడ్లు నిర్మించడం ప్రధాన లక్ష్యం అన్నారు. ఉపాధి హామీ పనులు సోషల్ ఆడిట్ చేయడం జరుగుతుందన్నారు.పెడన శాసనసభ్యులు కాగిత కృష్ణ ప్రసాద్ మాట్లాడుతూ బంటుమిల్లిలో ఉపాధి హామీ కింద పనులు చేపట్టుటకు 23 కోట్ల రూపాయలు కేటాయించడం జరిగిందన్నారు. 3.80 కోట్లతో అంతర్గత రహదారులు, పాఠశాల ప్రహరీలు, మండలంలో 64 లక్షలతో డ్రైన్లు అభివృద్ధి పనులు వీటిల్లో ఉన్నాయని, బంటుమిల్లిలో ప్రధానంగా తాగునీటి సమస్య, డ్రైనేజీ సమస్య ఉందన్నారు. వీటి పరిష్కారానికి కృషి చేస్తామన్నారు.అనంతరం జిల్లా కలెక్టర్ ఎమ్మెల్యేతో కలసి పంచాయితీ కార్యాలయం వద్ద డ్రైనేజీ పరిశీలించారు. పంచాయతీరాజ్ అధికారులతో మాట్లాడి బంటుమిల్లిలో డ్రైనేజీ వ్యవస్థ శాశ్వత పరిష్కారానికి చేపట్టవలసిన చర్యలు గురించి ఆరా తీశారు. డ్రైనేజీలలో పూడిక ప్రధాన సమస్యగా అధికారులు వివరించారు.టంగుటూరి ప్రకాశం పంతులు జయంతి సందర్భంగా నివాళులర్పించిన కలెక్టర్, ఎమ్మెల్యే.తొలుత కలెక్టర్, ఎంఎల్ఏ, టంగుటూరి ప్రకాశం పంతులు జయంతి సందర్భంగా ప్రకాశం పంతులు చిత్రపటానికి పూలమాలలు వేసి ఘనంగా నివాళులర్పించారు.ఈ గ్రామసభలో బంటుమిల్లి సర్పంచ్ సుజ్ఞానం కృష్ణవేణి, ఎంపీడీవో రామకృష్ణ శర్మ , తాసిల్దారు భరత్ రెడ్డి, బొర్రాకాశి, అంగర రంగనాథ్, ర్యాలీ సత్యనారాయణ, వివిధ శాఖల మండల అధికారులు తెలుగుదేశం జనసేన బిజెపి కూటమి కార్యకర్తలు మరియు గ్రామ ప్రజలు పాల్గొన్నారు.

# ఉపాధి హామీ పథకం పట్ల అవగాహన కలిగి ఉండాలి

### పేదలు ఈ పథకాన్ని సద్వినియోగం చేసుకోవాలి: కృష్ణాజిల్లా కలెక్టర్ డీకే బాలాజీ





**చల్లపల్లి,ఆగస్టు 23 (ఆంధ్రపత్రిక):** ఉపాధి హామీ పథకం పట్ల అవగాహన కల్పించి, పేదలు సద్వినియోగం చేసుకుని, వారి జీవన ప్రమాణాలు పెంపొందించేందుకు గ్రామ సభలు ఏర్పాటు చేసినట్లు జిల్లా కలెక్టర్ డీకే బాలాజీ అన్నారు. చల్లపల్లి గ్రామ పంచాయతీ కార్యాలయం వద్ద శుక్రవారం ఉపాధి హామీ గ్రామసభ నిర్వహించారు. జిల్లా కలెక్టర్ గ్రామసభలో ముఖ్యఅతిథిగా పాల్గొన్నారు. ఉపాధి హామీ కింద చేపట్టవలసిన పనుల జాబితా గ్రామసభలో చదివి వినిపించి ఆమోదించారు. జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ ఉపాధి హామీ పథకం పేదలకు పని హక్కు కల్పించే విశిష్టమైన పథకమని, ప్రతి కుటుంబానికి 100 రోజులు పని కల్పించడం ప్రభుత్వ బాధ్యత కాగా, కల్పించిన పనులు చేయడం లబ్ధిదారుల హక్కు అన్నారు. పనులు కోరిన వారికి 15 రోజుల్లో పనులు కల్పించడంతోపాటు లబ్ధిదారుల ప్రదేశంలోనే పనులు కల్పిస్తారని, ఒకవేళ 5 కిలోమీటర్లకు పైగా దూరంలో పనులు కల్పిస్తే 10% అదనపు వేతనం పొందే హక్కు లబ్ధిదారుకు ఉంటుందన్నారు. గ్రామాల్లో స్థిరాస్తులు సృష్టి, రాబోయే తరాలకు కూడా వనరుల పెంపు, చేసిన పనులు క్షేత్రస్థాయిలో పరిశీలన జరిపి సోషల్ ఆడిట్ నిర్వహించడం అవకతవకలు నిరోధించడం ఈ పథకంలో ముఖ్యాంశాలని కలెక్టర్ వివరించారు.చల్లపల్లిలో సింగిల్ యూస్ ప్లాస్టిక్ నిషేధ చర్యలు తీసుకోండి.చల్లపల్లిలో డ్రైనేజీల్లో ప్లాస్టిక్ వేస్ట్ సమస్య ఎక్కువగా ఉందని సర్పంచ్ కృష్ణకుమారి కలెక్టర్ దృష్టికి తీసుకురాగా, సింగిల్ యూజ్ ప్లాస్టిక్ నిషేధించాలని, దీని అమలుకు చర్యలు తీసుకోవాలని కలెక్టర్ సూచించారు.అవనిగడ్డ శాసనసభ్యులు మండలి బుద్ధ ప్రసాద్ మాట్లాడుతూ గ్రామాల్లో రోడ్లు డ్రైనేజీలు వంటి మౌలిక సదుపాయాల అభివృద్ధి పనులు చేపట్టేందుకు ఉపాధి హామీ మహోన్నత పథకం అన్నారు. గత ఐదేళ్లుగా సర్పంచ్లకు నిధులు లేవని, అయితే కూటమి ప్రభుత్వం అధికారాలు, నిధులు ఇవ్వాలని నిర్ణయించిందన్నారు. రాజకీయాలకతీతంగా గ్రామాలను అభివృద్ధి చేసుకోవడానికి సర్పంచులు కలసి రావాలని సూచించారు. చల్లపల్లి ప్రభుత్వాసుపత్రిలో అన్ని రకాల వైద్య పరీక్షలు పరికరాలు ఉన్నాయని పేదలు సద్వినియోగం చేసుకోవాలని అన్నారు. దీనిని 50 పడకల ఆసుపత్రిగా అభివృద్ధి చేయాలనే ఆలోచన ఉందన్నారు. అవనిగడ్డ నియోజకవర్గం 6 మండలాలు కలిగి ఉన్నందున ఎక్కువ నిధులు మంజూరు చేయాలని కలెక్టర్ ను కోరారు.స్వచ్ఛ సుందర చల్లపల్లి స్వచ్ఛ సైనికులను కలెక్టర్, ఎమ్మెల్యే అభినందించారు.

**చల్లపల్లి ప్రభుత్వ ఆసుపత్రి సందర్శించిన కలెక్టర్, ఎమ్మెల్యే:**

అనంతరం జిల్లా కలెక్టర్ డీకే బాలాజీ, అవనిగడ్డ శాసనసభ్యులు మండలి బుద్ధ ప్రసాద్ తో కలిసి చల్లపల్లి సి హెచ్ సి సందర్శించి రోగులను పరామర్శించారు. ఆసుపత్రిలో రోగులకు అందిస్తున్న వైద్య సేవలు గురించి ఆరా తీశారు. ఆసుపత్రిలో ఈసీజీ/అల్ట్రా సౌండ్ విభాగం, డెంటల్, ల్యాబ్/రక్త పరీక్షల విభాగం, బ్లడ్ స్టోరేజ్ యూనిట్ తదితర వైద్య విభాగాలు పరిశీలించారు అందుబాటులో ఉన్న పరికరాల గురించి అరా తీశారు. ఆసుపత్రిలో గైనకాలజిస్ట్ పోస్టు ఖాళీగా ఉందని తెలుసుకుని, భర్తీ చేయుటకు సంబంధిత వైద్య ఉన్నతాధికారులతో కలెక్టర్ ఫోన్లో మాట్లాడారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ ఆస్పత్రి పరిశుభ్రంగా బాగానే ఉందని, రోగులకు చికిత్స బాగానే అందుతోందని రోగులు చెప్పారని, అయితే రిఫరల్ కేసెస్ గురించి పరిశీలిస్తామన్నారు. డి సి హెచ్ ఎస్ డాక్టర్ పి శ్రావణ్ కుమార్, ఆసుపత్రి ఇన్చార్జి సూపరిన్టెంట్ శ్రీరంగ శ్రీనివాస్ కలెక్టర్ తో ఉన్నారు.గ్రామ సభలో మాజీ పార్లమెంట్ సభ్యులు కొనకళ్ల నారాయణరావు, డ్వామా పిడి జీవి సూర్యనారాయణ, ఎంపీపీ కోట విజయ రాధిక, ఎంపీడీవో సిహెచ్ చినరాట్నాలు, తాసిల్దారు వనజాక్షి తదితరులు పాల్గొన్నారు.

## ముస్లింల సంక్షేమానికి అన్ని విధాలా

# అండగా నిలుస్తాము

### బోర్వంచ గ్రామంలో మసీదు ప్రారంభోత్సవ కార్యక్రమంలో పాల్గొన్న మంత్రి కొలుసు పార్థసారథి





**నూజివీడు,ఆగస్టు 23(ఆంధ్రపత్రిక):** సంక్షేమానికి రాష్ట్ర ప్రభుత్వం కట్టుబడివుందని రాష్ట్ర గృహనిర్మాణ, సమాచార పౌర సంబంధాల శాఖ మంత్రి కొలుసు పార్థసారధి స్పష్టం చేశారు. శుక్రవారం నూజివీడు మండలం బోర్వంచ గ్రామంలో మసీదు ప్రారంభోత్సవ కార్యక్రమంలో రాష్ట్ర మంత్రి పార్థసారధి ముఖ్య అతిధిగా పాల్గొన్నారు. అనంతరం ఆయన మాట్లాడుతూ ముస్లింల సంక్షేమానికి అన్ని విధాలా అండగా నిలుస్తామని చెప్పారు. మసీదులోవున్న స్కూలు పిల్లలకు ప్రతి సంవత్సరం వారి విద్యాబోధనలకు అవసరమైన టెస్టు బుక్కులు తమ ఆర్థిక వనరులతో అందజేస్తానని తెలిపారు. నూజివీడులో త్వరలో ముస్లింల కు షాధీఖానా నిర్మాణానికి చర్యలు తీసుకుంటున్నట్లు తెలిపారు. కార్యక్రమంలో పాల్గొన్న పలువురు ముస్లిం పెద్దలు మాట్లాడుతూ స్వర్గీయ మాజీముఖ్యమంత్రి ఎన్ టిఆర్ హయాం నుండి ముస్లిం సంక్షేమానికి ప్రాధాన్యతను ఇవ్వడం జరుగుతుందన్నారు. అదే విధంగా ప్రస్తుతం ప్రభుత్వం కూడా ముస్లిం సంక్షేమానికి ఎంతో తోడ్పాటునిస్తుందన్నారు. అనాధపిల్లల కోసం నిర్వహిస్తున్న పాఠశాలకు నిధులు కేటాయించాలని కోరారు. మక్కాకు వెళ్లేందుకు హాజ్ యాత్రకు ప్రభుత్వ పరంగా లక్ష రూపాయలు అందిస్తామని ప్రభుత్వం నిర్ణయం తీసుకోవడం హర్షదాయకమన్నారు. కార్యక్రమంలో స్థానిక జనసేన నాయకులు బర్మా ఫణిబాబు, దారుల్ ఉలూమ్ మొహమ్మదీయ ఎడ్యుకేషనల్ చారిటబుల్ ట్రస్ట్ సభ్యులు మరియు రియాజ్ ఖాద్రి, పాషాఖాద్రి, ఎస్ కె మున్షీ, రిజ్వాన్, అబ్దుల్ మన్నాన్(రియాజ్), ఎంఎ వజీర్, తదితరులు పాల్గొన్నారు.

# రాష్ట్రంలో కూటమి పాలనతో

# గ్రామీణాభివృద్ధికి నేడు చిగురులు

### తెలుగుదేశం పార్టీ గుంటూరు నగర అధ్యక్షులు డేగల ప్రభాకర్



**గుంటూరు,ఆగస్టు 23 (ఆంధ్రపత్రిక):** ముఖ్యమంత్రి చంద్రబాబు గ్రామీణ స్వరాజ్యానికి పెద్ద పీట వేశారని తెలుగుదేశం పార్టీ గుంటూరు నగర అధ్యక్షులు డేగల ప్రభాకర్ అన్నారు. అర్బన్ పార్టీ కార్యాలయంలో శుక్రవారం అయన విలేకర్లతో మాట్లాడారు జీవం కోల్పోయిన పంచాయతీ వ్యవస్థకు చంద్రబాబు ఊపిరి ఊది బ్రతికిస్తున్నారు. జగన్మోహన్ రెడ్డి ఐదేళ్లపాటు చీకట్లో మగ్గిన గ్రామాలు నేడు వెలుగులతో నిండబోతున్నాయన్నారు.జగన్ రెడ్డి పాలనలో పంచాయతీల్లో బ్లీచింగ్ చల్లే పరిస్థితులు లేని దశ నుండి గ్రామాలు నూతన హంగులు సంతరించుకునే పరిస్థితి చంద్రబాబు పాలనలో వచ్చిందన్నారు. జగన్మోహన్ రెడ్డి గత ఐదేళ్లలో పంచాయతీలకు చెందాల్సిన రూ.13వేల కోట్లు తన సొంత ఖాతాకు మళ్లించుకుని గ్రామాలకు ద్రోహం చేశాడని ఆరోపించారు.2014-19 మధ్య కాలంలో చంద్రబాబు గ్రామీణ ప్రాంతాల్లో 25వేల కిలోమీటర్ల సీసీ రోడ్లను నిర్మించారని గుర్తు చేశారు. జగన్మోహన్ రెడ్డి తన ఐదేళ్ల పాలనలో గ్రామీణ ప్రాంతాల్లోని ప్రజలకు నరకప్రాయమైన గుంతల రాజ్యాన్ని పరిచయం చేశాడని మండిపడ్డారు. చంద్రబాబు ముఖ్యమంత్రిగా బాధ్యతలు చేపట్టిన రెండు నెలల్లోనే గ్రామీణాభివృద్ధి కోసం 15వ ఆర్థిక సంఘం నుండి వచ్చిన రూ.990కోట్లు మరియు జల్ జీవన్ మిషన్ పథకం కింద రాష్ట్ర వాటాగా రూ.500కోట్లు మొత్తం రూ.1,490 కోట్లను గ్రామ పంచాయతీల ఖాతాలకు జమ చేశారన్నారు. గ్రామీణ స్వరాజ్యాన్ని తెచ్చానని బీరాలు పలికే జగన్మోహన్ రెడ్డి గ్రామ పంచాయతీల ఖాతాల నుండి దోచుకున్న నిధులపై గ్రామీణ ప్రజలకు క్షమాపణలు చెప్పాల్సిన అవసరం ఉందన్నారు. పంచాయతీల్లో రోడ్లు ఊడ్చేందుకు చీపుర్లు కూడా లేక సర్పంచులు అప్పులు చేసి పంచాయతీలను నిర్వహించే పరిస్థితిని జగన్మోహన్ రెడ్డి తెచ్చాడు. అనేక మంది సర్పంచులు అప్పుల బాధ తాళలేక ఆత్మహత్యలు చేసుకున్నారు. టీడీపీ, జనసేన, బీజేపీ ల కూటమి ప్రభుత్వ సారథ్యంలో రాష్ట్రం అభివృద్ధి వైపుగా వడివడిగా అడుగులు వేయడం గ్రామ సభల ద్వారా ప్రారంభంమైందన్నారు.

# సెప్టెంబర్ 1, 2, 3 తేదీలలో విశాఖపట్నంలో జరుగే ఏఐటీయూసీ జనరల్ కౌన్సిల్ సమావేశాలను విజయవంతం చేయండి

### ఏఐటియుసి స్టేట్ వర్కింగ్ ప్రెసిడెంట్ చలసాని వెంకట రామారావు





**నూజివీడు, ఆగస్టు 23, (ఆంధ్రపత్రిక ):**స్థానిక నూజివీడు అమర భవన్లో ఏఐటీయూసీ జాతీయ జనరల్ కౌన్సిల్ సమావేశాలను విజయవంతం కోరుతూ పోస్టర్స్ ఆవిష్కరించడం జరిగింది, ఈ కార్యక్రమాన్ని ఉద్దేశించి చాలసాని వెంకట రామారావు గారు మాట్లాడుతూ విశాఖ ఉక్కు ప్రైవేటీకరణ వెంటనే ఆపాలని,

వేతనం మీద ఆధారపడ్డ ఉద్యోగులకు ఆదాయ పన్ను సిలింగ్ పరిధిని రెట్టింపు చేయాలని, సామాజిక భద్రతకి 9000 పెన్షన్ ఉండాలి, ఉద్యోగులకు పాత పెన్షన్ విధానాన్ని అమలు చేయాలి, 8 వ పే కమిషన్ వెంటనే ఏర్పాటు చేయాలి, లేబర్ కోడ్లను రద్దుచేసి, పాత కార్మిక చట్టాలను అమలు చేయాలి, స్కీం వర్కర్ల జీతాలు ప్రస్తుతం ఉన్న ధరలకు అనుగుణంగా పెంచాలి, ఈపీఎఫ్ ,ఈఎస్ఐ అమలు చేయాలి,రైతులకు కనీస మద్దతు ధర కల్పించాలి, బ్యాంకులు, భీమ ఇన్సూరెన్స్ ప్రైవేటీకరణను ఆపాలి, ఈ కార్యక్రమంలో ఏఐటీయూసీ నియోజకవర్గ అధ్యక్షులు అక్కినేని రాజా, ఏఐటియుసి నియోజకవర్గ ప్రధాన కార్యదర్శి చాట్ల పుల్లారావు, సివిల్ సప్లై యూనియన్ జిల్లా కార్యదర్శి రాంబాబు, హెచ్.పీ గ్యాస్ యూనియన్ నాయకులు భి.వెంకటేశ్వరరావు , ఏపీ అంగనవాడి ఏలూరు జిల్లా అధ్యక్షులు ఆర్ క్రిస్టియనమ్మ, కోర మండల్ పెయింట్స్ హమాలీ యూనియన్ నాయకులు బాలాజీ, ఇస్సాకు, బలరాం, ఒగ్గు. ముఖర్జీపాల్గొన్నారు,

# ఘనంగా ఆంధ్ర కేసరి టంగుటూరి జయంతి వేడుకలు



**నూజివీడు,ఆగస్టు23 (ఆంధ్రపత్రిక):** ఆంధ్ర రాష్ట్ర తొలి ముఖ్య మంత్రి ఆంధ్రకేసరి టంగుటూరి ప్రకాశం పంతులు జయ ంతిని పురస్కరించుకొని శుక్రవారం ఉదయం నూజివీడు సబ్ కలెక్టర్ కార్యాలయంలో ప్రకా శం పంతులు చిత్రపటానికి నూజివీడు రెవిన్యూ డివిజ నల్ అధికారి వై. భవానీ శంకరి పూల మాల వేసి ఘనంగా నివాళులు అర్పిం చారు. అనంతరం ఆర్డివో వై. భవానీ శంకరి మాట్లాడుతూ మహా త్ముల జీవితాలను నేటి యు వత ఆదర్శ ంగా తీసుకొని వారి బాటలో నడవాలని ఆర్డిఓ కోరారు. ఆంధ్ర రాష్ట్ర అవతరణకు ఆయన చేసిన సేవలను కొనియాడారు. ఈ కార్యక్రమంలో కార్యాలయ పరిపాలనాధికారి దుర్గాప్రసాద్, కార్యాలయ సిబ్బంది పాల్గొన్నారు.

# చంద్రయాన్ 3 మిషన్‌ని ప్రేరణగా తీసుకోవాలి





**నూజివీడు ఆగష్టు 23, (ఆంధ్రపత్రిక ):** ఈ సి ఈ డిపార్ట్‌మెంట్ యొక్క "స్పేస్ అండ్ శాటిలైట్ సిస్టమ్స్ క్లబ్" మరియు మెకానికల్ విభాగానికి చెందిన "ఆర్జీయూకేటీ ఏరోడైనమిక్ క్లబ్" ఆర్ ఏ డి సి 2024 ఆగస్టు 23న జాతీయ అంతరిక్ష దినోత్సవ వేడుకల ను నిర్వహించాయి. ఈ కార్యక్రమం ఆగస్టు 23, 2023న చంద్రుని ఉపరిత లంపై విక్రమ్ ల్యాండర్ సురక్షితమైన మరియు మృదువైన ల్యాండింగ్‌ను సాధించి విజయవంతమైన చంద్రయా న్-3 మిషన్ నుండి ఈ కార్యక్రమం ప్రేరణ పొందింది.ఈ మిషన్ చంద్రునిపై అడుగుపెట్టిన నాల్గవ దేశంగా భారతదేశాన్ని నిలబెట్టింది మరియు దక్షిణ ధ్రువ ప్రాంతానికి సమీపంలో అలా చేసిన మొదటి దేశంగా నిలిచింది. ఈ కార్యక్రమంలో ప్రతి విద్యార్థి పాల్గొని వారి యొక్క సృజనాత్మకత, సాంకేతిక నైపుణ్యాలు మరియు అంతరిక్ష పరిజ్ఞానాన్ని సవాలు చేయడానికి రూపొందించబడింది.

ఈవెంట్ వివరాలు: లూనార్ పాత్‌ఫైండర్ ఛాలెంజ్, స్పిన్ లాంచ్ షోడౌన్. ఇండియన్ స్పేస్ స్పెక్ట్రమ్ (పోస్టర్ ప్రెజెం టేషన్). స్పేస్ బైట్స్ (క్విజ్).స్పేస్ ఆర్టిస్ట్రీ (డ్రాయింగ్ కాంపిటీషన్), రాకెట్ సిస్టమ్ యొక్క ప్రోటోటైప్ ప్రదర్శన. నిర్వహించిన అన్ని కార్యక్ర మాల్లో విద్యార్థులు చురుకుగా పాల్గొన్నారు.ఈ కార్యక్రమంలో పాల్గొన్న విద్యార్థులందరినీ అడ్మినిస్ట్రేటివ్ అధికారి డాక్టర్ బి.లక్ష్మణరావు, డీన్ అకడమిక్స్ ఎన్.రత్నాకర్, ఇసిఇ హెచ్ఓడి పి.శ్యామ్, మెకానికల్ హెచ్ఓడి శ్రీమతి యు.పావని, మరియు జి. భరత్, ప్రోగ్రాం కన్వీనర్ సందర్శి ంచి అభినందించారు.

# పేదల అధీనంలోని అడవి భూములకు పట్టాలు ఇవ్వాలి



**నూజివీడు,ఆగస్టు 23, (ఆంధ్రపత్రిక ):** గాంధీ జాతీయ ఉపాధి హామీ పథకం అమలులో భాగంగా శుక్రవారం ఏలూరు జిల్లా ముసునూరు మండలం రమణక్కపేట గ్రామంలో జరిగిన గ్రామ సభకు విచ్చేసిన గృహ నిర్మాణ శాఖ మంత్రి కొలుసు పార్థసారధి కి సిపిఐ ఎమ్ ఎల్ లిబరేషన్ అఖిలభారత వ్యవసాయ గ్రామీణ కార్మిక సంఘం ఆధ్వర్యంలో రవణక్కపేట ఫారెస్ట్ భూములకు సంబంధించి జాయింట్ కలెక్టర్,సబ్ కలెక్టర్, రెవెన్యూ, డి ఆర్వో ,ఫారెస్ట్, గ్రామస్తులో ఉన్న రైతులతో ముఖాముఖి సమావేశం ఏర్పాటు చేసి రెవెన్యూ రికార్డులలో ఉన్న 420 ఎకరాలకు ఫారెస్ట్ గా ఉన్న భూములకు క్లాసిఫికేషన్ మార్చి పట్టాలు మంజూరు చేయించవలసినదిగా కోరడమైనది. అలాగే సర్వే నంబర్ 385/7 లో ఎన్ఎస్పి వారు రహదారిని తవ్వుకొని వదిలివేయడం జరిగి ంది. కాలువపై వంతెన నిర్మాణం చేపట్టలేదని దానివల్ల 500 ఎకరాలకు గాను 250 మంది రైతులు పశువులు మేకలు, గొర్రెలు, ట్రాక్టర్లు ఎడ్ల పనులు వ్యవసాయ భూములకు వెళ్లలేక తీవ్ర ఇబ్బందులకు గురవుతున్నావని, మహాత్మా గాంధీ జాతీ య ఉపాధి హామీ పథకం నిధులతో నిర్మాణం చేపట్టి ఉపయోగ మునకు తేవాల్సి నదిగా అర్జీలు ఇవ్వడం జరిగింది.

స్పందించిన మంత్రిగారు వెంటనే సంబంధిత అంశాలపై చర్యలు చేపట్టి రైతులకు ప్రజలకు పట్టాల మంజూరు చేసి, వంతెన నిర్మాణం చేపట్టాలని సంబంధిత అధికారులకు ఆదేశాలు జారీ చేయడం అయింది.ఈ కార్యక్రమంలో సిపిఐ ఎంఎల్ లిబరే షన్ మండల కార్యదర్శి వేములబక్కయ్య, అఖిల భారత వ్యవసాయ గ్రామీణ కార్మిక సంఘం అధ్యక్,కార్యదర్శులు ఆమదాల చిన్నబాబు, వేముల చంటి,ఆముదాల సురేష, పల్లి పాము భవాని, తోట సుబ్బారావు, ఉప్పే శ్రీనివాసరావు, బెజవాడ కొండలరావు, జవ్వా జి కొండలరావు, జుంజునూరి లక్ష్మీనారాయణ, రంగు రాంబాబు, నంద్రు సువర్ణ, ఆముదాల సీతారామయ్య పాల్గొన్నారు.

# అన్ని గ్రామాల్లో ఫ్రైడే డ్రైడే



**ఎ. కొండూరు ఆగస్టు 23 ( ఆంధ్ర పత్రిక):** ఎ. కొండూరు మండ లం లోని అన్ని గ్రామాల్లో శుక్రవారం ఫ్రైడే డ్రైడే కార్యక్రమాన్ని నిర్వహించినట్లు ఎ.కొండూరు ప్రాథమిక వైద్యఆరోగ్య కేంద్రం వైద్యాధికారిణి డాక్టర్ స్వాతి తెలియ జేశారు ప్రివెన్షన్ ఇజ్ బెటర్ దెన్ క్యూర్ అన్న నినాదంతో రోగ కారకాన్ని నిర్మూలించాలన్న లక్ష్యంతో ఫ్రైడే డ్రైడే కార్యక్రమాన్ని నిర్వహిస్తున్నామని ప్రతి ఒక్కరూ వారి ఇంటి పరిసరాల్లో నీటి నిల్వలు లేకుండా చూసుకోవాలి వాడకుండా ఉన్న తొట్టెలు, టైర్లు, ఫ్రిజ్ వెనుక భాగంలో ఉన్న కంటైనర్లు లో కొబ్బరి చిప్పలు వంటి వాటిలో ఎప్పటికప్పుడు శుభ్రం చేసుకోవాలని దోమ పుట్టకుండా దోమ కుట్టకుండా చేయడం ద్వారా డెంగ్యూ, మలేరియా, చికెన్ గున్యా, రాకుండా నివారించవచ్చు అని అవగా హన కల్పిస్తూ ఇంటిటికి తిరిగి ఆరోగ్య సిబ్బంది ఫ్రైడే డ్రైడే చేసినట్లు తెలియజేసారు డాక్టర్ దివ్య పర్యవేక్షణ లో కుమ్మరికుంట్ల లో ఫ్రైడే డ్రైడే కార్యక్రమం నిర్వహించడం జరిగింది మండలం లోని అన్ని గ్రామాల్లో ఏఎన్ఎంలు, ఎమ్ ఎల్ హెచ్ పి లు,ఆషా కార్యకర్తలు సూపర్వైజర్ ఎం బాలమురళీకృష్ణ తదితరులు పాల్గొన్నారు.

# మండల వ్యాప్తంగా ఉపాధి హామీ గ్రామ సభలు



**కొరిశపాడు, ఆగస్టు 23 ( ఆంధ్రపత్రిక):** కొరిశపాడు మండల వ్యాప్తంగా ఉపాధి హామీ గ్రామ సభలు. జరిగాయి. ప్రత్యేక అధికారుల నాయక త్వంలో పంచాయతీ కార్యదర్శులు అధ్యక్షతన సభలు జరిగా యి. ఆయా సభలో వక్తలు మాట్లాడుతూ గ్రామపంచాయతీలో నమోదు చేసుకున్న ప్రతి కుటు ంబానికి వంద రోజులు పని కల్పించాలని 15 రోజుల్లోపు వేతనాలు చెల్లించాలని, స్త్రీ పురుషులకు సమాన వేతనం ఇవ్వా లని గ్రామసభ మండల పరిషత్తు జిల్లా పరిషత్ లో ఆమోదించిన పను లు మాత్రం చేయాలని అధికారులు తెలియ జేశారు. వేతన దారులు హక్కులు 15 రోజుల్లో ఒక పని పొందే హక్కు లను గురించి తెలియజేశారు. రైతులు వంటకాల్వలా తవ్వకం, నీటి కుంటలు తవ్వకం వ్యక్తిగత భూమి అభివృద్ధి పనులు పండ్ల తోటలు పశువుల షెడ్డు నిర్మాణం, రైతు భూముల్లో గడ్డి పెంపకం, కోళ్ల ఫారం నిర్మాణం కొరకు ఉపాధి హామీ పథకాన్ని ఉపయోగించుకోవచ్చని తెలిపారు. కొరిశపాడు లో జరిగిన సభలో ఎంపీడీవో సురేష్ బాబు జెడ్పిటిసి తుళ్లూరి వెంకటరమణ ఎంపీటీసీ చేగొండి అమర్నాథ్, సర్పంచి ఈపూరి విజయ్ కుమార్ పంచాయతీ కార్యదర్శి దుర్గా పశువుల డాక్టర్, గ్రామస్తులు రైతులు, పాల్గొన్నారు.

# పథకాల పేర్లు మార్పు..

(మొదటిపేజీ తరువాయి)

పేర్లను మారుస్తోంది. గత వైసీపీ ప్రభుత్వం లోని పథకాల పేర్లను తొలగించి కొత్త పేర్లను పెడుతోంది. తాజాగా మరో ఆరు పథకాల పేర్లను మార్చిం ది. ఈ పథకాలన్నీ పాఠశాల విద్యాశాఖ అమలు చేస్తున్న పథకాలే. ఆరు పథకాల పేర్లను మారుస్తూ ప్రభుత్వం ఉత్తర్వులు జారీ చేసింది.

**పేర్లు మారిన పథకాలు ఇవే:**

1. పాఠశాలల్లో నాడు -నేడు కార్యక్రమం మన బడి-మన భవిష్యత్ గా మార్పు
2. అమ్మఒడి పథకం పేరు తల్లికి వందనంగా మార్పు
3. గోరుముద్ద పథకం పేరు డొక్కా సీతమ్మ మధ్యాహ్న బడి భోజనంగా మార్పు
4. జగనన్న ఆణిముత్యాలు పథకానికి అబ్దుల్ కలామ్ ప్రతిభా పురస్కారంగా నామకరణం
5. స్వేచ్ఛ పథకానికి బాలికా రక్షగా పేరు మార్పు
6. విద్యాకానుక పథకానికి సర్వేపల్లి రాధాకృష్ణన్ మిత్రగా పేరు మార్పు.

# నేపాల్‌లో ఘోరం

(మొదటిపేజీ తరువాయి)

భారతీయులే. వీరిలో 14 మంది మృతిచెందినట్లు తెలుస్తోంది. ఉత్తరప్రదేశ్ రాష్ట్ర నంబరు ప్లేట్‌తో ఉన్న ఓ ట్రావెల్స్ బస్సు శుక్రవారం ఉదయం నేపాల్ లోని పొఖారా నుంచి కాఠ్‌మాండూ వెళ్తుండగా ఈ దుర్ఘటన చోటుచేసుకున్నట్లు అధికారులు వెల్లడించారు. కొండల ప్రాం తంలో అదుపు తప్పి మర్స్యాంగ్డి నదిలో పడిపోయింది. ఈ సమాచారమందుకున్న ఆర్మీ, రెస్క్యూ సిబ్బంది వెంటనే అక్కడికి చేరుకొని సహా యక చర్యలు చేపట్టారు. ప్రయాణికుల్లో ఇప్పటివరకు 16 మందిని కాపాడగా.. మరో 14 మంది మృతదేహాలను గుర్తించినట్లు స్థానిక మీడియా కథనాలు వెల్లడించాయి. గల్లంతైన వారి కోసం సహా యక చర్యలు కొనసాగుతున్నాయి. ప్రమాదంపై ఉత్తరప్రదేశ్ రిలీఫ్ కమిషనర్ స్పం దించారు. స్థానిక అధికారులతో మాట్లాడి సమాచారం తెలుసుకుంటున్నట్లు చెప్పారు. ఈ ఏడాది జూన్‌లోనూ నేపాల్‌లో ఇలాంటి దుర్ఘటన చోటుచేసుకున్న సంగతి తెలిసిందే. వర్షాల కారణంగా కొండచరియలు విరిగిప డటంతో రెండు బస్సులు నదిలో పడిపోయాయి. ఈ ఘటనలో ఏడుగురు భారతీయులు సహా 60 మందికి పైగా ప్రయాణికులు గల్లంతయ్యారు.

# వాస్తవాలు మాట్లాడాలి

(మొదటిపేజీ తరువాయి)

వ్యవహరిస్తున్నారని మంత్రి కింజ రాపు అచ్చెన్నాయుడు విమర్శలు చేశారు. ఆయన అబద్ధాలు నమ్మమని ముఖం మీద కొట్టి 11 సీట్లకు పరిమితం చేసినా జగన్ వైఖరిలో ఎటువంటి మార్పు రాలే దని ఆరోపణలు చేశారు. విశాఖ అచ్యుతాపురం సెజ్ ప్రమాద ఘటనపై ప్రభుత్వం తక్షణమే స్పందించి బాధితులకు అన్ని విధాలా అండగా ప్రభుత్వం నిలబ డిందన్నారు. కూటమి ప్రభుత్వంపై జగన్ రెడ్డి నిస్సిగ్గుగా దుష్ప్రచారం చేస్తున్నారని అచ్చెన్నాయుడు మండిపడ్డారు. ప్రమాదంలో నష్టపోయిన ప్రతి ఒక్కరికీ పరిహారం అందించి అన్నివిధాలా ఆదుకునేందుకు ప్రభుత్వం చర్యలు తీసుకుంటుంటే ధర్నా చేస్తానని జగన్‌రెడ్డి ప్రకటించడం దేనికి సంకేతం? అని ప్రశ్నించారు. ఈ సంఘ టన జరిగిన నిమిషాల వ్యవధిలోనే ప్రభుత్వ యంత్రాంగం, అంబులెన్స్‌లు వచ్చి వైద్యం అందిస్తే ప్రభుత్వం నుంచి ఎటువంటి సాయం అందలేదని జగన్ ఏ విధంగా మాట్లాడతారు? అని అచ్చెన్నాయుడు నిలదీశారు. ఎల్జీ పాలి మర్స్ ప్రమాద సమయంలో జగన్ ప్రకటించిన పరిహారం పూర్తి స్థాయిలో అందలేదని గుర్తుచేశారు. ఈ దుర్ఘటన జరిగిన తర్వాత 15 రోజుల వ్యవధిలో చనిపోయిన ముగ్గురికి రూ.లక్షతో పరిహారం సరిపెట్టిన విషయం వాస్తవం కాదా? అని నిలదీశారు. ప్రమాదంలో నష్టపోయిన వారిని ఆదుకోవాలని నిరసన తెలియజేసిన 30 మందిపై గోపాలపట్నం స్టేషన్‌లో కేసు పెట్టింది జగన్‌రెడ్డి కాదా? అని అచ్చె న్నాయుడు ప్రశ్నించారు. ద్విచక్ర వాహనాలపై రోగులను ఆస్పత్రులకు తీసుకెళ్లిన సంఘటనలు వైసీపీ హయాంలో కోకొల్లలు చోటు చేసుకున్నాయని మంత్రి కింజరాపు అచ్చెన్నాయుడు వెల్లడించారు.

# పిన్నెల్లి బెయిల్‌పై హైకోర్టులో విచారణ..

(మొదటిపేజీ తరువాయి)

కూడిన బెయిల్‌ను మంజూరు చేసింది. జూన్ 26వ తేదీన పిన్నెల్లి రామకృష్ణారెడ్డి అరెస్టయిన విషయం తెలిసిందే. మే 13వ తేదీన అసెంబ్లీ, లోక్‌సభ ఎన్నికల పోలింగ్ సమయంలో మాచర్ల అసెంబ్లీ పరిధిలోని పాల్వాయిగేటు 202, 7 నంబర్ పోలింగ్ స్టేషన్లల్లో ఎలక్ట్రానిక్ ఓటింగ్ యంత్రాలను పిన్నెల్లి ధ్వంసం చేశారు. ఆయా పోలింగ్ కేంద్రాల్లో అమర్చిన వెబ్ కెమెరాల్లో ఇది స్పష్టంగా రికార్డయింది. ఆ విజువల్స్ సైతం వెలుగులోకి వచ్చాయి. సోషల్ మీడియాలో వైరల్‌గా మారాయి అప్పట్లో. పిన్నెల్లి రామకృష్ణారెడ్డి దురుసుగా పోలింగ్ కేంద్రంలోనికి దూసుకుని రావడం, నేరుగా ఓ కంపార్ట్‌మెంట్ వద్దకు వెళ్లి ఈవీఎంను నేలకేసి కొట్టడం ఈ వీడియోల్లో కనిపించింది. తెలుగుదేశం పార్టీ నాయకులు, కార్యకర్తలు రిగ్గింగ్‌కు పాల్పడినందు వల్లే సంబంధిత ఈవీఎంను పిన్నెల్లి ధ్వంసం చేశారనేది వైఎస్ఆర్సీపీ వాదన. పిన్నెల్లి చర్యలను ఈసీ తీవ్రంగా పరిగణనలోకి తీసుకుంది. దీనిపై సమగ్ర నివేదిక కోరింది. ఈ మేరకు ఎన్నికల ప్రధానాధికారి ముఖేష్ కుమార్ మీనా.. ఈ ఘటనకు సంబంధించిన పూర్తి రిపోర్టును ఈసీకి పింపించారు. ప్రధాన నిందితుడిగా పిన్నెల్లి పేరును చేర్చారు. వాటిని పరిశీ లించిన అనంతరం ఆయనపై చర్యలు తీసుకోవాలంటూ డీజీపీకి సిఫారసు చేయాలని ఈసీ ఆదేశిం చింది. ఇదే కేసులో అరెస్టు నుంచి తనకు రక్షణ కావాలని కోరుతూ పిన్నెల్లి రామకృష్ణారెడ్డి హైకోర్టును ఆశ్రయించిన విషయం తెలిసిందే. ముందస్తు బెయిల్ కోసం ఆయన దాఖలు చేసిన బెయిల్ పిటిషన్లను హైకోర్టు కొట్టివేసింది. ఆయన వేసిన నాలుగు ముందస్తు బెయిల్ పిటిషన్లను కూడా హైకోర్టు తోసిపుచ్చింది. పోలీసుల తరఫున ఎన్ అశ్వినీకుమార్, ఫిర్యాదుదారు నంబూరి శేషగిరిరావు తరఫున న్యాయవాది పోసాని వెంకటేశ్వర్లు తమ వాదనలు వినిపించారు. తాజాగా- ఆయన బెయిల్ పిటిషన్లపై నేడు కూడా వాదనలు జరిగాయి. పిన్నెల్లి తరఫున వాదించిన అడ్వొకేట్ వాదనలతో ఏకీభవించిన ఏపీ హైకోర్టు న్యాయమూర్తులు ఆయనకు షరతులతో కూడిన బెయిల్‌ను మంజూరు చేశారు.

# యువతకు ఉద్యోగాల కల్పన

(మొదటిపేజీ తరువాయి)

సర్వేపై అధికారులతో ఉండవల్లిలోని నివాసంలో మంత్రి సమీక్ష నిర్వహించారు. "యువతకు చెందిన ఎడ్యుకేషన్, ఎంప్లాయిమెంట్, స్కిల్ ప్రొఫైల్స్ను స్కేల్, సెన్సస్లో క్రోడీకరించి ప్రభుత్వమే ఒక ప్రత్యేక రెజ్యూమ్ తయారు చేయాలి. విద్య, నైపుణ్య అర్హతలు ఎప్పటికప్పుడు అప్గ్రేడ్ చేయాలి. ప్రముఖ కంపె నీలు ఆ ప్రొఫైల్‌ను నేరుగా చూసేలా యాక్సెస్ ఇస్తాం. తద్వారా ఆయా కంపెనీలు తమకు అవస రమైన నైపుణ్యం ఉన్న యువతను నేరుగా ఎంపిక చేసుకునే విధానం అందుబాటులోకి వస్తుంది. పరిశ్ర మలకు అవసరమైన నైపుణ్య శిక్షణ, యువతకు ఉద్యోగాల కల్పన.. ఈ రెండు అంశాలే నైపుణ్య గణన అంతిమ లక్ష్యం.. అర్థవంతంగా ఉండాలి.. అపోహలకు గురిచేసే ప్రశ్నలు అడగవద్దు" అని మంత్రి లోకేశ్ స్పష్టం చేశారు.

# అచ్యుతాపురం ఘటన..

(మొదటిపేజీ తరువాయి)

సుమోటోగా కేసు నమోదు చేసిన ఎన్‌హెచ్‌ఆర్సీ.. డీజీపీ, సీఎస్‌లకు నోటీసులు జారీ చేసింది. ఈ ఘటనపై పూర్తి స్థాయి దర్యాప్తు చేసి రెండు వారాల్లోగా సమగ్ర నివేదిక ఇవ్వాలని ఆదేశించింది. యాజమాన్యం నిర్లక్ష్యం, ఇతర అంశాలన్నింటినీ పరిగణలోకి తీసుకుని విచారణ చేయాలని సూచిం చింది. కాగా, అనకాపల్లి జిల్లా అచ్యుతాపురంలోని ఫార్మా కంపెనీలో ఈ నెల 21న బుధవారం జరిగిన ప్రమాదంలో 17 మంది ప్రాణాలు కోల్పోగా.. 36 మంది గాయపడ్డారు. ఉదయం షిఫ్టు వారు పనులు ముగించుకొని సాయంత్రం షిఫ్టు వారు విధుల్లోకి వస్తోన్న క్రమంలో రియాక్టర్ పేలడంతో ఈ విషాదం చోటు చేసుకుంది. ప్రమాద ధాటికి కంపెనీ పై కప్పు కూడా ఒక్కసారిగా కుప్పకూలి గందరగోళం నెలకొంది. కొన్ని మృతదేహాలు గుర్తు పట్టలేనంతంగా ఛిద్రమైపోయాయి. అటు, ఈ ఘటనపై ప్రభుత్వం ఉన్నత స్థాయి విచారణ కమిటీ వేసింది. మృతుల కుటుంబాలకు రూ.కోటి, తీవ్రంగా గాయపడ్డ వారికి రూ.50 లక్షలు, స్వల్పంగా గాయపడ్డ వారికి రూ.25 లక్షల పరిహారం అందించింది. రాష్ట్రానికి పరిశ్రమలు రావడమే కాకుండా ప్రజల భద్రత కూడా తమకు తొలి ప్రాధాన్యమని సీఎం చంద్రబాబు తెలిపారు. రెడ్ కేటగిరీలోని పరిశ్రమలు తప్పకుండా సేఫ్టీ ఆడిట్ జరిపించాలని స్పష్టం చేశారు. గత ఐదేళ్లుగా పరిశ్రమలను జగన్ ప్రభుత్వం లూటీ చేసిందని.. అందుకే ప్రమాదాలు ఎక్కువయ్యాయని మండిపడ్డారు. కమిటీ నివేదిక ఆధారంగా చర్యలుంటాయని చెప్పారు.

# అనిల్ అంబానీపై సెబీ వేటు

**ముంబై,ఆగస్టు 23 :** ప్రముఖ పారిశ్రామికవేత్త అనిల్ అంబానీపై మార్కెట్ల నియంత్రణా సంస్థ సెబీ.. సెక్యూరిటీస్ మార్కెట్ల నుంచి ఐదేళ్ల పాటు నిషేధం విధించింది. 'రిలయన్స్ హోమ్ ఫైనాన్స్' లో కీలకంగా వ్యవహరించిన మాజీ అధికారులు, మరో 24 సంస్థలకూ నిషేధాన్ని వర్తింపజేస్తున్నట్లు శు క్రవారం వెల్లడించింది. నిధుల మళ్లింపు ఆరోపణల నేపథ్యంలోనే ఈ చర్యలు తీసుకున్నట్లు తెలిపింది. అనిల్ అంబానీపై సెబీ రూ.25 కోట్ల జరిమానా కూడా విధించింది. సెక్యూరిటీ మార్కెట్లతో సంబంధం ఉండే ఎలాంటి కార్యకలాపాల్లోనూ పాల్గొనొద్దని ఆంక్షలు విధించింది. ఏ నమోదిత కంపెనీ, సెబీలో రిజిస్టర్ అయిన మధ్యవర్తిత్వ సంస్థల్లో డైరెక్టర్ సహా ఎలాంటి కీలక పదవుల్లో ఉండొద్దని ఆదేశించింది. మరోవైపు రిలయన్స్ హోమ్ ÷నాన్స్‌ను సైతం సెక్యూరిటీ మార్కెట్ల నుంచి ఆర్నెళ్ల పాటు నిషేధించింది. రూ.6 లక్షల జరిమానా కూడా విధించింది. అనిల్ అంబానీ తన అనుబంధ సంస్థలకు రుణాల రూపంలో ఆర్‌హెచ్‌ఎఫ్ఎల్ నిధులను మళ్లించారని సెబీ తమ నివేదికలో ఆరోపించింది. అందుకోసం కంపెనీకి చెందిన కీలక నిర్వహణాధికారులతో కలిసి కుట్ర పన్నారని పేర్కొంది. ఆర్ఎఫ్‌హెచ్ఎల్ డైరెక్టర్ల బోర్డు నిలువరించే ప్రయత్నం చేసినప్పటికీ.. వాటిని యాజమాన్యం బేఖాతరు చేసినట్లు తెలిపింది. అనిల్ ప్రభావంతో కీలక అధికారులు కావాలనే నిబంధనలను అతిక్రమించారని ఆరోపించింది.

# ప్రజలకు న్యాయం జరిగేలా పాలన..

(మొదటిపేజీ తరువాయి)



స్థానిక సంస్థల ఎన్నికలని అపహాస్యం చేశారని అన్నారు. ఐదేళ్ల పాటు జగన్ పరదాల పాలన చేశారంటూ విమర్శించారు. జగన్ సభలు, పర్యటనలు చేయాలంటే స్కూళ్లు మూసేసేవారని, చెట్లు నరికి వేసేవారని ఆగ్రహం వ్యక్తం చేశారు. ఇకపోతే తాము పేద ప్రజలకు న్యాయం జరిగే పాలనకు శ్రీకారం చుట్టామని ముఖ్య మంత్రి చంద్రబాబు తెలిపారు. గ్రామాలు అభివృద్ధి చెందితేనే దేశా భివృద్ధి సాధ్యం అన్నారు. 2014-19 మధ్య గ్రామాభివృద్ధికి స్వర్ణ యుగం అన్నారు. అంబేద్కర్ కోనసీమ జిల్లా కొత్త పేట మండలం వానపల్లిలో శుక్రవారం సీఎం పర్యటించారు. ఈ సందర్భంగా స్వర్ణ వానపల్లి గ్రామసభకు హాజరై ప్రజల సమస్యలు తెలుసుకున్నారు. రాష్ట్ర వ్యాప్తంగా ఒకే రోజు 13,326 పంచాయతీల్లో గ్రామసభలు పెట్టి.. ఈ ఏడాది నరేగా కింద రూ.4,500 కోట్ల పనులకు అను మతి తీసుకున్నాం. నరేగా కింద వంద రోజులు పని కల్పించడం ప్రభుత్వ బాధ్యత. ఈ పథకం కింద ఈ ఏడాది 84లక్షల కుటుంబాలకు పని దొరుకుతుంది. గత ప్రభుత్వంలో డ్వాక్రా సంఘాల మహిళలు ఇబ్బంది పడ్డారు. వైకాపా సభలకు వెళ్లినవారు బయటకు వెళ్లకుండా ఇబ్బంది పెట్టారు. గ్రామాభివృద్ధిలో సర్పంచి పాత్ర కీలకం. గత ప్రభుత్వంలో గ్రామాల్లో అభివృద్ధి జరగలేదని అనినారు. వైకాపా ప్రభుత్వం వచ్చాక నరేగా నిధులు నేతల జేబుల్లోకి వెళ్లాయి. 2014-19 మధ్య 27,444 కిలోమీటర్ల మేర సిమెంటు రోడ్లు వేశాం. వచ్చే ఐదేళ్లలో ప్రతి గ్రామంలో సిమెంటు రోడ్లు వేస్తాం. పశువుల షెడ్లు నిర్మించుకునేందుకు ఆర్థిక సాయం చేస్తాం. గ్రామాల్లోని పేదలకు ఇళ్లు కట్టించే బాధ్యత తీసుకుంటాం. ఇళ్లకు విద్యుత్, సురక్షిత తాగునీరు ఇచ్చే బాధ్యత మాది. వైకాపా పాలనకు, మా పాలనకు బేరీజు వేయండి. మా హయాంలో వేసిన వీధిదీపాలను కూడా వైకాపా నేతలు దొంగిలించుకు పోయారు. వైకాపా భూతాన్ని పూర్తిగా భూ స్థాపితం చేస్తేనే రాష్ట్రాభివృద్ధి సాధ్యం. కేంద్రం సాయంతో గ్రామాలను అన్ని రకాలుగా అభివృద్ధి చేస్తాం. నిరుద్యోగ యువతకు ఉపాధి ఎలా కల్పించాలనే ఎప్పుడూ ఆలోచిస్తుంటా. 16వేలకు పైగా ఉపాధ్యాయ పోస్టులు భర్తీ చేస్తున్నామని సీఎం వివరించారు. వైసీపీ హయాంలో ఐదేళ్లపాటు మాజీ సీఎం జగన్ మోహన్ రెడ్డి పరదాల పాలన చేశారంటూ ఏపీ ముఖ్యమంత్రి చంద్రబాబు అన్నారు. గడిచిన ఐదేళ్ల పాలనలో జగన్ సభలు, పర్యటనలు చేయాలంటే పాఠశాలలు మూసివేశారని, చెట్లు నరికి వేశారని ఆగ్రహం వ్యక్తం చేశారు. జగన్ రావాలంటే పరదాలు కట్టాలని, ప్రతిపక్షాలను హౌస్ అరెస్టులు చేయాల్సిందే అంటూ ధ్వజమెత్తారు. పేద ప్రజలకు మేలు చేసే ప్రభుత్వం ఎన్డీయే. సింపుల్ గవర్నెన్స్ సింపుల్ గవర్నమెంట్ మాది. గ్రామ అవసరాల కోసమే పనులు చేయాలి తప్ప కాంట్రాక్టర్ల అవసరాలు కోసం కాదు. ఉపాధి హామీ పథకం ద్వారా 100 పని దినాలు కల్పించేందుకు రూ.4,500 కోట్లు మంజూరు చేశాం. 87 పనులు ద్వారా రూ.54లక్షల కుటుంబాలకు మేలు జరుగుతుంది. గత స్థానిక సంస్థల ఎన్నికల్లో రౌడీయిజం చేశారు. 57శాతం ఓట్లు వేసి 93శాతం గెలిపించారు. జగన్ లాంటి భూతాన్ని భూస్థాపితం చేయాలి. జగన్‌కు రంగుల పిచ్చి ఉంది. గత టీడీపీ ప్రభుత్వం వేసిన దీపాల్లో 43శాతం వెలగకుండా చేశారని' మండిపడ్డారు.

# రష్యా-ఉక్రెయిన్ చర్చించుకోవాలి

(మొదటిపేజీ తరువాయి)

సమయంలో జెలెన్‌స్కీ భుజంపై చేతులు వేసిన మోదీ ఆత్మీయంగా పలకరిస్తూ ముందుకు సాగారు. అక్కడ మరణించిన చిన్నారులకు మోదీ నివాళు లర్పించారు. ఆ తర్వాత రష్యా దాడితో దెబ్బతిన్న ఉక్రెయిన్‌లో ఎలాంటి పరిణామలు చోటు చేసుకున్నాయి. ఎంత మేరకు చిన్నాభిన్నామైందో తెలుపుతూ స్థానిక మ్యూజియంలో ఏర్పాటు చేసిన ప్రదర్శనను వీక్షించారు. కాగా, రష్యా-ఉక్రెయిన్ సంక్షోభం పరిష్కార మార్గాలపై ఇరువురు నేతలు చర్చించనున్నారు. అంతకుముందు రెండు రోజుల పోలెండ్ పర్యటనను ముగించుకున్న ప్రధాని మోదీ.. అక్కడి నుంచి 10 గంటల పాటు రైల్‌ఫోర్స్ వన్ రైలులో ప్రయాణించి ఉక్రెయిన్ చేరుకున్నారు. రష్యా- ఉక్రెయిన్.. పచ్చగడ్డి వేస్తే భగ్గుమంటున్న దేశాలు. అలాంటి దేశాల మధ్య యుద్ధం ఆపే దిశగా ప్రధాని మోదీ శాంతిమంత్రమెయ్యాలని చూస్తున్నారు. అందుకే రష్యాలో పర్యటించిన ఆరు వారాల తర్వాత ఉక్రెయిన్‌లో పర్యటిస్తున్నారు. 22వ ఇండియా-రష్యా శిఖరాగ్ర సమావేశానికి పుతిన్ ఆహ్వానంతో ఈ ఏడాది జులై 8న మాస్కోలో పర్యటించారు ప్రధాని మోదీ. ఈ సందర్భంగా పుతిన్‌ను మోదీ ఆత్మీయంగా అలింగనం చేసుకోవడం, వారిరువురూ ఆప్యా యంగా మాట్లాడుకున్న ఫొటోలు సోషల్ మీడియాలో వైరల్‌గా మారాయి. దీంతో మోదీ రష్యా వైపు ఉన్నారన్న అనుమానాలు వ్యక్తమయ్యాయి. మోదీ రష్యా పర్యటించిన రోజే కీవ్‌లోని ఓ ఆస్పత్రిలో దాడి జరిగింది. రష్యా జరిపిన దాడిలో 37 మంది చిన్నారులు మృతి చెందారు. వారి మరణంపై ఆగ్రహం వ్యక్తం చేసిన జెలెన్‌స్కీ మోదీపై విమర్శలు గుప్పించారు. ప్రపంచం లోని అతిపెద్ద ప్రజాస్వామ్య నాయకుడు అక్కడికి వెళ్లి ప్రపంచంలోని అతిపెద్ద క్రిమినల్‌ను కౌగిలించుకోవడం చాలా బాధకరం అని వ్యాఖ్యానించారు. అయినప్పటికీ సమస్యను పరిష్కరించుకోవాలంటే ఘర్షణకు దిగకుండా.. చర్చలు జరిపి పరిష్కరించుకోవాలని మొదటి నుంచి రష్యా-ఉక్రెయిన్‌ల మధ్య సఖ్యత కోరుకుంటున్న మోదీ.. తాజా ఉక్రెయిన్‌లో పర్యటించడంపై ప్రపంచ దేశాలు తాజాగా పరిణామాల్ని ఆసక్తికరంగా గమనిస్తున్నాయి. ప్రధాని మోదీ రెండో సారి భేటీ అయ్యారు. తొలిసారి ఈ ఏడాది ఇటలీలోని అపులియాలో జరిగిన జీ7 శిఖరాగ్ర సందర్భంగా జెలెన్‌స్కీని కలిశారు. ఆ సమావేశంలో ఉక్రెయిన్-రష్యా మధ్య నెలకొన్న సమస్యల్ని పరిష్కరించేందుకు భారత్ తన శక్తిమేర ప్రయత్నిస్తోందని, చర్చలు-దౌత్యం ద్వారా శాంతికి మార్గం ఉంటుందని ఉక్రెయిన్ అధ్యక్షుడికి ఆయన తెలిపారు. ఉక్రెయిన్‌లో వివాదానికి పరిష్కారం కనుగొనడంలో భారత్ చర్చలు జరిపేందుకు సిద్ధంగా ఉందని జెలెన్‌స్కీకి ప్రధాని మోదీ హామీ ఇచ్చారు.

# రానున్న రోజుల్లో మరిన్ని విజయాలు..

**ఇస్రోపై వెచ్చించే ప్రతి రూపాయికి రెండున్నర రెట్లు లాభం..**

**న్యూఢిల్లీ, ఆగస్టు 23 :** భారత అంతరిక్ష సంస్థ ఇస్రోపై వెచ్చించే ప్రతీ రూపా యికి భారీగా లాభం వస్తోంది. ఈ విషయాన్ని ఆ సంస్థ ఛైర్మన్ డాక్టర్ ఎస్.సోమ్‌నాథ్ ఓ ఆంగ్లవార్తా సంస్థకు ఇచ్చిన ఇంటర్వ్యూలో వెల్లడించారు. ఇస్రోపై రూపాయి పెట్టుబడి పెడితే అది రూ.2.54గా తిరిగి వస్తోందని సోమ్‌నాథ్ పేర్కొన్నారు. ఇది ఆర్థికంగా సమాజానికి కూడా లాభమని ఆయన అభివర్ణించారు. ఇటీవల ఫ్రాన్స్‌కు చెందిన నోవాస్పేస్ సంస్థ ఇటీవల భారత్‌లో ఇస్రో ఆర్థిక, సామాజిక ప్రభావం అనే అంశంపై రిపోర్టును ప్రచురించింది. ఈ పరిశోధనను ఇస్రోనే చేయించి ప్రభుత్వానికి సమర్పించింది. దీనిని నేషనల్ స్పేస్ డే సందర్భంగా విడుదల చేశారు. దీని అంచనాల ప్రకారం గత పదేళ్లలో భారత అంతరిక్ష సంస్థ 60 బిలియన్ ఆర్థిక ప్రయోజనాలు, 47లక్షల ఉద్యోగాలను సృష్టించినట్లు పేర్కొంది. దీంతోపాటు 24 బిలియన్ డాలర్లు విలువైన పన్ను ఆదాయం తీసుకొచ్చినట్లు పేర్కొంది. ఈ రిపోర్టులో దేశంలోని మారుమూల ప్రాంతాలు, అసంఘటిత రంగాల్లో ఇస్రో ప్రభావాన్ని పూర్తి స్థాయిలో అంచనా వేయలేదు. రానున్న పదేళ్లలో పరిస్థితులను బట్టి ఈ సంస్థ భారత ఆర్థిక వ్యవస్థకు 89 బిలియన్ డాలర్ల నుంచి 131 బిలి యన్ డాలర్ల వరకు సమకూర్చవచ్చని అంచనా వేసింది. భారతీయుల రోజువారీ జీవితాల్లో ఉపగ్రహ ఆధారిత అప్‌డేట్లు కూడా కీలక భాగ మయ్యాయని ఈ నివేదిక పేర్కొంది. నోవాస్పేస్ ప్రధాన నిపుణుడు స్టీవ్ బౌచర్ మాట్లాడుతూ.. గత 55 ఏళ్లలో ఇస్రోపై ప్రభుత్వం ఖర్చు చేసి న మొత్తం సొమ్ము.. అమెరికాకు చెందిన నాసా ఏడాది బడ్జెట్ కంటే తక్కువేనని పేర్కొన్నారు. ప్రస్తుతం ఇస్రో వార్షిక బడ్జెట్ 1.6 బిలియన్ డాలర్లు. నాసా బడ్జెట్ 25 బిలియన్ డాలర్లు. అంటే దాదాపు 15.5 రెట్లు అధికం. 2023 డిసెంబర్ 31 నాటికి ఇస్రో 127 భారతీయ ఉపగ్రహాలను ప్రయోగించింది. వీటిల్లో ప్రైవేటువి, విద్యాసంస్థలవి కూడా ఉన్నాయి. మూడు డీప్ స్పేస్ మిషన్లకు కూడా ఇస్రో వేదికైంది. వీటిల్లో 50 ఉపగ్రహాల విలువ రూ.50,000 కోట్లు పైమాటే. ఇవి వాతావరణం, తుఫాన్లపై నిఘా, ఏటీఎంలు, పంటల దిగుబడి అంచనాలు, స్మార్ట్ సిటీ ప్లానింగ్ వంటి రంగాల్లో పని చేశాయి. రోజువారీ 8 లక్ష మంది మత్స్యకారులకు ఉపగ్రహ సమాచారం ఉపయోగపడుతోంది.

# పంచాయతీ వ్యవస్థ దేశానికి వెన్నెముక

(మొదటిపేజీ తరువాయి)

చేసుకో వాలనేదే లక్ష్యమన్నారు. గ్రామాలు పచ్చగా ఉంటే మనమంతా హాయిగా ఉంటామన్నారు. అన్నమయ్య జిల్లా రైల్వేకోడూరు మండలం మైసూ రువా రిప్లలెలో 'స్వర్ణ గ్రామ పంచాయతీ' పేరిట నిర్వహించిన గ్రామ సభలో పవన్ కళ్యాణ్ పాల్గొని మాట్లాడారు. గ్రామాభివృద్ధికి ఏం చేయా లన్న అంశంలో గ్రామసభ చాలా ముఖ్యం. ఉన్న నిధులను కూడా దారి మళ్లించిన పరిస్థితి గతంలో చూశాం. గత ప్రభుత్వం పంచాయతీరాజ్ వ్యవస్థను నిర్వీర్యం చేసింది. దీని బలోపేతానికి అన్ని చర్యలు చేపడుతున్నాం అన్నారు. వైసీపీ హయాంలో పంచాయతీ వ్యవస్థ నిర్వీర్యమైందని డిప్యూటీ సీఎం పవన్ కల్యాణ్ పేర్కొన్నారు. 75 శాతం గ్రామాల్లో వైసీపీకి చెందిన సర్పంచ్‌లే ఉన్నారన్నారు. రాష్ట్రస్థాయి నుంచి జాతీయస్థాయి వరకు.. ప్రతి ఒక్కరూ రాష్ట్ర అభివృద్ధి కోసమే కృషి చేయాలని పవన్ పేర్కొన్నారు. రాజకీయాలకు అతీతంగానే అభివృద్ధే కూటమి లక్ష్యమని అన్నారు. దేశభక్తి పంచాయతీల నుంచే రావాలన్నారు. గ్రామస్థాయి నుంచి వచ్చిన నాయకులే జాతీయ స్థాయి కి వెళ్లారన్నారు. పంచాయతీ వ్యవస్థ దేశానికి వెన్నెముక అని పవన్ పేర్కొన్నారు. గ్రామాలు బాగుంటేనే దేశం బాగుంటుందని తెలిపారు. పదవులు తనకు అలంకరణ కాదని.. బాధ్యత అని డిప్యూటీ సీఎం స్పష్టం చేశారు. చంద్రబాబు అపార అనుభవం ఏపీకి అవసరమని పేర్కొన్నారు. ఏపీని అప్పుల బారి నుంచి తప్పించి.. సంపద సృష్టించేందుకు చంద్రబాబు అనుభవం అవసరమని పవన్ కల్యాణ్ పేర్కొన్నారు. చంద్రబాబు నుంచి నేర్చుకోవడానికి తాను ఎప్పుడూ సిద్ధమన్నారు. ప్రభుత్వ భూముల రక్షణకు సరికొత్త చట్టం తెస్తామన్నారు. ఐదేళ్లలో 20 గ్రామసభలు జరిగేలా చూస్తామని పవన్ కల్యాణ్ పేర్కొన్నారు. ప్రతి పంచాయతీకి సొంత భూమి ఉండాలన్నారు. ప్రభుత్వ భూములను కబ్జా చేస్తే ఊరుకునేది లేదని హెచ్చ రించారు. అవసరమైతే గూండా యాక్టు కూడా తెస్తామన్నారు. గ్రామాల్లో కళాశాలలు, క్రీడా మైదానాలు లేని దుస్థితి నెలకొందని వాపోయారు. ప్రభుత్వ భూములు ఉంటే నిర్మాణాలు చేసుకోవచ్చన్నారు. ప్రభుత్వ పరంగా పంచాయతీకి ఆస్తులు లేకపోతే వ్యర్థమేనన్నారు. దాతలు ముందుకొస్తే తాను కూడా నిధులు తీసుకొచ్చి.. క్రీడా మైదానాలు ఏర్పాటు చేస్తానని పవన్ కల్యాణ్ వెల్లడించారు. బాధ్యతల నుంచి తాము పారిపోబోమని.. నిరంతరం పని చేస్తామని పవన్ తెలిపారు. అద్భుతాలు చేయడానికి చేతిలో మంత్ర దండం లేదని.. గుండెల నిండా నిబద్ధత ఉందన్నారు. చంద్రబాబు అనుభవం ఏపీకి అవసరమని తాను చాలా సభల్లో చెప్పానన్నారు. అప్పుల్లో ఉన్న రాష్ట్రాన్ని గటెక్కించగలిగేది ఒక్క చంద్రబాబేనన్నారు. లక్షల మందికి ఒకటో తేదీనే పెన్షన్లు ఇవ్వగలిగారని చంద్రబాబును పవన్ ప్రశంసించారు. తన కంటే బాగా ఆలోచించగలిగేవాళ్ల వెంట నడిచేందుకు తానెప్పుడూ సంకోచిం చబోనన్నారు. పరిపాలన అనుభవం ఉన్న చంద్రబాబు నుంచి ఎంతో నేర్చుకోవాలనే తపను తనకు ఉందన్నారు.

# సెజ్ బాధితులకు జగన్ పరామర్శ

(మొదటిపేజీ తరువాయి)

పర్యటించారు. అచ్యుతాపురం ఎసెన్షియా ఫార్మా కంపెనీలో జరిగిన ప్రమా దంలో గాయపడి.. అనకాపల్లిలోని ప్రైవేట్ ఆస్పత్రిలో చికిత్స పొందుతోన్న బాధితులను ఆయన పరామర్శించారు. ఆస్పత్రిలో వారికి అందుతున్న వైద్య సేవలపై జగన్ ఆరా తీశారు. ప్రమాదం జరిగిన తీరును బాధితులను అడిగి తెలుసుకున్నారు. పార్టీ తరఫున అండగా ఉంటామని.. బాధితులకు మెరుగైన వైద్యం అందించాలని వైద్యులకు సూచించారు. మరోవైపు, మృతుల కుటుం బాలకు ప్రభుత్వం రూ.కోటి పరిహారం అందించింది. తీవ్రంగా గాయ పడ్డ వారికి రూ.50 లక్షలు, స్వల్పంగా గాయపడ్డ వారికి రూ.25 లక్షల చొప్పున అందిస్తున్నామని జిల్లా కలెక్టర్ విజయ కృష్ణన్ తెలిపారు. బాధితులను పరామర్శించిన అనంతరం ఆయన మీడియాతో మాట్లాడారు. కార్మిక శాఖ మంత్రి కూడా తన దగ్గర వివరాలు లేవన్నారని.. ఎంతమంది చనిపోయారో తెలియదని చెప్పారని పేర్కొన్నారు. ఘటనా స్థలానికి అంబులెన్సులు కూడా రాని పరిస్థితి నెలకొందని.. బాధితుల్ని కంపెనీ బస్సుల్లో తీసుకొచ్చారని అన్నారు. తమ ప్రభుత్వ హయంలో ఎల్జీ పాలిమర్స్ ప్రమాదం జరిగినప్పుడు వెంటనే స్పందించామని 24 గంటల్లోపే పరిహారం అందించామని గుర్తు చేశారు. ప్రమాదంపై లోతైన దర్యాప్తు జరగాలని.. ఇలాంటి ఘటనలు



పునరావృతం కాకుం డా తగిన జాగ్రత్తలు తీసుకోవాలని డిమాండ్ చేశారు. బాధితులకు సకాలంలో పరిహారం ఇవ్వకుంటే తానే వచ్చి స్వయంగా ధర్నా చేస్తానని.. బాధిత కుటుంబాలకు అండగా ఉంటానని స్పష్టం చేశారు. పరిశ్రమలపై పర్యవేక్షణ ఉంటే ఈ ప్రమాదం జరిగేది కాదని అన్నారు.

# నేషనల్ కాన్ఫరెన్స్‌తో కాంగ్రెస్ పొత్తు

**కాంగ్రెస్ తీరుపై అమిత్ షా మండిపాటు**

**న్యూఢిల్లీ, ఆగస్టు 23 :** జమ్మూకశ్మీర్ అసెంబ్లీ ఎన్నికల్లో నేషనల్ కాన్ఫరెన్స్ పార్టీతో కాంగ్రెస్ పొత్తు పెట్టుకోవడంపై కేంద్ర హోం మంత్రి అమిత్‌షా శుక్రవారం నాడు తీవ్ర విమర్శలు గుప్పిం చారు. నేషనల్ కాన్ఫరెన్స్ ఎన్నికల మేనిఫెస్టోలో చెబుతున్న కీలకాంశాలపై కాంగ్రెస్ పార్టీ వైఖరి ఏమిటని నిలదీశారు. కాంగ్రెస్ పార్టీ అధికార దాహంతో పదేపదే దేశ సమైక్యత, భద్రతను ప్రమాదంలోకి నెట్టేస్తోంది. అబ్దుల్లా కుటుంబ పార్టీ నేషనల్ కాన్ఫరెన్స్‌తో జమ్మూకశ్మీర్‌లో పొత్తు పెట్టుకోవడం ద్వారా మరోదారి ఆ పార్టీ దురుద్దేశం బయటపడిందని అమిత్‌షా శు క్రవారంనాడు ఒక ట్వీట్‌లో పేర్కన్నారు. కాంగ్రెస్ పార్టీ, ఆ పార్టీ నేత రాహుల్ గాంధీకి 10 ప్రశ్నలు గుప్పించారు. జమ్మూ కశ్మీర్‌కు ప్రత్యేక జెండా ఉండాలనే నేషనల్ కాన్ఫ రెన్స్ వాగ్దానానికి కాంగ్రెస్ మద్దతు ఇస్తుందా? అని అమిత్‌షా ప్రశ్నించారు. 370వ అధికరణ, 35ఎను పునరుద్ధరిస్తామని ఎన్సీ గట్టిగా చెబు తోందని, కాంగ్రెస్ పార్టీ ఈ చర్యను సమర్ధి స్తుందా? జమ్మూకశ్మీర్‌ను తిరిగి ఉగ్రవాదం, అంశాతి వైపు నెట్టేయాలనుకుంటోందా? అని మరో సూటి ప్రశ్న వేశారు. జమ్మూకశ్మీర్‌కు ప్రత్యేక ప్రతిపత్తి కల్పించే 370వ అధికరణను రద్దు చేస్తూ బీజేపీ సారథ్యంలోని కేంద్ర ప్రభుత్వం 2019లో కీలక నిర్ణయం తీసుకుంది. జాతీయ భద్రత, సమగ్ర తకు ఈ చర్య తప్పనిసరి అని పేర్కొంది. పాకి స్థాన్‌తో చర్చలు జరపడంపై కాంగ్రెస్-ఎన్సీ కూటమి వైఖరిని కూడా అమిత్‌షా తన పోస్ట్‌లో ప్రశ్నించారు. ఇది జమ్మూకశ్మీర్‌లో వేర్పాటు వాదాన్ని ప్రోత్సహించడమే అవుతుందన్నారు. పాకిస్థాన్‌తో 'ఎల్ఓసీ ట్రేడ్'ను ప్రారంభించాలని నేషనల్ కాన్ఫరెన్స్ తీసుకున్న నిర్ణయానికి, రాహు ల్‌గాంధీ మద్దతిస్తారా?..చెప్పండి అన్నారు..

# ఎయిరిండియాకు భారీ జరిమానా

(మొదటిపేజీ తరువాయి)

పైలెట్ శిక్షణ పొందిన కెప్టెన్తో ముంబయి - రియాద్ విమానాన్ని నడపాల్సి వుంది. అయితే శిక్షణ పొందిన కెప్టెన్ అనారోగ్యం పాలవడంతో అతని స్థానంలో ట్రైనీ కెప్టెన్ను నియమించినట్లు తెలిపింది. ఫ్లైయింగ్ డ్యూటీల కోసం ట్రైనీ పైలెట్ను, ట్రైనీ కెప్టెన్ను అత్యవసరంగా కేటాయిం చాల్సి వచ్చినట్లు ఎయిరిండియా వాలంటరీగా సమర్పించిన నివేదికలో పేర్కొంది. ఈ ఘటన ఎయిరిండియా రోస్టరింగ్ విధానంలో లోపాన్ని చూపుతోందని డిజిసిఎ ఓ ప్రకటనలో తెలిపింది. తీవ్రమైన భద్రతా ఉల్లంఘనగా పరిగణిస్తున్నట్లు పేర్కొంది.

# కేజ్రీవాల్‌కి తప్పని ఎదురుచూపులు

(మొదటిపేజీ తరువాయి)

కేజ్రీవాల్ మరికొంత కాలం వేచి చూడాల్సిన పరిస్థితి ఎదురైంది. సీబీఐ అరెస్టును సవాలు చేస్తూ ఒక పిటిషన్, బెయిలు కోరుతూ మరో పిటిషన్‌ను కేజ్రీవాల్ అత్యున్నత న్యాయస్థానంలో దాఖలు చేశారు. ఈ పిటిషన్లలో ఒక దానికి సీబీ ఐ తన స్పందన తెలియజేయగా, రెండో పిటిష న్‌కు స్పందన తెలియజేసేందుకు మరింత వ్యవధి కావాలని కోర్టును కోరింది. దీంతో రెండో పిటిషన్‌పై సీబీఐ సమాధానం సమర్పించేందుకు కోర్టు వారం రోజులు గడువు ఇచ్చింది. ఢిల్లీ ఎక్సైజ్ పాలసీ 2021-22లో అవకతవకలకు సంబంధించిన మనీలాండరింగ్ కేసులో గత మార్చి 21న అరవింద్ కేజ్రీవాల్‌ను ఈడీ అరెస్టు చేసింది. దీనికి ముందు 2023 ఫిబ్రవరిలో ఢిల్లీ ఎక్సైజ్ పాలసీ రూపకల్పన, అవకతవకల ఆరోప ణలపై సిసోడియాను సీబీఐ అరెస్టు చేసింది. కాగా, కీలకమైన ఢిల్లీ అసెంబ్లీ ఎన్నికలు 2025 ప్రథమార్థంలో జరగాల్సి ఉన్నాయి. 2020లో జరిగిన అసెంబ్లీ ఎన్నికల్లో 70 అసెంబ్లీ స్థానాల్లో 62 అసెంబ్లీ స్థానాల్లో 'ఆప్' విజయకేతనం ఎగురవేసింది. బీజేపీ కేవలం 8 సీట్లకే పరిమితం కాగా, కాంగ్రెస్ పార్టీ ఖాతా కూడా తెరవకుండానే చతికిలపడింది.

# సహకార అర్బన్ బ్యాంకుల సేవలు అమోఘం



**సహకార శాఖ విశాఖ జిల్లా అధికారిణి ప్రవీణ - సామాన్య మధ్యతరగతి వర్గాల కూ రుణ సదుపాయం - బ్యాంకు చైర్మన్ వేమూరి వెంకట్రావు - విశాఖలో గాంధీ అర్బన్ బ్యాంక్ శాఖ ప్రారంభం**

**విశాఖపట్నం,ఆగస్టు 23 ( ఆంధ్రపత్రిక):** సహకార రంగంలో అర్బన్ బ్యాంకుల పాత్ర, సేవలు అమోఘమైనవని విశాఖ జిల్లా సహకార శాఖాధికారి టి.ప్రవీణ ప్రస్తుతించారు. ప్రధానంగా వ్యాపారాలు, గృహ నిర్మాణాలకే కాకుండా అత్యవసర సమయాల్లోనూ ప్రజలకు ఈ బ్యాంకులు అండగా నిలుస్తున్నాయని ఆమె అన్నారు. విజయవాడ ప్రధాన కేంద్రంగా గత 97 సంవత్సరాలుగా దిగ్విజయంగా నడుస్తున్న 'ది గాంధి కోఆపరేటివ్ అర్బన్ బ్యాంక్ లిమిటెడ్ - (జిసియుబి)' విశాఖపట్నంలోని న్యూ గాజువాకలో ఏర్పాటు చేసిన తొలి శాఖను ఈ నెల 22న ఉదయం ఆమె ప్రారంభించారు. ఈ సందర్భంగా జరిగిన సభలో ప్రవీణ మాట్లాడుతూ.. బ్యాంకు పాలకవర్గం, సిబ్బందికి శుభాకాంక్షలు తెలిపారు. బ్యాంకు చైర్మన్ వేమూరి వెంకట్రావు (చిన్ని) మాట్లాడుతూ.. ప్రస్తుతం తమ బ్యాంకు 1200 కోట్ల రూపాయల వ్యాపార లావాదేవీలతో దినదినాభివృద్ధి చెందుతోందని చెప్పారు. తొలుత 15వేల రూపాయలతో ప్రారంభమైన రుణాలను దశలవారీగా పెంచుకుంటూ చిన్న, మధ్యతరగతి వ్యాపారస్తులకు సైతం ప్రస్తుతం 2కోట్ల రూపాయల వరకు రుణాలిచ్చే స్థాయికి బ్యాంకు ఎదిగిందని తెలిపారు. సామాన్య, మధ్యతరగతి వర్గాలకు మరింతగా సహాయపడే వుద్దేశంతో తక్షణ రుణ సదుపాయం రూ.2లక్షలు ఇస్తున్నామని, అయితే అవసరాన్ని బట్టి ఈ మొత్తాన్ని పెంచుతామన్నారు.

రూ.20లక్షల వరకు విద్యా రుణాలు అందజేస్తున్నట్లు తెలిపారు. ఇంటి నిర్మాణం, కొనుగోలుకు రూ.60లక్షల వరకు రుణ సదుపా యం తమ బ్యాంకులో లభిస్తుందని ఆయన చెప్పారు.బ్యాంకు వైస్ చైర్మన్ అబ్దుల్ ఖయ్యూం అన్సారి మాట్లాడుతూ.. తమ బ్యాంకుకు రెండు శాశ్వత భవనాలు వున్నాయని, 105 మంది సిబ్బంది 25వేల మంది సభ్యులు, ఖాతాదారులకు సేవలు అందిస్తున్నారని తెలిపారు. విస్తారమైన విశాఖపట్నం నగరంలో మరో 10 శాఖల వరకు ప్రారంభించాలనేది తమ లక్ష్యమని ఆయన వెల్లడించారు. బ్యాంకు శాఖ ప్రారంభోత్సవం సందర్భంగా శాస్త్రబద్ధంగా పూజా కార్యక్రమాలు నిర్వహించారు. మొత్తంగా బ్యాంకుకు ఇది 13వ శాఖ కావటం విశేషం.ఈ కార్యక్రమంలో బ్యాంకు డైరెక్టర్లు సగ్గుర్తి నాగేశ్వరరావు, కోగంటి వెంకట్రామయ్య, శభాష్ తేజ, సుంకర కిషోర్ బాబు, బ్రాంచి మేనేజర్ మురళి పాల్గొన్నారు. సీనియర్ పాత్రికేయుడు నిమ్మరాజు చలపతిరావు, వివిధ రంగాల ప్రముఖులు హాజరయ్యారు.

# ఐఎల్ట్స్ 19ని ప్రారంభించిన కేంబ్రిడ్జ్ యూనివర్సిటీ ప్రెస్ అండ్ అసెస్‌మెంట్




**విజయవాడ, ఆగస్టు 23 ( ఆంధ్రపత్రిక):** ఐఎల్ట్స్ పరీక్షకు సహ భాగస్వాములుగా కేంబ్రిడ్జ్ యూనివర్సిటీ ప్రెస్ అండ్ అసెస్‌మెంట్ అధికారిక కేంబ్రిడ్జ్ పరీక్షల తయారీ రిసోర్సు 'ఐఎల్ట్స్ 19'ని ప్రారంభించింది. న్యూఢిల్లీలోని కేంబ్రిడ్జ్ యూనివర్సిటీ ప్రెస్ అండ్ అసెస్‌మెంట్, కంబైన్డ్ ఇంగ్లీష్ సౌత్ ఏషియా హెడ్ టీకే అరుణాచలం నేతృత్వంలో నిర్వహించిన కార్యక్రమంలో దీన్ని ప్రారంభించారు. ప్రపంచవ్యాప్తంగా ఆంగ్ల భాషా ప్రావీణ్యాన్ని గుర్తించే మొదటి అంచనాగా, ఐఎల్ట్స్ విద్యా సంస్థలు, యజమానులు, ఇమ్మిగ్రేషన్ అధికారులచే భాషాపరమైన సామర్థ్యానికి ప్రమాణంగా గుర్తించబడింది. అదే విధంగా ఐఎల్ట్స్ 19, విదేశీ విద్య లేదా ఉద్యోగ అవకాశాలను లక్ష్యంగా చేసుకునే వారికి నుంచి ఒక ప్రామాణికమైన పరీక్ష తయారీకి రిసోర్సుగా కేంబ్రిడ్జ్ పని చేస్తోంది.

# గిన్నిస్ వరల్డ్ రికార్డుల్లో డాక్టర్ రెడ్డీస్ గ్లైసెమిక్ హ్యాపీనెస్ అవేర్‌నెస్ కార్యక్రమం



**విజయవాడ, ఆగస్టు 23 ( ఆంధ్రపత్రిక):** అతిపెద్ద బ్రోచర్ మొజాయిక్ (లోగో) ఇన్‌స్టాలేషన్‌ను ఏర్పాటు చేసి సరికొత్త గిన్నిస్ వరల్డ్ రికార్డ్‌ను నెలకొల్పామని గ్లోబల్ ఫార్మాస్యూటికల్ కంపెనీ డాక్టర్ రెడ్డీస్ లాబొరేటరీస్ లిమిటెడ్ ప్రకటించింది. టైప్ 2 డయాబెటిస్ మెల్లిటస్ రోగులకు గ్లైసెమిక్ హ్యాపీనెస్ అవేర్‌నెస్ కార్యక్రమంలో భాగంగా దీన్ని ఏర్పాటు చేశారు. గిన్నిస్ వరల్డ్ రికార్డ్‌లో ప్రవేశించిన అతిపెద్ద ఇన్‌స్టాలేషన్ 162 చ.మీటర్ల విస్తీర్ణంలో ఉంది. భారతదేశంలోని ఆరోగ్య సంరక్షణ నిపుణుల అభిప్రాయాన్ని ఈ 'గ్లైసెమిక్ హ్యాపీనెస్ స్కేల్' కలిగి ఉంది. డాక్టర్ రెడ్డీస్ గ్లైసెమిక్ హ్యాపీనెస్ అవగాహన ప్రయత్నం మధుమేహం నిర్వహణలో సమగ్ర విధానం కోసం మానసిక సామాజిక ఆరోగ్యానికి దోహదపడే అంశాలపై దృష్టిసారించేలా చేస్తుంది. ఈ ప్రయత్నంలో భాగంగా, డయాబెటిస్ మెల్లిటస్‌తో జీవిస్తున్న రోగులకు గ్లైసెమిక్ హ్యాపీనెస్ అనే కాన్సెప్ట్‌పై డాక్టర్ రెడ్డీస్ భారతదేశంలోని ప్రఖ్యాత ఎండోక్రినాలజిస్టులు, డయాబెటాలజిస్టులతో కలిసి పనిచేసింది.

# షెడ్యూల్డ్ కులాలు సంక్షేమం, రాజ్యాంగ హక్కుల పరిరక్షణ కోసం అహర్నిశలు శ్రమించాను

**3 ఏళ్ల పదవీ కాలంలో పార్టీలు, వర్గాలకు అతీతంగా ప్రజా సమ స్యల పరిష్కారం కోసం కృషి చేశా - ప్రజల కష్టాలు తన కష్టాలుగా భావించి ఇకపై ప్రజల్లోనే, ప్రజల కోసం పని చేస్తాను-తనకు సహకరించిన అన్ని శాఖల అధికారులకు, ప్రజలకు, మీడియాకు ధన్యవాదాలు తెలిపిన రాష్ట్ర ఎస్సీ కమిషన్ ఛైర్మన్ మూరుమూడి విక్టర్ ప్రసాద్**



**విజయవాడ, ఆగస్టు 23 ( ఆంధ్రపత్రిక):** మూడేళ్ల పదవీ కాలంలో షెడ్యూల్డ్ కులాల ప్రజలకు అండగా నిల వడం సంతృప్తి నిచ్చిందని రాష్ట్ర ఎస్సీ కమిషన్ ఛైర్మన్ మూరు మూడి విక్టర్ ప్రసాద్ వెల్లడించారు. శుక్రవారం విజయవాడ పండిట్ నెహ్రూ బస్టాండ్ లోని ఎన్టీఆర్ అడ్మినిస్ట్రేటివ్ బ్లాక్ 4వ అంతస్తులోని ఎస్సీ కమిషన్ కార్యాలయంలో ఆయన మీడియాతో మాట్లాడారు. 24 ఆగష్టు, 2021న ఎస్సీ కమిషన్ ఛైర్మన్ గా బాధ్యతలు స్వీకరించి నప్పటి నుండి నేటి వరకు 3 ఏళ్ల పాటు షెడ్యూల్డ్ కులాల ప్రజల సంక్షేమం కోసం, రాజ్యాంగ హక్కుల పరిరక్షణ కోసం అహర్నిశలు పాటుపడ్డానన్నారు. ఎస్సీ కమిషన్ ఛైర్మన్ హోదాలో ఎటువంటి ఆటంకాలు లేకుండా దిగ్విజయంగా షెడ్యూల్డ్ కులాల ప్రజల సమస్యల పరిష్కారం కోసం కృషి చేశాన న్నారు. రాజ్యాంగ బద్ధ పదవిలో ఉంటూ ఇచ్చిన బాధ్యతను సమర్ధవంతంగా నిర్వహించానన్నారు. ఎస్సీ కమిషన్ ఛైర్మన్ గా రాష్ట్రంలో శ్రీకాకుళం నుండి అనంతపురం దాకా 6 సార్లు పర్యటించి ప్రజల సమస్యలు పరిష్కరించానన్నారు. ప్రజల నుండి ప్రత్యక్షంగా ఫిర్యాదులతో పాటు, ఫోన్లు, వాట్సాప్, ఫేస్ బుక్ వంటి సామాజిక మాధ్యమాల ద్వారా కూడా స్వీకరించి ప్రజా సమస్యలను పరిష్కరించానన్నారు. పార్టీలు, వర్గాలకు అతీతంగా బాధితుల సమస్య పరిష్కారానికే ప్రాధా న్యతనిచ్చి బాధ్యతా యుతంగా పనిచేశానన్నారు. తన హయాంలో 90 శాతం వరకు ప్రజలకు న్యాయం చేయ గలిగానన్నారు. తన హయా ంలో ఎస్సీ కమిషన్ అంటే బాధితులకు అండగా ఉంటుందన్న భరోసా నివ్వడం ఆనందంగా ఉందన్నారు. సమస్య ఏదైనా విజయవాడ ఎస్సీ కమిషన్ కార్యాలయంలో చెబితే పరిష్కరించ బడుతుం దన్న భరోసా బాధితులకు కలి గించడం సంతోషాన్ని చ్చిం ద న్నారు.

రాష్ట్ర చరిత్రలో 200 హియరింగ్ లు జరిపిన ఎస్సీ కమిషన్ ఛైర్మన్ గా తాను గర్వపడుతున్నానన్నారు. ఎస్సీ కమిషన్ ఛైర్మన్ గా ఇచ్చిన ఆదేశాలను సత్వరమే అమలు పరిచిన పోలీస్, రెవెన్యూ, పంచాయతీరాజ్ తదితర ప్రభుత్వ శాఖల అధికారులకు, సహకరించిన కలెక్టర్లు, ఎస్పీలకు, పాఠశాల, కాలేజీ యాజమాన్యాలకు, సహకరించిన ప్రతి ఒక్కరికీ పేరుపేరున ధన్యవాదాలు తెలిపారు. తన గొంతుకను ప్రజల్లోకి తీసుకెళ్లి ప్రజల్లో చైతన్యం తెచ్చిన మీడియాకు ప్రత్యేక ధన్యవాదాలు తెలిపారు. తన పదవీ కాలం ముగుస్తున్న సందర్భంగా ప్రజల కష్టాలు తన కష్టాలుగా భావించి ఇకపై ప్రజల్లోనే, ప్రజల కోసమే పని చేస్తానని రాష్ట్ర ఎస్సీ కమిషన్ ఛైర్మన్ మూరుమూడి విక్టర్ ప్రసాద్ స్పష్టం చేశారు.

# సామ్‌సంగ్ గెలాక్సీ వాచీల్లో క్రమరహిత గుండె లయ నోటిఫికేషన్




**విజయవాడ, ఆగస్టు 23 ( ఆంధ్రపత్రిక):** గెలాక్సీ వాచీల కోసం సామ్‌సంగ్ హెల్త్ మానిటర్ యాప్‌లో ఇర్రెగ్యులర్ హార్ట్ రిథమ్ నోటిఫికేషన్ ఫీచర్‌ను తీసుకువచ్చినట్లు సామ్‌సంగ్ ప్రకటించింది. యాప్‌లో ఉన్న బ్లడ్ ప్రెజర్, ఎలక్ట్రో కార్డియోగ్రామ్, మానిటరింగ్ సామర్థ్యాలతో కూడిన కొత్త ఫీచర్, గుండె దడను సూచించే గుండె లయలను గుర్తించడంలో సహాయపడుతుంది. తద్వారా గెలాక్సీ వాచ్ వినియోగదారులకు తమ గుండె ఆరోగ్యంపై మరింత సమగ్రమైన అవగాహనను అందిస్తుంది.

# గోద్రేజ్ ఆగ్రోవేట్ గ్రేసియాతో ఆరోగ్యమైన మొలకలు




**విజయవాడ, ఆగస్టు 23 ( ఆంధ్రపత్రిక):** గ్రేషియాతో శుద్ధి చేసిన మొలకలు ఆరోగ్యంగా ఉంటాయి. నర్సరీ యజమానులకు మరింత వ్యాపారం జరిగేందుకు ఇది తోడ్పడుతుందని గోద్రెజ్ ఆగ్రోవెట్ క్రాప్ ప్రొటెక్షన్ బిజినెస్ సిఇఒ రాజవేలు ఎన్‌కె అన్నారు. గోద్రెజ్ ఆగ్రోవెట్ యొక్క గ్రేసియా ఆరోగ్యకరమైన నారు పెంపకంలో చురుకైన విధానాన్ని అందిస్తుంది. సరైన సమయంలో, సరైన పరిమాణంలో గ్రేసియాను వినియోగించటం ద్వారా, నర్సరీ యజమానులు ప్రధాన పొలాల్లో మెరుగైన నాట్ల కోసం ఆరోగ్యకరమైన, తెగులు లేని నారును నిర్ధారించవచ్చు.

# చేనేత హస్త కళాకారుల ప్రోత్సాహానికి ఫ్లిప్ కార్ట్ సమర్థ్ కార్యక్రమం

**విశాఖపట్నం,ఆగస్టు 23 ( ఆంధ్రపత్రిక):** భారతదేశంలోని స్వదేశీ ఇ-కామర్స్ మార్కెట్ ప్లేస్ అయిన ఫ్లిప్కార్ట్, భారతదేశంలోని కళాకా రులు, చేనేత కార్మికులు, ఎసాచిలు, మహిళలు , గ్రామీణ పారిశ్రామికవేత్తలకు సాధికారత కల్పించే కార్యక్రమం సమర్థ్ ను మరింత ప్రగఢ్బందీగా అమలు చేయనున్నట్టు సంస్థ ప్రతినిధి చెప్పారు. ఫ్లిప్కార్ట్ సమర్థ్ ప్రారంభించి ఐదేళ్లు పూర్తయిందన్నారు. భారతదేశం అంతటా వేలాది మంది ఉపాధి పొందగల యువతలో నైపుణ్యాన్ని పెంపొందించడానికి నైపుణ్యాభివృద్ధి వ్యవస్థాపకత మంత్రిత్వ శాఖ (ఎంఎస్డీఈ)తో ఒక అవగాహన ఒప్పందాన్ని ఫ్లిప్కార్ట్ యొక్క సప్లై చైన్ ఆపరేషన్స్ అకాడమీ (ఎస్సిఓఏ) తో కుదుర్చుకుందన్నారు. ఈ కార్యక్రమంలో 250 మంది పరిశ్రమల ప్రముఖులు, విక్రేతలు, చేతివృత్తుల పని వారు, చేనేత కార్మికులు, హస్తకళాకారులు మరియు స్వయం సహాయక సంఘాల సభ్యులు పాల్గొన్నారన్నారు. ఇది భారతదేశం యొక్క గొప్ప సాంస్కృతిక వారసత్వాన్ని వేడుక జరుపుకోవడానికి తోడ్పడిందన్నారు.భారతదేశం అంతటా ఉపాధి పొందగల వేలాది మంది యువతకు నైపుణ్యాన్ని పెంపొందించే లక్ష్యంతో సమర్ధ్ పనిచేస్తుందని చెప్పారు.

# నేత కార్మికుల సమస్యల పరిష్కారానికి ప్రభుత్వం ప్రత్యేక్ కార్యాచరణ

**టంగుటూరి జయంతి వేడుకలలో చేనేత, జౌళిశాఖ ముఖ్య కార్యదర్శి సునీత**





**విజయవాడ, ఆగస్టు 23 ( ఆంధ్రపత్రిక):**చేనేత కార్మికుల సమస్యలను పరిష్కరించే క్రమంలో రాష్ట్ర ప్రభు త్వం ప్రత్యేక కార్యాచరణను అమలు చేయనుందని చేనేత, జౌళి శాఖ ముఖ్య కార్యదర్శి కె.సునీత తెలిపారు. బాపట్ల జిల్లా ఐల వరం గ్రామంలోని ఖాదీ గ్రామోద్యోగ సంఘం ఆవరణలో ఆంధ్ర రాష్ట్ర తొలి ముఖ్యమంత్రి టంగుటూరి ప్రకాశం పంతులు జయం తి వేడుకలను ఘనంగా నిర్వహించారు. కార్యక్రమానికి ముఖ్య అతిథిగా హాజరైన సునీత మాట్లాడుతూ నేత కార్మికులకు చేతి నిండా పని కల్పించాలన్న ధ్యేయం మేరకు కృషి జరుగుతు ంద న్నారు. యువత సైతం నేత వస్త్రాలను విరివిగా ఆదరిస్తున్నారని, ఇటీవల ముగిసిన జాతీయ చేనేత వస్త్ర ప్రదర్శనలో రూ.2 కోట్లకు మించి విక్రయాలు జరగటమే ఇందుకు నిదర్శనమన్నారు. చేనేత జౌళి శాఖ కమీషనర్ జి. రేఖారాణి మాట్లాడుతూ చేనేత, ఖాదీ ఉత్పత్తుల విక్రయాల పెంపుకు పెద్ద ఎత్తున ప్రదర్శనలు నిర్వహించనున్నామన్నారు. ఖాదీ, గ్రామీణ పరిశ్రమల సంస్థ సిఇఓ విఆర్ విజయ రాఘవ నాయక్ ఖాదీ బోర్డు నేతృత్వంలో అమలవుతున్న వివిధ పథకాలను గురించి వివరించారు. ఖాదీ పరిశ్రమకు కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలు రాయితీలు అందిస్తున్నాయని, వాటిని సద్వినియోగం చేసుకుని ఆర్ధిక స్వావలంబన దిశగా ముందడుగు వేయవచ్చని తెలిపారు. చేనేత జౌళి శాఖ సంయిక్త సంచాలకులు కన్నబాబు, స్ధానిక ప్రజాప్రతినిధులు కార్యక్రమంలో పాల్గొన్నారు. కార్యక్రమంలో భాగంగా ఐలవరం గ్రామంలోని ప్రాధమిక చేనేత సహకార సంఘం, కనగాల గ్రామంలోని డైయింగ్ యూనిట్, ఇసుకపల్లి ప్రాధమిక చేనేత సహకార సంఘం, చెరుకుపల్లి గ్రామంలోని ఆరుంబాకా ప్రాధమిక చేనేత సహకార సంఘంలను సునీత, రేఖారాణి తదితరులు పరిశీలించారు. అక్కడి వర్క్ షడ్లను పరిశీలించి కార్మికులతో ముఖాముఖి సమావేశమై సమస్యలను అడిగి తెలుసుకున్నారు.

# ఆగస్ట్ 25 నుంచి జీ తెలుగు సీరియల్స్ ఇక నుంచి ప్రతిరోజూ..

## సాయంత్రం 6 గంటల నుంచి రాత్రి 9 గంటల వరకు, తప్పక చూడండి!




**కర్నూల్, ఆగస్టు 23 ( ఆంధ్రపత్రిక):** తెలుగు ప్రేక్షకుల కు అంతులేని వినోదం అందించడంలో ముందుండే జీ తెలుగు మరో సర్‌ప్రైజ్‌తో వస్తోంది. ప్రేక్షకుల ఆదరాభి మానాలతో విజయవంతంగా కొన సాగుతున్న సీరియల్స్ ని ఇక నుంచి ఆదివారం కూడా సిద్ధమైంది. సోమవారం నుంచి శనివారం వరకు సాయంత్రం 6 గంటల నుంచి 9 గంటల వరకు ప్రసారమయ్యే సీరియల్స్ అన్నీ ఆగస్ట్ 25 నుంచి ఆదివారం కూడా ప్రసారం అవుతాయి. చిరంజీవి లక్ష్మీ సౌభాగ్యవతి, మా అన్నయ్య, నిండు నూరే ళ్ళ సావాసం, మేఘసందేశం, పడమటి సంధ్యారాగం, త్రినయని సీరియల్స్ ఇకనుంచి ఆదివారం కూడా తమ అభిమానులను అలరిస్తాయి. చిరంజీవి లక్ష్మీ సౌభాగ్యవతి సాయంత్రం 6 గంటలకు, మా అన్నయ్య 6:30 గంటల కు, నిండు నూరేళ్ళ సావాసం రాత్రి 7 గంటలకు, మేఘసందేశం 7:30 గంట లకు, పడమటి సంధ్యారాగం 8 గంటలకు, త్రినయని 8:30 గంటలకు ప్రసారం కానున్నాయి. ఈ నాన్ స్టాప్ సీరియల్ ఎంటర్టైన్మెంట్ ఈ వారం నుంచే ప్రారంభమవుతోంది. అశేష ప్రేక్షకాభిమానం పొందుతున్న ఈ ఆరు సీరియల్స్ ఇక నుంచి ప్రతిరోజూ ప్రేక్షకులను అలరించనున్నాయి. మధ్యాహ్నం సీరియల్స్ మాత్రం యథాతథంగా సోమవారం నుంచి శనివారం వరకు వాటి సమయాల్లో ప్రసారమై ప్రేక్షకులను అలరిస్తాయి.ఈ నాన్ స్టాప్ సీరియల్ ట్రీట్‌తో పాటు ఈ ఆదివారం మధ్యాహ్నం 3 గంటలకు బ్లాక్ బస్టర్ హిట్ పిండం వరల్డ్ టెలివిజన్ ప్రీమియర్ ను కూడా అందిస్తోంది జీ తెలుగు. థియేటర్స్ లో విపరీతమైన రెస్పాన్స్ తెచ్చుకున్న ఈ సినిమా ఆకట్టుకునే కథ, కథనం, అద్భుతమైన తారాగణంతో బుల్లితెర ప్రేక్షకులను అలరించేందుకు వస్తోంది. ఈ ఆదివారం నుంచి వారం వారం నాన్‌స్టాప్ సీరియల్స్‌తో పాటు సరికొత్త సినిమాలను ఆస్వాదించేందుకు మీరూ సిద్ధంకండి!

# ఏపీ తెలంగాణల్లో ఉత్పత్తి, పంపిణీని పెంచిన పిడిలైట్ రాఫ్




**విజయవాడ, ఆగస్టు 23 ( ఆంధ్రపత్రిక):** పిడిలైట్ ఇండస్ట్రీస్ నుండి ప్రముఖ టైల్స్ ఎడ్హెసివ్ బ్రాండ్ అయిన రాఫ్ హైదరాబాద్ సమీ పంలోని జడ్చర్లలో తమ కొత్త తయారీ కేంద్రాన్ని ప్రారంభించింది. ఆంధ్రప్రదేశ్, తెలంగాణ, ఈశాన్య కర్ణాటక మార్కెట్లలో అధిక నాణ్యత గల టైల్ ఎడ్హెసివ్ ఉత్పత్తుల కోసం పెరుగుతున్న డిమాండ్లను తీర్చడానికి ఈ సదుపాయం తోడ్పడనుంది. పిడిలైట్ ఇండస్ట్రీస్ లిమిటెడ్ మేనేజింగ్ డైరెక్టర్ భరత్ పూరి ఈ సందర్భంగా మాట్లాడుతూ, "ఆంధ్రప్రదేశ్, తెలంగాణ మార్కెట్‌లలో ప్రీమియం, ప్రత్యేక ఉత్పత్తులకు డిమాండ్ పరంగా స్థిరమైన పెరుగుదలను మేము గమనించాము. వినియోగదారులకు మేలైన ఎడ్హెసివ్ పదార్థాలను అందించడం, తయారీని మార్కెట్‌లకు చేరువ చేయడం మా లక్ష్యం" అని అన్నారు.

# కృష్ణా నది జలాలు పరిరక్షించేందుకు ఎ.పి ప్రభుత్వం చెక్ డ్యామ్ నిర్మాణలు చేపట్టాలి

**రిపబ్లికన్ పార్టీ ఆఫ్ ఇండియా(ఏ)జాతీయ కార్యదర్శి పేరం శివ నాగేశ్వరరావు గౌడ్**




**విజయవాడ, ఆగస్టు 23 ( ఆంధ్రపత్రిక):** కృష్ణా నది జలాలు పరిరక్షించేందుకు ఎ.పి ప్రభుత్వం చెక్ డ్యామ్ నిర్మాణలు చేపట్టాలని రిపబ్లికన్ పార్టీ ఆఫ్ ఇండియా(ఏ)జాతీయ కార్యదర్శి పేరం శివ నాగేశ్వరరావు గౌడ్ అన్నారు గాంధీనగర్ ప్రెస్ క్లబ్ లో విలేకరుల సమావేశం అయన మాట్లాడుతూ కృష్ణా నదిలో అవనిగడ్డ నుండి చెక్ డ్యాములు కట్టాలని, దానివల్ల భూగర్భ జల మట్టం పెరుగుతుందని, భూమి లో నీరు శాతం పెరిగి పంట పొలాలు సస్యశ్యామలం అవుతాయని, లక్షల క్యూసెక్కుల నీరు వృధాగా సముద్ర గర్భంలో కలిసి పోతుందని, వాటిపై సీఎం స్పందించాలి అన్నారు.భారతదేశంలోని విజయవాడలో భారత రాజ్యాంగ నిర్మాత అంబేద్కర్ విగ్రహం ఉందని, దానిని కొన్ని అసాంఘిక శక్తులు దాడి చేశాయని, దానిపై ముఖ్యమంత్రి ప్రేక్షక పాత్ర వహిస్తున్నారని, డిజిపి ఏం చేస్తున్నారని, దోషులను కఠినంగా శిక్షించాలనీ తెలిపారు. అనకాపల్లి సమీపంలో అచ్యుతాపురం ఫార్మా ఫ్యాక్టరీలో జరిగిన సంఘటన చాలా బాధాకరంగా ఉందని బాధ్యులైన వారిపై కఠినమైన చర్యలు తీసుకోవాలని చనిపోయిన వారికి కోటి రూపా యలు క్షతగాత్రు లకు 50 లక్షలు నష్టపరిహారం ఇవ్వాలని చనిపో యిన మృతుల పిల్లలకి ఫార్మ కంపెనీలో భార్యకి కానీ వారి పిల్లలకు గాని ఉద్యోగ అవకాశం కల్పించాలని అన్నారు. ఎస్సీ,ఎస్టీ లపై దాడులు, అత్యాచారాలు జరగకుండా అట్రాసిటీ యాక్ట్ లు పెట్టాలని,ఈ విషయాలన్నిటిమీద సీఎం స్పందించి మాకు ఇంటర్వ్యూ ఇవ్వాలని లేకపోతే 10,15 రోజులలో నిరాహారలి లిదీక్షలు చేస్తామని అన్నారు ఈ సమావేశంలో కొమ్మారెడ్డి బ్రహ్మానందరెడ్డి, ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర అధ్యక్షులు,వక్కదారు శ్రీనివాస్, రాష్ట్ర వైస్ ప్రెసిడెంట్,షేక్ సంజీద్, తది తరులు పాల్గొన్నారు.

# అన్నా క్యాంటీన్‌కు విరాళం అందజేత



**అద్దంకి,ఆగస్టు 23 ( ఆంధ్రపత్రిక):** పట్టణంలోని ఎన్.ఎస్.పి కార్యాలయం నందు ఉన్న అన్న క్యాంటీన్ కు నాగులపాడు గ్రామానికి చెందిన కుంచాల లక్ష్మీనారాయణ అక్క తన్నీరు శివకుమారి 10వ వర్ధంతి సందర్భంగా అన్న కాంటీన్ కి 600 మందికి భోజనానికి అయ్యే ఖర్చును విరాళం అందచేశారు నిర్వాహకులు మాట్లాడుతూ పేదల ఆకలి తీర్చే అన్నా క్యాంటీన్ కు విరాళం అందజేయడం అభినందనీయం అన్నారు ఈ కార్యక్రమంలో కుంచాల లక్ష్మి నారాయణ అంకం నాగరాజు తదితరులు పాల్గొన్నారు .

# అక్రమంగా అరెస్టు చేసిన మాల మహానాడు నాయకులను వెంటనే విడుదల చేయాలి

**మాల మహానాడు రాష్ట్ర ఉపాధ్యక్షుడు గోగులమూడి రాజు డిమాండ్**




**విజయవాడ, ఆగస్టు 23 ( ఆంధ్రపత్రిక):** శుక్రవారం కోనసీమ పర్యటనకు వచ్చిన ఆంధ్రప్రదేశ్ ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడుకు వినతి పత్రం సమర్పించడానికి వెళ్లిన డా.బి.ఆర్ అంబేద్కర్ కోనసీమ మాల మహానాడు నాయకులు నాతి శ్రీనివాసరావు, జల్లి శ్రీనివాసరావు, గల్లా రాజేంద్ర, కుంచె బాబు తదితరులను అక్రమంగా అరెస్టు చేసి ఆత్రేయపురం పోలీస్ స్టేషన్ లో నిర్బంధించడాన్ని తీవ్రంగా ఖండిస్తున్నామని వారిని వెంటనే విడుదల చేయాలని మాల మహానాడు రాష్ట్ర ఉపాధ్యక్షుడు గోగులమూడి రాజు డిమాండ్ చేశారు.

శుక్రవారం ఆయన ఒక ప్రకటనలో మాట్లాడుతూ అంబేద్కర్ కోనసీమ జిల్లా కొత్తపేట మండలం వానపల్లి లో శుక్రవారం ముఖ్యమంత్రి కి వర్గీకరణ పై వినతి పత్రం ఇవ్వటానికి వెళితే అరెస్టు చేయడం దారుణమని ప్రజాస్వామ్య బద్దంగా ఉద్యమించే మా నాయకులను అక్రమంగా అరెస్ట్ చేసి నిర్బంధించాలని చూస్తే తీవ్రంగా ఉద్యమిస్తామని పేర్కొన్నారు .

# సమస్యలు లేని గ్రామాలుగా తీర్చిదిద్దడమే ప్రభుత్వ ధ్యేయం

## నూజివీడు నియోజకవర్గంలో 20 కోట్ల రూపాయలతో ఉపాధిహామీపనులు - రమణక్కపేట గ్రామ సభలో పాల్గొని గ్రామస్తుల సమస్యలు తెలుసుకున్న రాష్ట్ర మంత్రి కొలుసు పార్థసారధి



**నూజివీడు, ఆగస్టు 23, (ఆంధ్రపత్రిక):** .మహాత్మాగాంధీ జాతీయ గ్రామీణ ఉపాధిహామీ పథకం కింద రూ. 20 కోట్ల తో నూజివీడు నియోజకవర్గంలోని అన్ని గ్రామాలను అభివృద్ధి పరుస్తామని రాష్ట్ర గృహ నిర్మాణ శాఖ, సమాచార పౌర సంబంధాల శాఖ మంత్రి కొలుసు పార్థసారధి వెల్లడించారు. ముసునూరు మండలం రమణక్కపేట గ్రామ సచివాలయం వద్ద నిర్వహించిన గ్రామ సభలో రాష్ట్ర మంత్రి పార్థసారధి పాల్గొన్నారు. తొలుత మహాత్మాగాంధీ చిత్రపటానికి పూల మాల వేసి నివాళులు అర్పించారు. అనంతరం స్వర్గీయ టంగుటూరు ప్రకాశం పంతులు జయంతి సందర్భంగా వారి చిత్రపటానికి పూలమాల వేసి నివాళులు అర్పించారు. అనంతరం గ్రామ సచివాలయ ప్రాంగణంలో మొక్కలు నాటారు. గ్రామ సభలో ఉపాధిహామీ, ఇతర గ్రామ సమస్యలపై ప్రజల నుంచి అందిన వినతులను స్వీకరించారు. అందుకు సంబంధించి పరిష్కార చర్యలకోసం సంబంధిత అధికారులను మంత్రి ఆదేశించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ గ్రామ ప్రజల సమస్యలు పరిష్కరిండమే ధ్యేయంగా తాము కృషిచేస్తామన్నారు. గ్రామాల అభివృద్ధికి దోహదం చేసే 87 రకాల పనులను ఉపాధిహామీ కింద చేపట్టుకోవచ్చున్నారు. ఈ పథకం ఎంతో గొప్ప పథకం అని ఆయన పేర్కొంటూ పేదవారికి ఉపాధికల్పించడమే కాకుండా మెటీరియల్ కాంపోనెంట్ కింద అందే నిధులతో గ్రామాభివృద్ధిని చేసుకునే అవకాశం ఉందన్నారు. ఈ దృష్ట్యా అర్హులైన వారందరికి జాబ్ కార్డులు అందించి వారికి నూరు రోజులు పని ఖచ్చితంగా కల్పించవలసిన బాధ్యత అధికారులపై ఉందన్నారు. రమణక్కపేటలో 88 పనలు గుర్తించారని వాటిలో 56 సిసి రోడ్లు, 13 సిసి డ్రైన్లు, 5 పంటకాలువల పూడిగతీత పనులు ఉన్నాయన్నారు. గ్రామంలోని దళితవాడల్లో ఒక వారం రోజుల్లో త్రాగునీటి సౌకర్యాన్ని పనులు పూర్తిచేయాలని మంత్రి ఆదేశించారు. ఉపాధిహామీపథకం అమల్లో ఏమైనా అవకతవకలు చోటుచేసుకుంటే సంబంధిత బాధ్యులపై చర్యలు తప్పవని ఆయన హెచ్చరించారు. జాబ్ కార్డులు వున్నా కొంతమందికి పనిచూపించలేదని ఇందుకు కారణాలను తెలియజేయాలని సంబంధిత సిబ్బందిని నిలదీసారు. అర్హులైన ప్రతిఒక్కరికి జాబ్ కార్డులు ఇవ్వవలసిందేనని దానితోపాటు వేతనాలు, వారి ఖాతాలకు జమ అయ్యేలా పరిశీలించుకోవల్సిన అవసరం ఉందన్నారు. నూజివీడు డివిజన్ లో ఫారెస్ట్ సరిహద్దులను రెవిన్యూ, ఫారెస్టు అధికారులు జాయింట్ సర్వే నిర్వహించి సరిహద్దులు గుర్తించాలన్నారు. వాటిని గుర్తించకుండా ప్రజలపై కేసులుపెట్టి వేధించవద్దని ఆయన హితువుపలికారు. సమావేశంలో నూజివీడు ఆర్డివో వై. భవానీశంకరి, గ్రామ సర్పంచ్ రంగు ధనలక్ష్మీ, యంపిపి దుర్గాభవానీ, జనసేన నాయకులు బర్మా ఫణిబాబు, యంపిడివో జి. రాణి, తహశీల్దారు రాజ్ కుమార్, ఎపిడి శ్రీదేవి, డిఎల్ పివో సుందరి, పంచాయితీ కార్యదర్శి ప్రసాద్, స్థానిక అధికారులు నాయకులు పాల్గొన్నారు.

---

### వైసిపి ప్రభుత్వం గ్రామాలను సర్వ నాశనం చేస్తే కూటమి ప్రభుత్వం గ్రామాలను

# ఆదర్శ గ్రామాలుగా తీర్చి దిద్దే విధంగా పని చేస్తుంది

### - ఎమ్మెల్యే భాష్యం ప్రవీణ్





**పెదకూరపాడు, ఆగస్టు 23 (ఆంధ్రపత్రిక):** పెదకూరపాడు మండలం కేంద్రంలో జరిగిన గ్రామ సభలో పాల్గొన్న ఎంపి లావు కృష్ణ దేవరాయలు , ఎమ్మెల్యే భాష్యం ప్రవీణ్ ,తెలుగుదేశం పార్టీ పల్నాడు జిల్లా అధ్యక్షులు కొమ్మాలపాటి శ్రీధర్ ప్రజల భాగస్వామ్యంతోనే గ్రామాలు అభివృద్ధి చెందుతాయని నరసరావుపేట పార్లమెంటు సభ్యులు లావు శ్రీకృష్ణదేవరాయలు నియోజకవర్గ కేంద్రమైన పంచాయతీ కార్యాలయం వద్ద శుక్రవారం గ్రామసభ నిర్వహించారు. ఈ సందర్భంగా శ్రీకృష్ణదేవరాయలు మాట్లాడుతూ పెదకూరపాడు రైల్వే స్టేషన్ లో ఎక్స్ప్రెస్ రేపల్లె ఎక్స్ప్రెస్ చేస్తాను అని అన్నారు. పెదకూరపాడు శాసనసభ్యులు భాష్యం ప్రవీణ్ మాట్లాడుతూ గ్రామాలలో పేరుకుపోయిన సమస్యలను పరిష్కరించే విధంగా ప్రభుత్వం గ్రామ సభలు నిర్వహిస్తుందన్నారు. పల్లెసీమలే ప్రజాస్వామ్యానికి పట్టుకొమ్మలు అన్న పూజ్య బాపూజీ అడుగుజాడల్లో రాష్ట్ర ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు పాలన సాగిస్తున్నారని అన్నారు. ఉపాధి హామీ పథకం పనులు నిర్ధారించుకోవడంతో పాటు గ్రామాల్లోని రోడ్లు, త్రాగునీరు, మురుగునీటి పారుదల వంటి సమస్యల పై అందరూ చర్చించి పరిష్కరించుకోవాలన్నారు.ప్రభుత్వం ఏమి చేస్తుంది ఎన్ని నిధులు ఇస్తోంది వాటితో ఏం అభివృద్ధి కార్యక్రమాలు చేసుకోవచ్చు వంటి అంశాలపై గ్రామ సభల్లో చర్చ జరుగుతుందని ప్రతి ఒక్కరు కూడా గ్రామ అభివృద్ధికి తమ వంతు సహకారాన్ని అందించాలని అన్నారు.గ్రామాల అభివృద్ధితోనే రాష్ట్రాలు ఆ తర్వాత దేశం అభివృద్ధి చెందుతుందని స్వయం పాలిత ప్రాంతాలుగా గ్రామాలు అభివృద్ధి చెందాలంటే గ్రామ సభల్లో పాల్గొని తమ తమ అవసరాలు చెప్పి వాటి పరిష్కార మార్గాలు కనుగొనాల్సిన బాధ్యత ప్రతి ఒక్కరి పై ఉందన్నారు. గత ఐదు సంవత్సరాలుగా జగన్ ఆర్థిక విధ్వంసాన్ని సృష్టించి రాష్ట్రాన్ని సర్వనాశనం చేశారన్నారు.రానున్న రోజుల్లో నియోజకవర్గంలోని అన్నీ గ్రామాలకు త్రాగు,సాగు నీరు అందేలా కృషి చేస్తామన్నారు. పల్నాడు జిల్లా టిడిపి అధ్యక్షులు కొమ్మలపాటి శ్రీధర్ మాట్లాడుతూ నాడు ఎన్టీఆర్ పరిపాలనను ఆదర్శంగా తీసుకున్న చంద్రబాబు నాయుడు ప్రజల సంక్షేమం అభివృద్ధి లక్ష్యంగా పాలన కొనసాగిస్తున్నారని పాలన కొనసాగిస్తున్నారని అన్నారు. 85% శాతం నియోజకవర్గంలో సిమెంట్ రోడ్లు టిడిపి పనులను వేసామని అన్నారు. ఈ కార్యక్రమంలో జి డి సి సి బ్యాంక్ మాజీ డైరెక్టర్ ఎన్ వివిఎస్ వరప్రసాద్, మండల టిడిపి అధ్యక్షులు అర్తిమల్ల రమేష్, తెలుగు రైతు జిల్లా ప్రధాన కార్యదర్శి భాష్యం ఆంజనేయులు గ్రామ సర్పంచ్ గుడిపూడి రాజు, మాజీ ఎంపీపీలు గల్లా బాబురావు, బెల్లంకొండ రామగోపాల్ రావు ,టిడిపి నేతలు షేక్ ముంతాజ్, వైస్ ఎంపీపీ షేక్ శాంద్బాషా , షేక్ అజ్మల్ల దోమ పిడి జోసఫ్ తదితరులు పాల్గొన్నారు. ముందుగా ఎంపీ శ్రీకృష్ణదేవరాయలు, మాజీ ఎమ్మెల్యే కొమ్మాలపాటి శ్రీధర్, ఎమ్మెల్యే భాష్యం ప్రవీణ్ లను విశాల వాళ్ళతో ఘనంగా సత్కరించారు తొలుత మహాత్మా గాంధీ చిత్రపటానికి పూలమాలలు వేసి ఘనంగా నివాళులర్పించారు.

---

# త్వరలోనే 17,500 కి.మీ. సీసీ రోడ్లు, 10 వేల కి.మీ. డ్రైనేజీల నిర్మాణం

### నాదెండ్లలో గ్రామసభలో పాల్గొన్న ప్రత్తిపాటి పుల్లారావు





**నాదెండ్ల, ఆగస్టు 23 (ఆంధ్రపత్రిక):** గ్రామాల రూపురేఖలు మార్చేలా రాష్ట్రవ్యాప్తంగా త్వరలోనే 17,500 కి.మీ. మేర సీసీ రోడ్లు, 10 వేల కి.మీ. డ్రైనేజీల నిర్మాణమే ప్రభుత్వం లక్ష్యంగా పెట్టుకుందని తెలిపారు మాజీమంత్రి, తెలుగుదేశం పార్టీ చిలకలూరిపేట ఎమ్మెల్యే ప్రత్తిపాటి పుల్లారావు. ముఖ్యమంత్రి చంద్రబాబు, ఉప ముఖ్యమంత్రి పవన్ కల్యాణ్ ఆ దిశగా స్పష్టమైన కార్యాచరణ కూడా రూపొందించారన్నారు. దేశ చరిత్రలోనే కనీవినీ ఎరగని రీతిలో ఆంధ్రప్రదేశ్‌వ్యాప్తంగా అన్ని గ్రామ పంచాయతీల్లో ఒకే సారి గ్రామసభలు నిర్వహించడం అందుకు నాందిప్రస్తావనగా పేర్కొన్నారు ప్రత్తిపాటి. శుక్రవారం చిలకలూరిపేట నియోజకవర్గం నాదెండ్ల గ్రామసభలో ఆయన స్వయంగా పాల్గొన్నారు. గ్రామసభల్లో ప్రజా ఆమోదం పొంది గ్రామాభివృద్ధికి కావాల్సిన పనులను గ్రామసభలోనే ఆమోదించాలని తీర్మానించడం జరిగిందన్నారు. ఆమేరకే చిలకలూరిపేట నియోజక వర్గంలో అన్ని గ్రామాల్లో గ్రామసభలు నిర్వహించామన్నారు. ఇందుకు పూర్తివిరుద్ధమైన రీతిలో పాలన సాగించిన మాజీ సీఎం జగన్ రెడ్డి పంచాయతీలు, స్థానిక సంస్థలను నిర్వీర్యం చేశారన్నారు. పంచాయతీరాజ్ వ్యవస్థకు వచ్చిన రూ.13 వేల కోట్ల నిధులను పక్కదారి పట్టించి గ్రామాల్లో బ్లీచింగ్‌కి కూడా డబ్బులు లేకుండా చేశారని, పారిశుద్ధ్య పనులు, వీధి దీపాలు వెలిగేందుకు అవకాశం లేకుండా చేశారన్నారు. రహదారులు, డ్రైనేజీ వ్యవస్థలనైతే గాలికి వదిలేశారని ఆవేదన వ్యక్తం చేశారు. అందుకే తిరిగి గ్రామ సీమలను పునరుత్తేజం చేయడానికి, గ్రామ స్వరాజ్యాన్ని తీసుకురావడానికి, పల్లెల్లో ఒక మంచి ఆలోచన విధానంలో మార్పు తీసుకురావడానికి గ్రామసభలు నిర్వహిస్తున్నారన్నారు. సిమెంట్ రహదారులు, సైడ్ కాల్వల నిర్మాణంతో పాటు పారిశుద్ధ్యం, రాత్రిపూట విధిగా వీధి దీపాలు వెలగడానికి కావాల్సిన నిధులను విడుదల చేసి గ్రామసీమలు బాపూజీ కలలు కన్న గ్రామస్వరాజ్యం కలలు నిజం చేసేందుకు గ్రామసభలు నిర్వహించడం జరిగిందన్నారు. చంద్రబాబు 2014-19లో అధికారంలో ఉన్నప్పుడు లోకేష్ నాయకత్వంలో 25 వేల కిలోమీటర్ల సీసీ రోడ్లు వేయడం జరిగిందన్నారు. అలానే ఇప్పుడు 2014-19లో ఉన్న అన్ని పథకాలను తీసుకురావడం జరుగుతుందన్నారు. అలానే గ్రామసభల నిర్వహణ ద్వారా అధికారుల్లో జవాబుదారీతనం, అవినీతికి నిర్మూలనకు కూడా అవకాశం ఏర్పడుతుందని ఆశాభావం వ్యక్తం చేశారు. ప్రజలకు స్వేచ్ఛగా మాట్లాడే అవకాశం వచ్చిందని, అధికారులు కూడా బాధ్యతగా పనిచేస్తారన్నారు. గాడితప్పిన రాష్ట్రాన్ని తిరిగి ప్రగతిపథంలో నడిపించేందుకే చంద్రబాబు, పవన్‌కల్యాణ్ శ్రమిస్తున్నారన్నారు. ఉపాధి హామీ పథకం పని దినాలు పెంచితే రైతులు, పేదలు బాగుపడతారన్నారు. పంచాయతీల్లో వైసీపీ పార్టీ వారే 70 % అప్రజాస్వామిక పద్ధతుల్లో గెలిచారని, తర్వాత వాళ్లతో పాటు వైకాపా ఎంపీటీసీలు, ఎంపీపీలు దిక్కు లేకుండా పోయారన్నారు. అప్పులు పాలైపోయారని, ఆత్మహత్య చేసుకునే విధంగా జగన్‌రెడ్డి చేశారని మండిపడ్డారు. చంద్రబాబు ముఖ్యమంత్రి కాగానే పవన్‌కల్యాణ్ కృషితో పంచాయతీలకు రూ.990 కోట్లు, మున్సిపాలిటీలకు రూ.454 కోట్లు విడుదల చేశారన్నారు. గ్రామ సీమలను తిరిగి అభివృద్ధి పథంలో తీసుకెళ్లాలని, గ్రామ సీమలు బాగుండాలని నిధులు విడుదల చేశారన్నారు. ఉపాధి హామీ పథకం పని దినాల మీదనే గ్రామాలు అభివృద్ధి చెందుతాయని, నాదెండ్లకే రూ.55 లక్షలు వచ్చాయన్నారు.

చిలకలూరిపేట నియోజకవర్గం నుంచి రూ.100 కోట్ల ప్రతిపాదనలు పంపామన్నారు. అవన్నీ వస్తే ఇంకా ఏ గ్రామంలో కూడా తమకు రహదారి లేదు డ్రైనేజీ లేదు డొంక లేదనే సమస్య రాదన్నారు. బ్లీచింగ్ పౌడర్, విద్యుత్ బిల్లులకు కూడా డబ్బులు లేవని జగన్‌రెడ్డి మొత్తం దారి మళ్లించారన్నారు. నియోజక వర్గంలో ప్రతి ఎకరానికి నీరు అందించాలనే ఎత్తిపోతల పథకాల మరమ్మతులకు అంచనాలు రూపొందించామన్నారు. ముఖ్యమంత్రి చంద్రబాబును అడిగి వీలైనంత వరకు నిధులు తీసుకొస్తము అని ఆయన అన్నారు.

---

## ప్రకాశం పంతులు జయంతి సందర్భంగా వ్యాసరచన పోటీలు



**అద్దంకి, ఆగస్టు 23(ఆంధ్రపత్రిక):** శుక్రవారం జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల తిమ్మాయపాలెం నందు టంగుటూరి ప్రకాశం పంతులు జయంతి సందర్భంగా వారి జీవిత చరిత్రపై విద్యార్థులకు వ్యాసరచన పోటీలు నిర్వహించారు ప్రధానోపాధ్యాయులు పి.గంగాధర్ మాట్లాడుతూ టంగుటూరి ప్రకాశం పంతులు సుప్రసిద్ధ స్వాతంత్ర్య సమర యోధుడు ఆంధ్ర రాష్ట్రానికి మొదటి ముఖ్యమంత్రి నిరుపేద కుటుంబంలో పుట్టి వారాలు చేసుకుంటూ చదువుకుని ఆంధ్ర రాష్ట్ర మొదటి ముఖ్యమంత్రి అయ్యాడు 50 దశకాల్లో ఆంధ్ర రాజకీయాల్లో ప్రముఖంగా వెలుగొందిన వ్యక్తుల్లో ప్రకాశం ఒకరు . ప్రత్యేకాంధ్ర రాష్ట్ర సాధనలో నిర్ణాయక పాత్ర పోషించాడు. మద్రాసులో సైమన్ కమిషన్ వ్యతిరేక ప్రదర్శనలో తుపాకి కెదురుగా గుండెనుంచి ఆంధ్రకేసరి అని పేరు పొందినవాడు స్వాతంత్ర్య సమరయోధునిగా ప్రకాశం యొక్క ఉత్తరదాయిత్వం నేటికీ ఆంధ్ర దేశములో వెలుగొందుతూ ఉంటుంది అని అయన గూర్చి కొనియాడారు ప్రకాశం పంతులు యొక్క జీవితం విద్యార్థులకు ఏ విధంగా ఆదర్శంగా ఉంటుంది అంశంపై పాఠశాలలో 8 9 10 తరగతిలో విద్యార్థులకు వ్యాసరచన పోటీలు నిర్వహించి వారిలో విజేతలకు బహుమతులు ఇవ్వడం జరిగినది ఈ కార్యక్రమంలో ఉపాధ్యాయులు విద్య కమిటీ చైర్మన్ పాల్గొనడం జరిగింది.

## నూతన వధువు వరులను ఆశీర్వదించిన వై ఎస్ ఆర్ సిపి ఇన్ ఛార్జి పాణెం హనిమిరెడ్డి



**అద్దంకి, ఆగస్టు 23(ఆంధ్రపత్రిక):** శుక్రవారం మండలంలోని మైలవరం గ్రామపంచాయితీ పరిధిలోని ఏలేశ్వరవారిపాలెం గ్రామం నందు పెద్దపూడి వారి వివాహానికి హాజరై నూతన వధూవరులు కిషోర్ వెడ్స్ భవాని లను నిన్న వివాహం చేసుకున్న నూతన దంపతులు అశోక్ మాధవి లను ఆశీర్వదించిన అద్దంకి నియోజకవర్గ వైఎస్ఆర్సీపీ ఇంఛార్జి పానెం చిన్న హనిమి రెడ్డిఈ కార్యక్రమంలో స్థానిక సర్పంచ్, వైఎస్ఆర్సీపీ నాయకులు కార్యకర్తలు పాల్గొన్నారు.

---

# 75 త్యాళ్ళూరు హైస్కూల్లో ఘనంగా జాతీయ అంతరిక్ష దినోత్సవం





**పెదకూరపాడు, ఆగస్టు 23 (ఆంధ్రపత్రిక):** పెదకూరపాడు మండలం 75త్యాళ్ళూరు జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో శుక్రవారం చంద్రయాన్ 3 చంద్రునిపై విజయవంతంగా దక్షిణ ధ్రువం వైపు ల్యాండింగ్ అయిన సందర్భంను గుర్తు చేసుకుంటూ జాతీయ అంతరిక్ష దినోత్సవంను ఘనంగా జరిపారు.విద్యార్థులు తయారు చేసిన ఉపగ్రహ నమూనాలు, వారు ఏర్పాటు చేసిన ఎగ్జిబిషన్ పలువురిని ఆకర్షించింది.అంతరిక్ష పరిశోధనలపై,అంతరిక్ష సాంకేతికత ప్రయోజనాలపై విద్యార్థుల్లో ఆసక్తిని పెంపొందించే విధంగా కార్యక్రమాలను రూపకల్పన చేశారు.ఇస్రో చంద్రయాన్-3 ల్యాండర్ ను,రోవర్ ను చంద్రుని పై విజయవంతంగా ల్యాండ్ చేయడం ద్వారా సాంకేతిక పరిజ్ఞానంలో ఒక మైలురాయిను చేరుకుందని ప్రధానోపాధ్యాయులు ఎ. శ్రీనివాస రెడ్డి పేర్కొన్నారు.చంద్రయాన్-3 మిషన్ 2023 ఆగస్టు 23న చంద్రుని ఉపరితలంపై విక్రమ్ ల్యాండర్‌ను సురక్షితంగా ల్యాండింగ్ చేసి, చంద్రునిపై దిగిన నాల్గవ దేశంగా మరియు చంద్రుని దక్షిణ ధ్రువ ప్రాంతానికి సమీపంలో ల్యాండ్ అయిన మొదటి దేశంగా భారత్ అవతరించిందిదని భౌతిక శాస్త్ర ఉపాధ్యాయుడు కె.వి సుబ్బారావు అన్నారు. జాతీయ అంతరిక్ష దినోత్సవం సందర్భంగా విద్యార్థుల సృజనాత్మక శక్తిని ప్రముఖ విద్యావేత్త బి.శివరామయ్య అభినందించి శుభాకాంక్షలు తెలిపారు.ఈ కార్యక్రమంలో హెచ్.ఎం ఎ.శ్రీనివాస రెడ్డి, ఎస్.ఎంసి చైర్మన్ జి.పున్నారావు, భౌతిక శాస్త్ర ఉపాధ్యాయుడు కె.వి సుబ్బారావు,ఇతర ఉపాధ్యాయులు,విద్యార్థులు పాల్గొన్నారు.

---

# రైతులు స్థానిక వనరులతో సుస్థిర ప్రకృతి వ్యవసాయం






**పెదకూరపాడు, ఆగస్టు 23 (ఆంధ్రపత్రిక):** వ్యవసాయానికి పశువులు అనుబంధంగా ఉన్నపుడే పాడి పంటలు సమృద్ధిని సాధిస్తాయని,,రైతులు స్థానిక వనరులతో సుస్థిర ప్రకృతి వ్యవసాయం చేయడం అలవర్చుకోవాలని రిటైర్డు డి డి ఎ బి.శ్యాంసుందర్ రెడ్డి తెలిపారు.శుక్రవారం 75త్యాల్లూరు రైతు సేవా కేంద్రంలో సుగంధ పంటలపై అవగాహన సదస్సు నిర్వహించారు. పెదకూరపాడు వ్యవసాయాధికారి కే.శాంతి మాట్లాడుతూ పంట మార్పిడి, విత్తన శుద్ధి, వానపాముల ఎరువు, ఘన జీవామృతం,ద్రవ జీవామృతం ఉపయోగాలను వివరించారు. రిటైర్డు ఏ ఓ సాయిబాబు మాట్లాడుతూ నేడు రైతులు శాస్త్ర,సాంకేతిక పరిజ్ఞానంతో పంటలు పండిచాలని, దిగుబడులు సాధించినా పంట నాణ్యత లోపాలు ఉంటున్నాయని , అందుకు భూసార లోపాలు గుర్తించి ,భూసాంద్రతను పెంచుకోవాలని సూచించారు. ఆర్.ఎఫ్.ఏ.ఎన్ జి వో నీలకంఠ మాట్లాడుతూ సుగంధ ద్రవ్య పంటలను జీవవైవిధ్యం పద్ధతుల్లో పండించాలని, ఆయా ఉత్పత్తులకు సర్టిఫికేట్ అందించడం,తద్వారా పంట ఉత్పత్తులకు అధికధర లభిస్తుందని తెలిపారు.రసాయన ఎరువులు,పురుగు మందులు, ట్రైకో డెర్మా విరిడి,పక్షి స్థావరాలు, లింగాకర్షక బట్టలు,మిత్ర పురుగులు,కంచే పంట,బంతి మొక్కలు, ఆముదం చెట్లు ఉపయోగాలగురించి నీలగిరి ఫౌండేషన్ కోఆర్డినేటర్ రత్తయ్య వివరించారు.ఈ కార్యక్రమంలో గ్రామ సర్పంచ్ భూతం నరసయ్య, ఆర్గానిక్ రైతు గుత్తికొండ కోటిరెడ్డి,,అభ్యుదయ రైతు భవనం జయరామిరెడ్డి, పరిసరగ్రామాల రైతులు పాల్గొన్నారు.

---

# పెదకూరపాడు హైస్కూల్లో ఆంధ్ర కేసరి టంగుటూరి ప్రకాశం జయంతి వేడుకలు : హెచ్ఎం రమణ



**పెదకూరపాడు, ఆగస్టు 23 (ఆంధ్రపత్రిక):** పెదకూరపాడు జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో శుక్రవారం ఆంధ్ర రాష్ట్ర తొలి ముఖ్యమంత్రి, స్వాతంత్ర ఉద్యమ నాయకులు, బ్రిటిష్ తుపాకీకి ఎదురు వెళ్లిన వీరుడుగా గుర్తింపు పొందిన టంగుటూరి ప్రకాశం పంతులు జయంతి వేడుకలను ఘనంగా జరిపి ఆయన చిత్రపటా నికి పూలమాలలు వేసి నివాళులు అర్పించారు.ప్రత్యేకాంధ్ర రాష్ట్ర సాధనలో నిర్ణాయక పాత్ర పోషించి,మద్రాసులో సైమన్ కమిషన్ వ్యతిరేక ప్రదర్శనలో తుపాకి కెదురుగా గుండెనుంచి ఆంధ్రకేసరిగా పేరుపొంది స్వాతంత్ర ఉద్యమంలో కీలక పాత్ర పోషించారని ప్రధానోపాధ్యాయులు రమణ పేర్కొన్నారు.తొలి ముఖ్యమంత్రిగా ఆయన పాలనా కాలంలో తిరుపతిలో శ్రీ వేంకటేశ్వర విశ్వ విద్యాలయం స్థాపన,సేద్యపు నీటి ప్రాజెక్టుల నిర్మాణం, విజయవాడ వద్ద కృష్ణా నది పై బారేజి నిర్మాణం మొదలైనవి జరిగాయని వక్తలు కొనియాడారు, ఈ కార్యక్రమంలో ఉపాధ్యాయులు, విద్యార్థులు పాల్గొన్నారు.

---

## ప్రకాశం పంతులు జీవితాన్ని విద్యార్థులు ఆదర్శంగా తీసుకోవాలి

### ఎంఈఓ బి సుధాకర్



**అద్దంకి ఆగస్టు23( ఆంధ్రపత్రిక):** శుక్రవారం చక్రాయపాలెం జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల నందు టంగుటూరి ప్రకాశం పంతులు జయంతి వేడుకలు ఘనంగా నిర్వహించడం జరిగింది. ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా విచ్చేసిన మండల విద్యాశాఖ అధికారి బి.సుధాకర్ మాట్లాడుతూ ప్రకాశం పంతులు జీవిత విశేషాలను విద్యార్థులు ఆదర్శంగా తీసుకోవాలని అన్నారు ప్రకాశం పంతులు అద్దంకిలోని బంధువుల సహాయంతో మిడిల్ స్కూల్ పరీక్ష పాస్ అవటం చదువు పూర్తి చేసిన విషయాలు లండన్ వెళ్లి బారిష్టర్ పట్టా పొందడం మద్రాసులో న్యాయవాద వృత్తిలో విశేషంగా ధనం సంపాదించడం స్వరాజ్య పత్రికను స్థాపించడం లాంటి విశేషాలు వివరించడం జరిగింది పాఠశాల ఇన్చార్జి ప్రధానోపాధ్యాయులు శ్రీ కారుసాల వీరాంజనేయులు మాట్లాడుతూ స్వాతంత్ర్య ఉద్యమంలో సైమన్ కమిషన్ కు వ్యతిరేకంగా ప్రకాశం పంతులు చూపిన ధైర్య సాహసాలను విద్యార్థులకు వివరించారు ముందుగా ప్రకాశం పంతులు చిత్ర పటానికి పూలమాలవేసి నివాళి అర్పించారు ఈ కార్యక్రమంలో పాఠశాల ఉపాధ్యాయిని ఉపాధ్యాయులు సిఆర్పి రమేష్ విద్యార్థులు పాల్గొన్నారు .

---

### ఆంధ్ర రాష్ట్ర తొలి ముఖ్యమంత్రి టంగుటూరి ప్రకాశం పంతులు

# సేవలు చిరస్మరణీయం



**మచిలీపట్నం ,ఆగస్టు 23 (ఆంధ్రపత్రిక):** ఆంధ్ర రాష్ట్ర మొదటి ముఖ్యమంత్రి టంగుటూరి ప్రకాశం పంతులు జయంతి సందర్భంగా శుక్రవారం బ్రాహ్మణ సేవా సంఘం ఆధ్వర్యంలో పరాసుపేట త్రిపుర సుందరి ఫౌండేషన్ కార్యాలయంలో స్వర్గీయ టంగుటూరి ప్రకాశం పంతులు చిత్రపటానికి పలువురు బ్రాహ్మణ ప్రముఖులుఘన నివాళులర్పించారు.

ఈ సందర్భంగా జరిగిన కార్యక్రమాన్ని ఉద్దేశించి బ్రాహ్మణ సేవా సంఘం అధ్యక్షుడు, వేమూరి రామకృష్ణారావు మీడియాతో మాట్లాడుతూ1956లో ఆంధ్ర రాష్ట్రానికి తొలి ముఖ్యమంత్రిగా పని చేసిన ఘనత టంగుటూరి ప్రకాశం పంతులుదే అన్నారు.నేటి యువత టంగుటూరి ప్రకాశం పంతులు జీవితాన్ని ఆదర్శంగా తీసుకోవాలని విజ్ఞప్తి చేశారు.

స్వర్గీయ టంగుటూరి ప్రకాశం పంతులు ఆద ర్శాలను ప్రతి ఒక్కరు స్ఫూర్తిగా తీసుకుని ఆచరించినప్పుడే ఆయనకు మనం ఘన నివాళి అర్పించినట్లు అవుతుంది అన్నారు.ఈ కార్యక్రమంలో బ్రాహ్మణ సేవా సంఘం నాయకులు, వింజమూరి శివరాం, పి. వి. ఫణి కుమార్, మోపర్తి సుబ్రమణ్యం, పి ఎస్ ఎస్ ఆర్ శర్మ, వేమూరి నాగసాయి, కానుకొలను ఫణి కిరణ్ శర్మ, వడ్లమన్నాటి మారుతి దివాకర్, జమ్మలమడక సేతురా మయ్య, కావూరి రాధాకృష్ణమూర్తి, జొన్నలగడ్డ శ్రీరామచంద్రమూర్తి, బృందావనం శ్యాం కుమార్, కందుకూరి సత్యనారాయణ నగేష్ శర్మ, వారణాసి వెంకట శైలజ తదితరులు పాల్గొన్నారు.

# సహజ తాగునీటి వనరులకు పూర్వ వైభవం తేవాలి

## ఇంకుడు గుంతల ద్వారా వర్షం నీటిని రీస్టోర్ చేయాలి

## కలెక్టర్ ఎం.ఎన్. హరేంధిర ప్రసాద్



**విశాఖపట్టణం, ఆగస్టు 23 (ఆంధ్రపత్రిక):** జిల్లాలోని సహజ తాగునీటి వనరుల సంరక్షణకు సమగ్ర ప్రణాళిక రూపొందించి పటిష్ట చర్యలు చేపట్టాలని, వాటికి పూర్వ వైభవం తీసుకురావాలని జిల్లా కలెక్టర్ ఎం.ఎన్.హరేంధిర ప్రసాద్ వివిధ విభాగాలను ఆదేశించారు. భవిష్యత్తులో తాగునీటి అవసరాలకు ఎలాంటి ఇబ్బందులూ కలగకుండా ప్రణాళికాయుత చర్యలు చేపట్టాలని సూచించారు. జిల్లాలోని తాగునీటి వనరుల సంరక్షణ, ఇతర అంశాలపై కలెక్టరేట్ మీటింగు హాలులో వీఎంఆర్డీఏ కమిషనర్ కె.ఎస్. విశ్వనాథన్ తో కలిసి శుక్రవారం సమీక్షా సమావేశం నిర్వహించారు. ప్రతి ఇంటికి ఇంకుడు గుంత ఏర్పాటు చేసి వర్షం నీటిని ఇంకుడు గుంతలో రిస్టోర్ చేయాలని పిలుపునిచ్చారు. జల వనరుల పునరుద్ధరణ, సంరక్షణకు చేపట్టాల్సిన చర్యలపై వివిధ విభాగాల అధికారులకు దిశానిర్దేశం చేశారు. జిల్లాలోని సహజ సిద్ధ తాగునీటి వనరులను, మూల కేంద్రాలను, సరిహద్దులను గుర్తిస్తూ రెవెన్యూ, సర్వే విభాగాల అధికారులు సంయుక్తంగా రీ సర్వే చేయాలని ఆదేశించారు. సెప్టెంబర్ 30వ తేదీలోగా సర్వే నిర్వహించి నివేదిక సమర్పించాలని చెప్పారు. చిన్నచిన్న ఏరులు, కాలువలు, వాగులు, గెడ్డలు, చెరువులు, ధారలను గుర్తించాలని సూచించారు. భవిష్యత్తులో తాగునీటి అవసరాలకు అనుగుణంగా ఉమ్మడి కార్యాచరణ చేపట్టాలని, వనరులను కాపాడుకునేందుకు అన్ని విభాగాల అధికారులు బాధ్యతాయుతమైన కృషి చేయాలని పేర్కొన్నారు. పూడికలు తీయించాలని, కాలువలను శుభ్రం చేయించాలని, స్వచ్ఛతకు ప్రాధాన్యం ఇస్తూ వాటిని సంరక్షించాలని చెప్పారు. జిల్లాలో ఇప్పటి వరకు 179 తాగునీటి వనరు కేంద్రాలు ఉన్నట్లు ప్రాథమిక ఆధారాలు చెబుతున్నాయని, రీసర్వేలో మరిన్ని వెలుగులోకి వస్తాయని ఈ సందర్భంగా కలెక్టర్ అభిప్రాయపడ్డారు. సమావేశంలో భాగంగా ధన్ ఫౌండేషన్ వారు జిల్లాలోని తాగునీటి వనరులకు సంబంధించిన వివరాలను వెల్లడిస్తూ పవర్ పాయింట్ ప్రజెంటేషన్ చేశారు.

**ప్రజలను భాగస్వామ్యం చేసుకొని ముందుకెళ్లాలి:** సహజ సిద్ధ తాగునీటి వనరుల సంరక్షణలో ధన్ ఫౌండేషన్ స్వచ్ఛంద సంస్థ సహకారం తీసుకోవాలని, స్థానిక ప్రజల భాగస్వామ్యం తీసుకొని ముందుకెళ్లాలని అధికారులకు సూచించారు. భవిష్యత్తులో తాగునీటి కొరత లేకుండా, ముంపు సమస్యలు తలెత్తకుండా కాలువలు, చెరువుల శుభ్రతకు, పూడిక తీతకు చర్యలు చేపట్టాలన్నారు. భవిష్యత్తులో తాగునీటి వనరులను పెంపొందించేందుకు సమగ్ర ప్రణాళికను రూపొందించుకొని చర్యలు చేపట్టాలని సూచించారు. ఇక నుంచి ప్రతి నెలా ఈ అంశంపై సమీక్ష నిర్వహిస్తానని ఈ సందర్భంగా కలెక్టర్ గుర్తు చేశారు. వీఎంఆర్డీఏ కమిషనర్ కె.ఎస్.విశ్వనాథన్ వివిధ అంశాలపై మాట్లాడారు. పూర్వ రోజుల్లో ఉండే మాదిరిగా ఇప్పుడు కూడా ఉండేలా పటిష్ట చర్యలు చేపట్టాలని సూచించారు. ప్రత్యేక కార్యాచరణతో అన్ని విభాగాల అధికారులు ముందుకెళ్లాలని సూచించారు. సమావేశంలో వీఎంఆర్డీఏ కమిషనర్ కె.ఎస్. విశ్వనాథన్, జిల్లా రెవెన్యూ అధికారి కె.మోహన్ కుమార్, ఆర్డీవో హుస్సేన్ సాహెబ్, డ్వామా పీడీ ఇతర విభాగాల జిల్లా స్థాయి అధికారులు తదితరులు పాల్గొన్నారు.

# జీవీఎంసీలో ఘనంగా ఆంధ్ర కేసరి జయంతి వేడుకలు



**విశాఖపట్నం, ఆగస్టు 23 (ఆంధ్రపత్రిక):** మహా విశాఖపట్నం నగరపాలక సంస్థ ప్రధాన కార్యాలయం ఆవరణలో శుక్రవారం ఆంధ్ర కేసరి టంగుటూరి ప్రకాశం పంతులు జయంతి వేడుకలను ఘనంగా అధికారులు నిర్వహించారు. ఈ జన్మదిన వేడుకల కార్యక్రమంలో ముఖ్య అతిథులుగా జీవీఎంసీ తెలుగు దేశం పార్టీ ఫ్లోర్ లీడర్ పీలా శ్రీనివాసరావు, జీవీఎంసీ అదనపు కమిషనర్లు డాక్టర్ వై.శ్రీనివాసరావు, ఎస్.ఎస్.వర్మ ఇతర అధికారులు పాల్గొన్నారు. ఈ సందర్భంగా జీవీఎంసీ టీడీపీ ఫ్లోర్ లీడర్ మాట్లాడుతూ, 1872 ఆగస్టు 23న నిరుపేద కుటుంబంలో జన్మించిన టంగుటూరి ప్రకాశం పంతులు, చిన్నప్పటి నుండి విద్య పట్ల ఆసక్తి కలిగి ఉన్నత విద్యలు చదివారని తెలిపారు. ఆయన భారతదేశానికి ఎంతో సేవ చేశారని ముఖ్యంగా స్వాతంత్ర్య సాధన ఉద్యమంలో పాల్గొని అనేక మార్లు జైలుకు వెళ్లారని, మద్రాస్ సైమన్ కమిషన్ వ్యతిరేక ప్రదర్శనలో పాల్గొని తుపాకీకి ఎదురుగా గుండె నిలిచి ఆంధ్ర కేసరి అనే బిరుదును పొందారని, ఆంధ్ర రాష్ట్ర తొలి ముఖ్యమంత్రిగా పనిచేశారని ప్రత్యేక ఆంధ్ర రాష్ట్ర సాధనలో నిర్ణయక పాత్ర పోషించారని ఆయన తెలిపారు. ఈ కార్యక్రమంలో ఎగ్జామినర్ ఆఫ్ అకౌంట్సు ఇ.వాసుదేవ రెడ్డి, ఎఫ్.ఎ.అండ్ ఎ.ఒ,మల్లికాంబ, కార్యదర్శి పి.నలనయ్య, డి.సి(ఆర్) శ్రీనివాసరావు, ప్రాజెక్టు డైరెక్టర్ ఎం.వి.డి.ఫణి రామ్, పర్యవేక్షక ఇంజినీరు కృష్ణారావు, అడ్మినిస్ట్రేషన్ ఆఫీసర్ పద్మజ, కార్పొరేటర్ కె.స్వాతి దాస్, ఇతర అధికారులు, ఉద్యోగులు తదితరులు పాల్గొన్నారు.

# క్షతగాత్రులను పరామర్శించిన జిల్లా కలెక్టర్

## మృతి చెందిన ఒక్కో కుటుంబానికి కోటి రూపాయలు నష్టపరిహారం పంపిణీ



**అనకాపల్లి, ఆగస్టు 23 (ఆంధ్రపత్రిక):** ఎసెన్షియా అడ్వాన్స్ సైన్స్ ఫార్మా కంపెనీలో జరిగిన సంఘటనలో క్షతగాత్రులైన ఉద్యోగులను వారి కుటుంబ సభ్యులను పరామర్శించేందుకు జిల్లా కలెక్టర్ విజయ క్రిష్ణన్ శుక్రవారం ఉదయం అనకాపల్లి, ఉషా ప్రైమ్ హాస్పిటల్ సందర్శించారు. ఈ సందర్భంగా క్షతగాత్రులైన ఉద్యోగులను వారి కుటుంబ సభ్యులను పరామర్శించి వారికి మనోధైర్యాన్ని కల్పించారు. ప్రభుత్వం అండగా ఉంటుందని తెలుపుతూ, వారికి అందుతున్న వైద్య సేవలను గురించి అడిగి తెలుసుకున్నారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ గురువారం రాష్ట్ర ముఖ్యమంత్రి సంఘటన జరిగిన ప్రాంతాల్లో పర్యటించి, ఏపీఐఐసీ, బ్రాయిలర్, ఫైర్, ఇండస్ట్రీస్ తదితర జిల్లా అధికారులతో రివ్యూ చేయడం జరిగిందన్నారు. పారిశ్రామికవేత్తలతో సమావేశం ఏర్పాటు చేసి నూతన సాంకేతిక పరిజ్ఞానం ద్వారా ఉద్యోగుల భద్రతపై చర్యలు చేపడతామన్నారు. మరణించిన ఉద్యోగుల కుటుంబాలకు 17 మందికి ఒక్కొక్కరికి కోటి రూపాయలు చొప్పున 17 చెక్కులను అందజేయడం జరిగిందన్నారు. భవిష్యత్తులో ఇటువంటివి పునరావతం కాకుండా చర్యలు తీసుకుంటామన్నారు. ఈ కార్యక్రమంలో జిల్లా సూపరింటెండెంట్ ఆఫ్ పోలీస్ దీపికా పాటిల్, ఆర్డీవో చిన్నికృష్ణ, డిసిహెచ్ ఎస్.శ్రీనివాసరావు, ఉషా ప్రైమ్ హాస్పిటల్ డాక్టర్ అవినాష్ తదితరులు పాల్గొన్నారు.

## బహుకళాకోవిదుడు జానపద పరిశోధకులు

# బద్రికి ఘన సత్కారం



**అతిరథ మహారథుల చేతుల మీదుగా అందుకున్న సన్మానం.**

**బద్రి కూర్మారావు అందిస్తున్న కళా సేవలపట్ల ప్రశంసల జల్లులు.**

**వేపాడ,ఆగస్టు 23 (ఆంధ్రపత్రిక):** గిడుగు రామమూర్తి తెలుగు భాషా జానపద కళాపీఠం వ్యవస్థాపకులు బద్రి కూర్మారావు తెలుగు భాష, జానపద కళల పరి రక్షణకు గత 20ఏళ్లుగా అందిస్తున్న సేవలకు గాను ప్రపంచ జానపద దినోత్సవాన్ని పురస్కరించుకుని శుక్రవారం విశాఖలోని గురజాడ కళా భారతిలో విశాఖ రైటర్స్ అకాడమి నిర్వహించిన ఉత్తరాంధ్ర జానపద జాతర కార్యక్రమంలో భాగంగా బద్రి కూర్మారావుకు ఘన సత్కారం లభించింది. హాస్యబ్రహ్మ సినీ నటులు బ్రహ్మానందం,హోం మినిస్టర్ వంగలపూడి అనిత, సాంస్కృతిక శాఖామాత్యులు కందుల దుర్గేష్, మాజీ మంత్రి దాడి వీరభద్రరావు,యార్లగడ్డ లక్ష్మీ ప్రసాద్, లీడర్ దినపత్రిక ఎడిటర్ వీ.వీ రమణ మూర్తి వంటి అతిరథ మహారథులు విచ్చేసి జానపద పరిశోధకులు బద్రి కూర్మారావుకు జ్ఞాపికలు అందజేసి శాలువాలు కప్పి ఘనంగా సన్మాన కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా సినీ నటుడు బ్రహ్మానందం తదితరులు మాట్లడుతూ 20ఏళ్ళుగా జానపద కళల పరిరక్షణకు కూర్మారావు అందించిన సేవలను కొనియాడారు. కళా పీఠం స్థాపన ద్వారా ఉత్తరాంధ్ర జానపద కళాకారులకే కాకుండా రెండు తెలుగు రాష్ట్రాల్లోని జానపద కళాకారులను, సాహితీ వేత్తలను తెప్పించి ప్రదర్శనలను ఇప్పించి ఎనలేని సేవలను అందిస్తున్న ఘనత ఆయనకే దక్కుతుందన్నారు. ఉత్తరాంధ్ర జానపద కళలు, కళింగాంధ్ర జానపద గేయాలు సేకరించి పుస్తక రూపంలోకి తెచ్చిన గొప్ప వ్యక్తి అని వక్తలు ప్రశంసించారు.నిరంతరం పరిశోధనలు చేస్తూ రాసిన వ్యాసాలు పలు పత్రికలలో ప్రచురితమైన సంగతి కూడా అందరికీ తెలిసిందేనన్నారు. ఇంతటి అరుదైన అనుభవం గౌరవం గల మహోన్నత వ్యక్తిని మనం సన్మానించుకోవడం ఎంతైనా అవసరం ఉందని వక్తలు పేర్కొన్నారు. జానపద కళలకు జీవం పోస్తూ నాలాంటి ఎందరో కళాకారులకు అండగా నిలుస్తున్న గురువర్యులు బద్రి కూర్మారావు ఇటువంటి సన్మానాలు సత్కారాలు మరెన్నో అందుకోవాలని మండలంలోని కొండగంగుబూడి శివారు ఎస్.కోట సీతారాంపురం గ్రామానికి చెందిన గిడుగు రామమూర్తి తెలుగు భాష సేవా జానపద కళాపీఠం సభ్యులు పొట్నూరు సురేష్ ఆకాంక్షించారు.

# వరి పంటపై అవగాహన సదస్సు

**మునగపాక, ఆగస్టు 23 (ఆంధ్రపత్రిక):** బి.సి.టీ కృషి విజ్ఞాన కేంద్రం మరియు రిలయన్స్ ఫౌండేషన్ వారి ఆధ్వర్యంలో మునగపాక మండలం ఒంపోలు గ్రామంలో వరి పంటపై అవగాహన సదస్సు నిర్వ హించడం జరిగింది. ఈ కార్యక్ర మంలో కృషి విజ్ఞాన కేంద్రం శాస్త్రవేత్త డాక్టర్ శ్రీహరి మాట్లాడుతూ వరి మొదటి దశలో 50కేజీల డిఏపీ, 20 కేజీల యూరియా, 15 కేజీల పొటాష్ ఎరువులు వేసుకోవాలని చెప్పారు. వరిని వరుసలలో ఉడుచుకుంటే మానో వీడర్, కొనోవీడర్ వంటి పరికరాలతో కలుపును సులభంగా నిర్మూలించుకోవచ్చు అని తెలియజేశారు. వరిలో వివిధ దశలో వచ్చే కలుపుని రసాయనాలతో ఏ విధంగా నిర్మూలించుకోవచ్చో తెలియజేశారు. అలాగే రిలయన్స్ ఫౌండేషన్ ఆధ్వర్యంలో తీసుకున్న మట్టి నమూనా యొక్క కార్డులు అందజేసి భూసార పరీక్షల ఆధారంగా ఎరువులు ఎలా వేసుకోవాలో తెలియ జేశారు. మరింత వ్యవసాయం సమాచారం కొరకు రిలయన్స్ ఫౌండేషన్ వారి టోల్ ఫ్రీ నెంబర్ 1800 419 8800ని సంప్రదిం చవచ్చని తెలియజేశారు. ఈ కార్యక్రమంలో రైతులు, రిలయన్స్ ఫౌండేషన్ ప్రతినిధులు తిరుమలరావు, రామచంద్రరావు పాల్గొన్నారు.

## పెండింగ్ పనులను పూర్తి చేసేందుకు

# నిధులు మంజూరు

**-మాడుగుల ఎమ్మెల్యే సత్యనారాయణ మూర్తి**



**కె.కోటపాడు, ఆగస్టు 23 (ఆంధ్రపత్రిక):** పెండింగ్‌లో ఉన్న డ్రైనేజీలు, సిమెంట్ కాంక్రీట్ రోడ్లు, మట్టి రోడ్ల నిర్మాణాలకు నిధులు మంజూరు చేయిస్తానని మాడు గుల ఎమ్మెల్యే, రాష్ట్ర మాజీ మంత్రి బండారు సత్య నారాయణ మూర్తి అన్నారు. మహాత్మా గాంధీ జాతీయ గ్రామీణ ఉపాధి హామీ చట్టం 2024-2025 ఆర్థిక సంవత్సరానికి పనుల గుర్తింపు-ప్రణాళిక ప్రక్రియపై శుక్రవారం మండలంలోని కొరువాడలో జరిగిన గ్రామసభలో ఆయన పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ మహాత్మా గాంధీ ఎన్.ఆర్.ఇ. జి.ఎ.నిధులు పూర్తిస్థాయిలో ఉపయోగించాలని తెలిపారు. ఈ కార్యక్రమంలో టీడీపీ మాడుగుల నియోజకవర్గం నేత పైలా ప్రసాదరావు, మండల ప్రత్యేక అధికారిణి నాగలక్ష్మి, ఎంపీడీఓ అప్పలరాజు, సర్పంచ్ సింగంపల్లి నారాయణ మూర్తి, ఎంపీటీసీ సభ్యుడు చీపురుపల్లి అచ్చిబాబు, మండల టీడీపీ అధ్యక్షుడు రొంగలి మహేష్, ఎంపీటీసీ మాజీసభ్యులు చీపురుపల్లి రామారావు, అల్లు నాయుడుబాబు, నాయకులు పాల్గొన్నారు.

# సామూహిక వరలక్ష్మి దేవి వ్రతాలు



**అనకాపల్లి, ఆగస్టు 23 (ఆంధ్రపత్రిక):** ఉత్తరాంధ్ర ఇలవేల్పు అనకాపల్లి గవరపాలెంలో వెలిసిన శ్రీ నూకంబిక అమ్మవారి దేవస్థానంలో శ్రావణమాసం మూడవ శుక్రవారం వరలక్ష్మి దేవి పూజ సందర్భంగా బాలాలయంలో సామూహిక వరలక్ష్మి దేవి వ్రతాలు. అధిక సంఖ్యలో భక్తులు పూజలో పాల్గొని తీర్థప్రసాదాలు స్వీకరించారు. శ్రావణమాసం నాలుగు శుక్రవారం కూడా ఆలయ మండపంలో సామూహిక వరలక్ష్మి దేవి వ్రతాలు జరుగుతాయని ఆలయ సహాయ కమిషనర్ బండారు ప్రసాద్, భక్తులు పాల్గొన్నారు.

## వైభవంగా కృష్ణాష్టమి

# ముందస్తు వేడుకలు

## ఆకట్టుకున్న రాధాకృష్ణ, గోపిక వేషధారణలు



**వేపాడ, ఆగస్టు 23 (ఆంధ్రపత్రిక):** మండల కేంద్రంలో గల నారాయణ పాఠశాలలో గల ఈ -కిడ్స్ విభాగంలో శుక్రవారం నిర్వహించిన ముందస్తు కృష్ణాష్టమి వేడుకలు వైభవంగా జరిగాయి. ఈ నేపథ్యంలో చిన్నారులు వేసిన రాధా కృష్ణుడు, గోపికమ్మల వేషధారణలతో ఉట్టి సంబరంలో పాల్గొన్నారు. ఈ నేపథ్యంలో చిన్నారులు చేపట్టిన పలు రకాల నృత్యాలు ఆహుతులను ఎంతగానో అలరించాయి. ఈ కార్యక్రమంలో పాఠశాల ఏజీఎం శివరాం,రీజినల్ ఇన్చార్జ్ రవికుమార్,ప్రిన్సిపాల్ బి.ఎన్.ఎస్ ప్రసాద్,పాఠశాల ఏజీఎం శ్రీనివాసరావు, డీన్ జగదీష్,ఈ-చాంప్స్ వైస్ ప్రిన్సిపాల్ ఏ.ఎన్ ఆర్.లక్ష్మి, ఈ కిడ్స్ విభాగం వైస్ ప్రిన్సిపల్ రోజా తదితరు ఉపాధ్యాయులు విద్యార్థుల తల్లిదండ్రులు పాల్గొన్నారు.

# రోటరీ కంటి ఆసుపత్రి చైర్మన్‌గా బుద్ధ రమణా




**అనకాపల్లి, ఆగస్టు 23 (ఆంధ్రపత్రిక):** మర్చంట్ అసోసియేషన్ వెంకట స్వామి నాయుడు రోటరీ కంటి ఆసుపత్రికి నూతన చైర్మన్‌గా బుద్ధ రమణాజీని అనకాపల్లి రోటరీ క్లబ్ సభ్యులు ఎన్నుకోవడం జరిగింది. చైర్మన్‌తో పాటు కమిటీని కూడా ఏర్పాటు చేయడం జరిగింది. కమిటీలో ముఖ్య సలహాదారులుగా వి.రవిరాం జోహార్. పి.రాజేశ్వరి ప్రసాద్. క్లబ్ అధ్యక్షులు సరిపల్లి రాజేష్ కార్యదర్శి దేవత అనిల్ టెక్నికల్ పర్సన్స్‌గా పి.రాజేష్ నాయుడు. కే.కుష్వంత్. కే.సతీష్ కే.ఎల్.ఎన్. కుమార్.. కే.మల్లేశ్వరరావు. సాన.త్రినాథ్.. దుర్గాప్రసాద్ ఎన్నుకోవడం జరిగింది.

రోటరీ జిల్లా 3020లో అనకాపల్లి రోటరీ క్లబ్ ఐ హాస్పిటల్‌కి విశిష్టమైన సేవా కార్యక్రమం నిర్వహిస్తుందని మంచి పేరు ప్రఖ్యాతలు గల అనకాపల్లి రోటరీ కంటి హాస్పిటల్ లో కంటి పరీక్షలు.. ఐఓఎల్ ఆపరేషన్లు ఇంతవరకు గత 16 సంవత్సరాల నుండి ప్రజలకు ఉచితంగా చేయడం జరిగింది. ఇకపై అదే సేవలను కొనసా గిస్తూ అనకాపల్లి రోటరీ క్లబ్‌కి అనకాపల్లి రోటరీ క్లబ్ కి మంచి పేరు ప్రఖ్యాతలు తీసుకొస్తామని నూతన చైర్మన్ రమణాజీ మరియు కమిటీ సభ్యులు ఈ సందర్భంగా చెప్పడం జరిగింది.

## గ్రామాల అభివృద్ధి

# ముఖ్యమంత్రి ధ్యేయం



**అనకాపల్లి, ఆగస్టు 23 (ఆంధ్రపత్రిక):** కశింకోట మండలం, తాళ్ళపాలెం మేజర్ పంచాయతీలో జరిగిన జాతీయ ఉపాధి హామీ పథకం గ్రామ సభలో శాసన సభ్యులు కొణతాల రామకృష్ణ పార్లమెంటు సభ్యులు సీఎం రమేష్ మాజీ శాసనసభ్యులు నియోజకవర్గ టీడీపీ ఇంఛార్జి పీలా గోవింద సత్యనారాయణ పాల్గొన్నారు ఈ సందర్భంగా కొండల రామకృష్ణ మాట్లాడుతూ గ్రామాభివృద్ధిజయంగా ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు కృషి చేస్తున్నారన్నారు. గత ప్రభుత్వాలయంలో నిర్వీరియానమైన గ్రామాలు పునర్జీవనం పోసుకునేందుకు నిధులు మంజూరుకు కృషి చేస్తున్నారని ఆయన హర్షం వ్యక్తం చేశారు. ఈ సందర్భంగా గ్రామ సభలో గ్రామాభివృద్ధి పై, మౌలిక సదుపాయాల కల్పన కోసం గ్రామస్థులతో కలిసి తీర్మానించారు. అంతకుముందు టంగుటూరి ప్రకాశం పంతులు చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు.

# పోలీస్ కమిషనరేట్‌లో ఆంధ్రకేసరి టంగుటూరి జయంతి వేడుకలు



**విశాఖపట్నం, ఆగస్టు 23 (ఆంధ్రపత్రిక):** శ్రీ టంగుటూరి ప్రకాశం పంతులు153వ జయంతిని పురస్కరించుకుని, నగర పోలీస్ కమిషనర్ కార్యాలయం ఆవరణలో టంగుటూరి ప్రకాశం పంతులు చిత్ర పటానికి, నగర పోలీస్ కమిషనర్ డాక్టర్ శంఖబ్రత బాగ్చి పుష్పమాల వేసి అంజలి ఘటించారు. ఈ సందర్భంగా టంగుటూరి ప్రకాశం పంతులు గారిని స్మరించు కుంటూ భారత స్వాతంత్ర్య చరిత్రలో టంగుటూరి ప్రకాశం పంతులు 23 ఆగస్టు 1872 జన్మించిన ఆయన 20 మే 1957 స్వర్గస్తులైనారు. తెలుగువారి ఆత్మస్థైర్యానికి నిలువుటద్దంలా నిలిచిన నాయకుడు టంగుటూరి ప్రకాశం పంతులు. దేశ స్వాతంత్ర్యం కోసం సమస్తమూ త్యాగం చేసిన దేశభక్తుడు. స్వాతంత్ర్యం అనంతరం పదవిలో ఉన్నా లేకున్నా ప్రజాసంక్షేమమే ఊపిరిగా బతికిన అసలైన ప్రజా నాయకుడు. ఉమ్మడి ఆంధ్ర తొలి ముఖ్యమంత్రిగా ఆ రోజుల్లోనే 14 నీటి పారుదల ప్రాజెక్టుల నిర్మాణాన్ని ప్రారంభించిన రైతు బాంధవుడు అయిన ప్రకాశం పంతులు గారు రాష్ట్రానికి, దేశానికి అందించిన సేవలు చిరస్మరణయం అని గుర్తుచేసుకున్నారు.

ఈ కార్యక్రమంలో సిపీ అధ్యక్షతన నగర పోలీసు ఉన్నతాధికారులు, కమిషనరేట్ సిబ్బంది, ఆర్మ్డ్ రిజర్వు అధికారులు మరియు సిబ్బంది పాల్గొని ఆంధ్రకేసరి, ఆంధ్రరాష్ట్ర తొలి ముఖ్యమంత్రి టంగుటూరి ప్రకాశం పంతులు గారికి నివాళులు అర్పించారు.

# కాలువలు పూడుకతీతలులో అవినీతి

## - విజిలెన్స్ అధికారులు దర్యాప్తుకు డిమాండ్



**అనకాపల్లి, ఆగస్టు 23 (ఆంధ్రపత్రిక):** జీవీఎంసీ అనకాపల్లి జోన్ పరిధిలో కాలువలో పూడికతీతలపై జరిగిన అవకతవకలపై తగిన చర్యలు తీసుకోవాల్సిందిగా అనకాపల్లి జోనల్ కమిషనర్‌ని విశాఖ అర్బన్ ఉపాధ్యక్షులు జోగినాయుడు కోరారు. అనకాపల్లి జోనల్ పరిధిలో ఉన్న కాలువల పూడికతీత పూర్తి స్థాయిలో జరగనప్పటికీ సంబంధిత అధికారులు పూర్తిగా జరిగినట్లుగా చూపెడుతున్నారని వాస్తవానికి కాలువలు అన్ని పరిశీలిస్తే అక్కడక్కడ మాత్రమే పూడిక తీతివేతల తీసివేసి మిగతా కాలువలో పూడికలు ఎక్కడికక్కడే నిలవ ఉండే పరిస్థితి ఉన్నందున నీరు పారక రైతులు తీవ్ర ఇబ్బందులకు గురవుతున్నారని జోగి నాయుడు ఆవేదన వ్యక్తం చేశారు. సుమారుగా 80 లక్షల రూపాయలు నిధులతో ఈ పనులు చేపట్టినట్లు చూపించి భారీ స్థాయిలో అవినీతికి పాల్పడుతున్న సంబంధిత అధికారులపై తక్షణమే చర్యలు తీసుకోవాలని అనకాపల్లి కూటమి శాసనసభ్యులు కొణతాల రామకృష్ణ గారి దృష్టికి కూడా తీసుకు వెళ్ళడం జరిగిందని జోగినాయుడు జోనల్ కమిషనర్ కి తెలియజేశారు.కావున దీనిపై పూర్తి స్థాయిలో విజిలెన్స్ అధికారులు విచారణ చేపట్టినట్లయితే వాస్తవాలు బయటికి వస్తాయిని బాధ్యతారహితంగా వ్యవహరిస్తున్న ఇంజనీరింగ్ విభాగ అధికారులు పూర్తిగా ప్రజాధనాన్ని దుర్వినియోగం చేసి కాంట్రాక్టులకు వారి కమీషన్ల కోసం కొమ్ముకాస్తున్నారని జోగి నాయుడు మండిపడ్డారు. జీవీఎంసీ అనకాపల్లి జోనల్ పరిధిలో ఉన్న కాలువల పూడిక తీతివేతలు పర్యవేక్షించిన సంబంధిత అధికారులని విధుల నుండి వెంటనే తెప్పించి విజిలెన్స్ ఎంక్వయిరీ చేసి పూర్తి స్థాయిలో విచారణ జరిపించవలసిందిగా కోరుచున్నామని జోగినాయుడు జోనల్ కమిషనర్‌ని కోరారు. ఈ కార్యక్రమంలో ఆయనతోపాటు తెలుగుదేశం పార్టీ నాయకులు బొడ్డేడ మురళి బొడ్డేడ శ్రీనివాసరావు కర్రి మల్లేశ్వరరావు దూలం ప్రసాద్ పెంటకోట చందర్రావు, పెంటకోట ప్రసాద్ ఆళ్ల కోటేశ్వరరావు జనసేన పార్టీ నాయకులు బుద్ధ శ్రీనివాసరావు సూరిశెట్టి రాముడు సూరిశెట్టి శివ పాల్గొన్నారు.

## గంజాయి మత్తు పదార్థాలకు
# దూరంగా ఉండండి
**- ఎస్సై సంతోష్ కుమార్**



**డుంబ్రిగుడ ఆగస్టు 23 (ఆంధ్రపత్రిక):** మండలంలో గల అరకు వారపు సంత లో శుక్రవారం స్థానిక ఎస్సై సంతోష్ కుమార్ ఆధ్వర్యంలో పాఠశాల విద్యార్థులతో కలిసి గంజాయి, డ్రగ్స్ మత్తు పదార్థాలపై బానిస కావద్దు.. జీవితమే ముద్దు అంటూ భారీ ర్యాలీ నిర్వహించారు. ఈ సందర్భంగా స్థానిక ఎస్సై సంతోష్ కుమార్ మాట్లాడుతూ యువతి, యువత, విద్యార్థులు చక్రమైన నడవడిక కలిగి ఉండాలని గంజాయి, డ్రగ్స్ మత్తు పదార్థాల చెడు అలవాట్లకు దృష్టి సారించకుండ మంచి మార్గాన్ని అలవర్చుకోవాలని చెప్పారు. అల్లూరి జిల్లా ఎస్పీ ఆదేశాల మేరకు గంజాయి రవాణా చేసే వారిని, మత్తు పదార్థాలు సేవించే వారిని గుర్తించి వారిపై కేసు నమోదు చేస్తామని హెచ్చరించారు. గంజాయి మత్తు పదార్థాలకు సంబంధించిన సమాచారాన్ని తెలియజేయాలని ప్రజలకు కోరారు. సమాచారాన్ని అందించిన వారి వివరాలను గోప్యంగా ఉంచుతామని హామీ ఇచ్చారు. అనవసరమైన కేసుల్లో ఇరుక్కుని మీ అమూల్యమైన జీవితాన్ని నాశనం చేసుకోవద్దని యువతకు హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో పోలీస్ సిబ్బంది విద్యార్థిని విద్యార్థులు యువత తదితరులు పాల్గొన్నారు.

## ఉపాధి హామీ పథకం ద్వారా
# గ్రామాల అభివృద్ధి చేసుకోవాలి



**రావికమతం, ఆగష్టు 23 (ఆంధ్రపత్రిక):** మహాత్మ గాంధీ జాతీయ ఉపాధి హామీ పథకంలో పనులు గుర్తించడమే కాకుండా రైతులకు, ప్రజలకు ఉపయోగపడేలా వినియోగించు కోవాలని గ్రామ ప్రత్యేకాధికారి, తహసీల్దార్ మహేశ్వరరావు తెలిపారు. కొత్తకోట, రావికమతం, గుమ్మాల్లపాడు గ్రామాల్లో శుక్రవారం జాతీయ ఉపాధి హామీ పథకం గ్రామసభ నిర్వహించారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ గ్రామాలలో మౌలిక సదుపాయాల కల్పనతో పాటు గ్రామాలు అభివృద్ధి చేసుకునేందుకు దోహదపడుతుందన్నారు. సందర్భంగా ఆయా గ్రామాల సర్పంచులు మాట్లాడుతూ అందరి సహకారం తో గ్రామాన్ని అభివృద్ధి చేసుకోవాలని, ఇప్పటికే పంచాయతీ పరిధిలో 12వర్క్స్ మంజూరయ్యాయని తెలిపారు. ఈ సందర్భంగా గ్రామానికి కావాల్సిన పలు అభివృద్ధి పనులు, సమస్యలుపై వినతిపత్రం అందించారు.అలాగే కొత్తకోట లో కోళ్లు పారం నుంచి ప్రకాష్ నగర్‌కు వెళ్లే దారిలో కల్వర్ట్, డ్రైన్ నిర్మించాలని, మిలిట్రీ నగర్ నుంచి పాత సెయింట్ మేరీస్ స్కూల్ వరకు డ్రైన్లు నిర్మించాలని కూటమి నాయకులు చింతల కిషోర్, దాసరి చినబ్బాయి వినతి పత్రం అందించారు. దళిత నాయకులు మల్లేటి రాజు మాట్లాడుతూ గతంలో ప్రభుత్వం ఇచ్చిన కోళ్ల పారం షెడ్లు పడగొట్టి దళితులకు ఉపాధి చూపించాల తెలిపారు. 2014-19సంవత్సరంలో నిర్మించిన పశువుల షెడ్లకు బిల్లులు నేటికీ రాలేదని, దింతో రైతులు అప్పులు పాలయ్యారని దీనిపై చర్యలు తీసుకోవాలని కోట సత్యనారాయణ పిర్యాదు చేసారు. మీరు గ్రామ సభలో తెలిపిన అంశాలన్నీ తీర్మానం చేసి జిల్లా అధికారులకు పంపిస్తామని ప్రత్యకాధికారి మహేశ్వరరావు తెలిపారు.

# దివ్యాంగుల పరికరాల పంపిణీకి బీ.సి.టీ కృషి



**అచ్యుతాపురం, ఆగస్టు 23 (ఆంధ్రపత్రిక):** అచ్యుతాపురం మండలంలో గురువారం బి.సి.టి సౌజన్యంతో అజీమ్ ప్రేమ్ జీ పౌండేషన్ వారి ఆర్థిక సహాయంతో విశాఖపట్నం స్టీల్ ప్లాంట్ వద్ద ఆంధ్రప్రదేశ్ మెడ్ టెక్ జోన్ (ఏ.ఎం.టీ.జడ్) టెక్నికల్ సహకారంతో 6 మండలాలు, 22 గ్రామాలలో గల 45 మందికి స్పీచ్ మరియు వినికిడి లోపం ఉన్న వారికి వినికిడి పరీక్షలు చేయించి, చెవిటి మిషన్లు అందచేయటానికి ఏర్పాటు చేయటం జరుగుతుందని మరియు ఆగస్టు 29,30 తేదీలలో 150 మందికి విభిన్నప్రతిభావంతులకు కృత్రిమ అవయవాలు, వీల్ చైర్స్, స్పెషల్ చైర్స్ ఇవ్వటానికి ఏర్పాటు చేయటం జరుగుతుందని భాగవతుల చారిటబుల్ ట్రస్ట్ కార్యదర్శి శ్రీ భాగవతుల శ్రీరామ్మూర్తి తెలియచేసారు. ఈ కార్యక్రమంలో ఎస్.ఎల్.ఎఫ్.సీ ప్రాజెక్ట్ డైరెక్టర్ కె.వి.సీతారామరాజు, కోఆర్డినేటర్ కే.వినోద్, పి.మూర్తి, కమ్యూనిటీ ఆర్గనైజర్ ఎస్.నాగేశ్వరరావు, ఫీల్డ్ ఆర్గనైజర్లు జి.దేములమ్మ, డి.రామలక్ష్మి పాల్గొన్నారు.

# బూసివలసలో గ్రామసభ విజయవంతం



**డుంబ్రిగుడ, ఆగష్టు 23 (ఆంధ్రపత్రిక):** కొల్లాపూటు పంచాయితీ సచివాలయం కేంద్రంలో మహాత్మా గాంధీ జాతీయ గ్రామీణ ఉపాధి హామీ పథకంలో భాగంగా శుక్రవారం స్థానిక సర్పంచ్ పి.రామ్మూర్తి అధ్యక్షతన బూసివలసలో గ్రామసభ విజయవంతంగా జరిగింది. ఈ గ్రామసభకు స్పెషల్ అధికారిగా ఉపాధి హామీ పథకం ఏపీవో కె.సూరిబాబు ముఖ్య అతిథులుగా పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఉపాధి హామీ పథకం ద్వారా గ్రామాల వారిగా కొత్త పనులు గుర్తించి వాటి స్థలంలో గట్లలో మొక్కలు వేయుటం భూమి చదును, టెరాసింగ్, వంటి తదితర పలు అంశాలపై సూచనలు అందించారు. అనంతరం సర్పంచ్ మాట్లాడుతూ గ్రామాల్లో డ్రైనేజీ సిసి రోడ్డు మౌలిక సదుపాయాల గురించి వినతులు గ్రామ సభలో అందజేయాలని కోరారు. ఈ కార్యక్రమంలో పంచాయితీ సెక్రటరీ రాజ్ కుమార్, ఉప సర్పంచ్ భీమన్న, మాజీ సర్పంచులు సుందర్ రావు, సీతారాం, వార్డు సభ్యులు సుందర్, కృష్ణ, లింగు, నాగేశ్వరరావు, జగవంతు, రాజు, నేచర్ సంస్థ కోఆర్డినేటర్ సింహాచలం, కావ్య, సచివాలయం సిబ్బంది, అంగన్వాడి కార్యకర్తలు, నాయకులు డోక్రా మహిళలు తదితరులు పాల్గొన్నారు.

## గ్రామాల అభివృద్ధికే ప్రణాళికా
# గ్రామ సభలు
**- టిడిపి బీసీ సెల్ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి భీమరశెట్టి శ్రీనివాసరావు**



**మునగపాక, ఆగస్టు 23, (ఆంధ్రపత్రిక):** ముఖ్యమంత్రి చంద్రబాబునాయుడు, డిప్యూటీ సీఎం పవన్ కళ్యాణ్ ఎంతో ప్రతిష్టగా తీసుకొని, గ్రామాలు అభివృద్ధి చెందేందుకు ఐదు సంవత్సరాలు ప్రణాళికలు రూపొందించే విధంగా గ్రామసభలను ఏర్పాటు చేయడం జరిగిందని టిడిపి బీసీ సెల్ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి భీమరశెట్టి శ్రీనివాసరావు అన్నారు. తిమ్మరాజుపేట గ్రామంలో సర్పంచ్ భీమిశెట్టి మంగ లక్ష్మీ కృష్ణారావు అధ్యక్షతన శుక్రవారం ఉపాధి హామీ పథకం గ్రామసభ జరిగింది. ఈ సంధర్భంగా ఏపీఓ ఎరకయ్య మాట్లాడుతూ మండలంలో మొదటి విడతగా 84 కోట్ల రూపాయలతో ఉపాధిహామీ పథకం చెప్పట్టడం జరుగుతుంది అన్నారు. గ్రామంలో చేపట్టాల్సిన ఉపాధి హామీ పథకం పనుల గురించి చర్చించారు. ఈ కార్యక్రమంలో మాజీ సర్పంచ్ సూరిశెట్టి రాము, ఎంపీటీసీ శరగడం అప్పలనరసమ్మ, ఉపసర్పంచ్ కాండ్రేగుల జగన్, దొడ్డి భాస్కర్, పచ్చికూరు నర్సింగరావు, బివి.రమణ పాల్గొన్నారు.

# ఉపాధి పనుల కోసం 120 దరఖాస్తులు



**వేపాడ,ఆగస్టు 23 (ఆంధ్రపత్రిక):** మండలంలోని కొండగంగుబూడి పంచాయితీలో శుక్రవారం గ్రామ సర్పంచ్ గలారీ బంగారయ్య అధ్యక్షతన జరిగిన ఉపాధి హామీ పథకం గ్రామ సభలో 120 పనుల కోసం గ్రామస్తులు దరఖాస్తులు సమర్పించారు. ఐసీడిఎస్ ఏసీడిపీఓ బి.లక్ష్మీబాయి సారథ్యంలో జరిగిన ఈ గ్రామ సభను పురస్కరించుకొని పంచాయితీలోని పలు గ్రామాల గిరిజనులు, రైతులు పాల్గొనగా ఫీల్డ్ అసిస్టెంట్ చంద్రరావు గతంలో చేసిన పనులతో పాటు తాజాగా గుర్తించిన పనులను సభలో ప్రజలకు చదివి వినిపించారు. ప్రజలు అందించిన దరఖాస్తులను స్వీకరించారు. అలాగే సబల్ ప్రాజెక్టు కోఆర్డినేటర్ లాలం శ్రావణి ప్రాజెక్టు వివరాలను గ్రామసభలో ప్రజలకు వివరించారు. ఈ గ్రామస భలో ఉపాధి హామీ ఫీల్డ్ అసిస్టెంట్లు, అంగన్వాడీ, ఆశా కార్యకర్తలు, ఎం.ఎల్.హెచ్.పి, ఏ.ఎన్.ఎం, మాజీ సర్పంచ్ చల్లా వెంకటరావు, మాజీ ఎంపీటీసీ గనివాడ వెంకటరావు, ముమ్మలూరి సత్తిబాబు, సూర్యనారాయణ, కన్నాజీ, సింహాద్రి, సచివాలయం సిబ్బంది, రైతు సంఘం నాయకుడు చల్లా జగన్, వైసీపీ నాయకులు మెరపుల సత్యనారాయణ, అవగడ్డవెంకటరావు, రైతులు పాల్గొన్నారు.

# పలుపనుల గుర్తింపునకు గుల్లేపల్లిలో గ్రామసభ



**క.కోటపాడు, ఆగస్ట్ 23 (ఆంధ్రపత్రిక):** రాష్ట్ర ఉప ముఖ్యమంత్రి, పంచాయతీ రాజ్, గ్రామీణ అభివృద్ధిశాఖ మంత్రి కొణిదల పవన్ కళ్యాణ్ ఆదేశాల మేరకు మహాత్మా గాంధీ జాతీయ గ్రామీణ ఉపాధి హామీ చట్టం (ఎం.జి.ఎన్.అర్.ఇ.జి.ఎస్.ఎ)2024- 2025 ఆర్థిక సంవత్సరానికి బంధించి పనుల గుర్తింపు- ప్రణాళిక ప్రక్రియ నిమిత్తం శుక్రవారం మండలంలో నిర్వహించిన ప్రత్యేక గ్రామ సభలో భాగంగా గుల్లేపల్లి గ్రామంలో గ్రామసభ నిర్వహించారు.గ్రామ పంచాయతీ కార్యదర్శి ఒ.సౌజన్యదేవి ఆధ్వర్యంలో జరిగిన ఈ ప్రత్యేక గ్రామ సభలో గ్రామాభివృద్ధి నిమిత్తం వివిధ పనుల గుర్తింపు జరిగింది. ఈ సభలో గ్రామ సర్పంచ్ బండారు దేముళ్ళు, మండల ప్రాదేశిక నియోజకవర్గం (ఎంపీటీసీ) సభ్యుడు కశిరెడ్డి దేముడుబాబు, గ్రామ తెలుగుదేశం పార్టీ అధ్యక్షుడు రాళ్లపల్లి దేవుడుబాబు, గ్రామ పెద్దలు, ప్రజలు పాల్గొన్నారు.

# గుర్తించిన ప్రతి పనీ ప్రజలకు ఉపయోగపడాలి
**డీసీసీబీ మాజీ ఛైర్మన్ వేచలపు వెంకట చినరామునాయుడు**



**వేపాడ,ఆగస్టు 23 (ఆంధ్రపత్రిక):** ఉపాధి హామీ గ్రామసభల్లో గుర్తించిన ప్రతి పనీ ప్రజలకు ఉపయోగపడాలని డిసిసిబి మాజీ ఛైర్మన్ వేచలపు వెంకట చినరామునాయుడు అన్నారు. మండలంలోని చినగుడిపాల, నీలకంఠరాజపురం గ్రామాల్లోని శుక్రవారం జరిగిన ఉపాధి హామీ గ్రామ సభల్లో పాల్గొని ప్రసంగించారు.ఉపాధి హామీ పథకంను వ్యవసాయ పనులకు అనుసంధానం చేయడం అభినందనీయమన్నారు.ఈ విధానం సక్సెస్ అయితే భవిష్యత్తులో రైతులకు మంచి మేలు జరిగే అవకాశం ఉందన్నారు.చినగుడిపాల గ్రామ సర్పంచ్ బోజంకి రామునాయుడు అధ్యక్షతన జరిగిన గ్రామసభలో మొత్తం 23 పనులను గుర్తించారు.ఆయా గ్రామాలలో జరిగిన గ్రామసభల్లో సర్పంచులు గొటివాడ దేవి,వ్యవసాయాధికారి సీ.బీ యస్వంత రావు, ఉప సర్పంచ్ లండ దేముడు,మిల్క్ సొసై టీ అధ్యక్షులు కోట అప్పల నాయుడు,మాజీ సర్పంచ్ వేచలపు నాయుడు బాబు,టీడీపీ నాయకులు వేచలపు రామకృష్ణ,కర్రి రామారావు, పంచాయితీ కార్యదర్శి చీపురుపల్లి శ్వేత,వీఆర్వో తాతారావు, సచివాలయాల సిబ్బంది, అంగన్వాడీ,ఆశా కార్యకర్తలు,ఎంఎల్ హెచ్ పి,ఏఎన్ఎం,ఫీల్డ్ అసిస్టెంట్‌లు, గ్రామ పెద్దలు ప్రజలు పాల్గొన్నారు.

# ఉపాధి హామీ పథకాన్ని సద్వినియోగం చేసుకోండి
**-ఉపసర్పంచ్ కూనిశెట్టి సత్తిబాబు...**



**అచ్యుతాపురం, ఆగస్టు 23 (ఆంధ్రపత్రిక):** అచ్యుతాపురం మండలం ఉప్పవరం గ్రామ పంచాయతీలో శుక్రవారం సర్పంచ్ సకల ఉమామహేశ్వరి అధ్యక్షతన ఉపాధి హామీ పథకం గ్రామసభ జరిగింది. కూటమి ప్రభుత్వం ఎంతో ప్రతిష్టగా తీసుకొని అమలు చేస్తున్న ప్రణాళికలను సద్వినియోగం చేసుకోవాలని ఉపసర్పంచ్ కూనిశెట్టి సత్తిబాబు అన్నారు. ఈ యొక్క గ్రామ సభలో సీసీ రోడ్ల నిర్మాణం కొరకు అలాగే డ్రైనేజీ నిర్మాణం కొరకు ప్రతిపాదన జరిగింది. అలాగే కాలవ పూడికతీత తీయుటకు ఎనర్జిస్ పనులు గురించి మాట్లాడడం జరిగింది, అలాగే ఈ పనులు గురించి తీర్మానించడం జరిగింది. ఈ కార్యక్రమంలో సర్పంచ్ సకల ఉమామహేశ్వరి, ఉపసర్పంచ్ కూనిశెట్టి సత్తిబాబు, కార్యదర్శి ఫణీంద్ర, వీఆర్వో జగన్నాధరావు, కోళ్లగాని శేషు, చిన్ని దొరబాబు, పల్లి రాజాబాబు, బీసీ నాయకులు పాల్గొన్నారు.

## గెస్ట్ లెక్చరర్ పోస్టుకు
# దరఖాస్తులు ఆహ్వానం
**కాలేజీ ప్రిన్సిపాల్ కిలపర్తి అప్పారావు**



**వేపాడ,ఆగస్టు 23 (ఆంధ్రపత్రిక):** మండల కేంద్రంలో గల వేపాడ ప్రభుత్వ జూనియర్ కళాశాలలో తెలుగు బోధించుటకు గెస్ట్ లెక్చరర్ ఉద్యోగానికి దరఖాస్తులు ఆహ్వానిస్తున్నట్లు ప్రిన్సిపాల్ కిలపర్తి అప్పారావు శుక్రవారం తెలిపారు.కాగా ఈ ఉద్యోగానికి దరఖాస్తు చేసుకునే అభ్యర్థులు పోస్ట్ గ్రాడ్యుయేషన్ 50శాతం మార్కులతో ఉత్తీర్ణ లై ఉండాలని తెలిపారు.గంటకు 150 రూపాయ లు చొప్పున గౌరవ వేతనం ఉంటుందన్నారు. ఆసక్తి, అర్హత గల అభ్యర్థులు తమ దరఖాస్తులను కళాశాలలో సమర్పించవలెనని ఆయన తెలిపారు.

# కొరువాడ హైస్కూలును సందర్శించిన ఎమ్మెల్యే బండారు



**కె.కోటపాడు, ఆగస్టు 23 (ఆంధ్రపత్రిక):** మండలంలో కొరువాడ గ్రామంలో జరిగిన గ్రామసభలో పాల్గొన్న మాడుగుల ఎమ్మెల్యే, మాజీ మంత్రి బండారు సత్యనారాయణ మూర్తి జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలను సందర్శించారు.ప్రధాన ఉపాధ్యాయురాలు కె.కమలకుమారి, ఉపాధ్యాయులు పాఠశాల తరపున ఆయనకు పుష్ప గుచ్చం అందచేసి స్వాగతం పలికారు. పాఠశాలలో వివిధ అభివృద్ధి కార్యక్రమాలను ఎమ్మెల్యే పరిశీలించారు. అనంతరం సభలో ఎమ్మెల్యే సత్యనారాయణ మూర్తిని స్కూల్ తరపున హెచ్.ఎం. కమల కుమారి, ఉపాధ్యాయులు ఘనంగా సన్మానించారు. 10వ తరగతి విద్యార్థిని పవిత్ర పాఠశాలలో అమలు చేస్తున్న ప్రభుత్వ కార్యక్రమాలను వివరిస్తూ భవిష్యత్తు పురోభివృద్ధికి ఏ విధంగా ప్రణాళికలను రూపొందించుకోవాలో వివరించగా ఆ విద్యార్థినిని ఎమ్మెల్యే ప్రత్యేకంగా అభినందించారు. అలాగే గత ఏడాది క్రీడా రంగంలో జాతీయస్థాయిలో వాలీబాల్ క్రీడలో పాల్గొన్న 10వ తరగతి క్రీడాకారిణి వనుము గోవర్ధిని, కబడ్డీ సాఫ్ట్ బాల్ క్రీడలో రాష్ట్రస్థాయికి ఎంపికైన 10వ తరగతి చదువుతున్న సిహెచ్. రామారావు, 9వ తరగతి చదువుతున్న బి. మానసను ఎమ్మెల్యే సత్యనారాయణ మూర్తి అభినందించి సన్మానించారు. ఈ కార్యక్రమంలో సర్పంచ్ సింగంపల్లి నారాయణ మూర్తి, ఎంపీటీసీ మాజీ సభ్యుడు చీపురుపల్లి రామారావు తదితరులు పాల్గొన్నారు.

## సమయపాలన పాటించి మెరుగైన
# వైద్య సేవలు అందించాలి
**- జిల్లా వైద్యాధికారి డాక్టర్ జగదీశ్వరరావు**



**విశాఖపట్నం, ఆగస్టు 23 (ఆంధ్రపత్రిక):** పట్టణ ఆరోగ్య కేంద్రాల్లో వైద్య సిబ్బంది సమయపాలన పాటించి, మెరుగైన వైద్య సేవలు అందించాలని, జిల్లా వైద్య ఆరోగ్య శాఖాధికారి డాక్టర్ పి.జగదీశ్వర రావు అన్నారు. శుక్రవారం మద్దిలపాలెం, బాపూజీ నగర్ పట్టణ ఆరోగ్య కేంద్రములను సందర్శించారు. అక్కడ జరుగుతున్న అన్ని జాతీయ ఆరోగ్య కార్యక్రమాలను, ఆక్టివ్ సర్వేలేన్స్ అఫ్ మలేరియా డెంగ్యూ, అడల్ట్ బి.సి.జి.వాక్సిన్, సెషన్ ప్లానింగ్, లబ్దిదారుల జాబితా తనిఖీ చేసి సిబ్బందికి పలు సూచనలు చేసారు. అదేవిదంగా అరొగ్య సిబ్బంది అందరు ఎఫ్ఆర్ఎస్ హజరు వేయాలని, లీవ్ రిజిస్టరు, మూవ్మెంట్ రిజిస్టర్ మెయింటైన్ చెయ్యాలని అదేశించారు. తదుపరి ఎనిమియా మీద ఏఎన్ఎంలు ఆశా కార్యకర్తలు, సూపర్ వైజర్సను లబ్దిదారులను గుర్తించి ప్రతీ గర్భిణీ స్త్రీకు ఐరన్ మాత్రలు అందచేయాలని తెలియచేసారు. సాదారణ ప్రసవాలు జరిగేలా చూడాలని, సి-సెక్షన్ ప్రసవాలు నివారించాలని ఆరోగ్య సిబ్బంది అందరు సమయపాలన పాటించాలని ముఖ్యంగా అడల్ట్ బి.సి.జి వాక్సిన్ శత శాతం సాదించాలని, ప్రజలందరకు అవగాహన కార్యక్రమాలు చేపట్టాలని, వర్షాకాలం కాబట్టి కీటక జనిత వ్యాధులు రాకుండా చూసుకోవాలని స్థానిక ప్రజలకు, ఆరోగ్య సిబ్బందికి అవగాహన కలుగచేసారు. ఈ సందర్శనలో డాక్టర్.బి.ఉమావతి, పట్టణ ఆరోగ్య కేంద్ర వైద్యులు, నాగభూషణం ఆరోగ్య సిబ్బంది పాల్గొన్నారు.

## ఉపాధి పనులను వ్యవసాయనికి అనుసంధానం చేసిన
# ఘనత సీఎం, డిప్యూటీ సీఎంలదే
**శృంగవరపుకోట నియోజకవర్గం ఎమ్మెల్యే కోళ్ళ లలిత కుమారి**



**వేపాడ, ఆగస్టు 23 (ఆంధ్రపత్రిక):** మహాత్మా గాంధీ జాతీయ ఉపాధి హామీ పథకం పనులను వ్యవసాయానికి అనుసంధానం చేసిన ఘనత రాష్ట్ర ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు, డిప్యూటీ సీఎం కొణిదెల పవన్ కళ్యాణ్ లకే దక్కిందని శృంగవరపుకోట నియోజకవర్గ ఎమ్మెల్యే కోళ్ల లలిత కుమారి అన్నారు.మండలంలోని బొద్దాం గ్రామంలో శుక్రవారం ఉదయం గ్రామ సర్పంచ్ యర్ర రామ సత్యవతి అధ్యక్షతన నిర్వహించిన గ్రామసభ కార్యక్రమంలో ఆమె ముఖ్య అతిథిగా పాల్గొన్నారు.ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ గ్రామాల్లో ప్రజలకు మౌలిక సదుపాయాలు,నీటి సంరక్షణ కింద 49 రకాల పనులను,వ్యవసాయ అనుబంధం కింద 38 రకాల పనులకు గాను వేతనాల కొరకు మొత్తం 4వేల 5వందల కోట్ల రూపాయల నిధులను ఎన్డీఏ ప్రభుత్వం మంజూరు చేసిందన్నారు.గ్రామాల అభివృద్ధి కొరకు ప్రతి ఒక్కరూ పాటుపడాలని, అలాగే ఉపాధి హామీ పనులను వ్యవసాయానికి అనుసంధానం చేసిన ఘనత ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు,డిప్యూటీ సీఎం పవన్ కళ్యాణ్ లకే దక్కుతుందన్నారు.ఈ సందర్భంగా సీఎం డిప్యూటీ సీఎంలకు కృతజ్ఞతలు తెలియజేశారు.గ్రామ సభలో ప్రజల నుండి అర్జీలను స్వీకరించి సత్వరమే పరిష్కరించాలని అధికారులకు సూచించారు.2024-25 ఆర్థిక సంవత్సరానికి గాను చేపట్టనున్న ఉపాధి హామీ పనులకు సంబంధించి గ్రామ సభలో చర్చించిన అంశాలు ఆమోదం పొందాలని,ఉపాధి హామీ పథకంలో చేపట్టే పనులు పేద కూలీలకు,రైతులకు ఉపయోగపడాలన్నారు.గ్రామ సభలు నిర్వహించి ఈ పనులపై ప్రజలకు అవగాహన కల్పించాలన్నారు.ఈ కార్యక్రమంలో ఎంపీటీసీ సభ్యురాలు పిల్లా లక్ష్మి,మాజీ ఎంపీటీసీ జనపరెడ్డి ఈశ్వరరావు,గ్రామ టిడిపి నాయకులు యర్ర సన్యాసిరావు,జనపరెడ్డి శ్రీను, కోట్నీ బంగారు నాయుడు, పంచాయతీ కార్యదర్శి పద్మ, సచివాలయ సిబ్బంది, తెలుగుదేశం,జనసేన,బిజెపి, నాయకులు,కార్యకర్తలు, మహిళలు తదితరులు పాల్గొన్నారు.



# ప్రకాశం పంతులు జీవితం యువతకు ఆదర్శనీయం

- స్వాతంత్ర్య పోరాటం, రాష్ట్రాభివృద్ధిలోనూ ఆంధ్రకేసరి టంగుటూరి ప్రకాశం పంతులు పోషించిన పాత్ర అజరామరం:మాగుంట,
- ఘనంగా టంగుటూరి ప్రకాశం పంతులు 153వ జయంతి నిర్వహణ
- నివాళులర్పించిన మంత్రి డోలా, ఎంపీ మాగుంట, జిల్లా కలెక్టర్, ఒంగోలు ఎమ్మెల్యే దామచర్ల

**ఒంగోలు,ఆగస్టు 23 (ఆంధ్రపత్రిక):** స్వాతంత్ర్య పోరాటంలోనూ, రాష్ట్రాభివృద్ధిలోనూ ఆంధ్రకేసరి టంగుటూరి ప్రకాశం పంతులు పోషించిన పాత్ర అజరామరమని రాష్ట్ర సాంఘిక సంక్షేమ, దివ్యాంగులు, వయోవృద్ధుల సంక్షేమ, సచివాలయాల శాఖా మంత్రి డోలా బాల వీరాంజనేయస్వామి అన్నారు. టంగుటూరి ప్రకాశం పంతులు 153వ జయంతిని పురస్కరించుకుని శుక్రవారం ఒంగోలు కలెక్టర్ కార్యాలయంలో ఉన్న టంగుటూరి ప్రకాశం పంతులు విగ్రహానికి మంత్రితోపాటు ఒంగోలు పార్లమెంటు సభ్యులు మాగుంట శ్రీనివాసులురెడ్డి, జిల్లా కలెక్టర్ ఏ.తమీమ్ అన్సారియా, ఒంగోలు ఎమ్మెల్యే దామచర్ల జనార్దన రావు, ఒంగోలు నగరపాలక సంస్థ మేయర్ గంగాడ సుజాత పూలమాలలు వేసి పుష్పాంజలి ఘటించారు. ఈ సందర్భంగా టంగుటూరి ప్రకాశం పంతులు జీవిత చరిత్రపై ఏర్పాటు చేసిన ఫోటో ప్రదర్శనను వారు తిలకించారు. టంగుటూరి ప్రకాశం పంతులు మునిమనుమడు టంగుటూరి సంతోష్ కుమార్‌ను సన్మానించారు.



ఈ సందర్భంగా ఎంపీ మాగుంట శ్రీనివాసులురెడ్డి మాట్లాడుతూ ప్రకాశం పంతులు గారి జీవితం నేటి యువతకు ఆదర్శనీయమన్నారు. మంత్రి డోల బాల వీరాంజనేయ స్వామి మాట్లాడుతూ టంగుటూరి తన సంపాదనను అంతా దేశసేవ కోసం వెచ్చించిన మహనీయుడన్నారు. స్వాతంత్ర్య పోరాటంలో ముఖ్యంగా సైమన్ కమిషన్, క్విట్ ఇండియా ఉద్యమం. ఉప్పు సత్యాగ్రహం వంటి వాటిలో ఆయన పాత్ర ఎంతో ఉందన్నారు. రాష్ట్ర ముఖ్యమంత్రిగా రాష్ట్రాభివృద్ధికి ఎంతో కృషి చేశారన్నారు. జిల్లా కలెక్టర్ ఏ.తమీమ్ అన్సారియా మాట్లాడుతూ ప్రకాశం పంతులు పోరాట స్ఫూర్తితో జిల్లాను అన్ని రంగాలలో అభివృద్ధి చేస్తామన్నారు. ఎం.ఎల్.ఏ. దామచర్ల జనార్ధన్ మాట్లాడుతూ పోరాట యోధునిగా, పరిపాలనా దక్షునిగా ప్రత్యేక గుర్తింపు పొందిన ప్రకాశం పంతులు మన జిల్లా వాస్తవ్యులు కావడం మన అదృష్టమని వ్యాఖ్యానించారు. మేయర్ గంగాడ సుజాత మాట్లాడుతూ బ్రిటిష్ వాళ్ళ తుపాకులకు ఎదురొడ్డి నిలిచిన ధైర్యశాలి ప్రకాశం పంతులు అని, లక్ష్య సాధనలో నేటి యువత టంగుటూరి ప్రకాశం పంతులు జీవితాన్ని ఆదర్శంగా తీసుకుని ముందుకు సాగాలని అన్నారు. ఈ కార్యక్రమంలో ఏ.ఎస్.పి. కె.నాగేశ్వరరావు, ఆర్.డి.ఓ. సుబ్బారెడ్డి, ఇతర అధికారులు, కలక్టరేట్ సిబ్బంది పాల్గొన్నారు.





## డెడ్ లైన్ సంగతి సరే, నష్టపరిహారం మాటేమిటి?

### మాజీ సిఎం జగన్‌కు బాలకోటయ్య ప్రశ్న



**విజయవాడ, ఆగస్టు 23 (ఆంధ్రపత్రిక):** మాటలు చెబితే, కడుపు నిండదని, ధర్నా చేస్తామని డెడ్ లైన్‌లు పెడితే కన్నీళ్ళు తగ్గవని అంటూ, కుటుంబ సభ్యులను కోల్పోయి గుండెలు పగిలే రోదనలతోఉన్న అచ్యుతాపురం బాదిత కుటుంబాలకు ఆర్థిక చేయూతనిచ్చి ఆదుకోవాలని అమరావతి బహుజన ఐకాస అధ్యక్షులు పోతుల బాలకోటయ్య మాజీ ముఖ్యమంత్రి వైఎస్ జగన్మోహన్ రెడ్డికి విజ్ఞప్తి చేశారు. శుక్రవారం ఆయన విలేకరులతో మాట్లాడుతూ రాష్ట్ర ముఖ్యమంత్రి చంద్రబాబు మృతులకు రూ.కోటి చొప్పు న, క్షతగాత్రులకు 50 లక్షలు చొప్పున, స్వల్ప గాయాల బాధితులకు రూ.25 లక్షల చొప్పున పరిహారం ప్రకటించారని చెప్పారు. ఇది అభినందనీయం కాదా? అన్నారు. 60 రోజుల క్రితం సిఎంగా ఉన్న మీరు బాదితుల దగ్గరకు వెళ్ళి నష్టపరి హారం ఇవ్వకపోగా, నేను వచ్చి ధర్నా చేస్తానని చెప్పటం భాధ్యత లేని తనం వంటి ది అని అభివర్ణించారు.గత ప్రభుత్వంలో ఎల్జీ ఫార్మసీ ప్రమాదంతో పాటు 11 ప్రమాదాలు జరిగి దాదాపు 120 మంది విగత జీవులు అయ్యారని, ఈ సంఘుట నలోనే న్యాయం కోసం సోషల్ మీడియాలో పోస్ట్ పెట్టారని, రంగనాయకమ్మను అరెస్టు చేశారని గుర్తు చేశారు. బాదితుల పరామర్శకు వెళ్లి హత్యలు, దాడులపై మాట్లాడటం మరీ విడ్డూరంగా ఉందని బాలకోటయ్య అభిప్రాయపడ్డారు.

## రైల్వే ఓవర్ బ్రిడ్జి నిర్మాణానికి చర్యలు

- బ్రిడ్జి నిర్మాణానికి పూర్తిగా కట్టుబడి ఉన్నాం
- గిద్దలూరు పట్టణంలో పరిశీలించిన ఒంగోలు ఎంపీ మాగుంట శ్రీనివాసులు రెడ్డి





**ఒంగోలు, ఆగస్టు 23 (ఆంధ్రపత్రిక):**రైల్వే ఓవర్ బ్రిడ్జి, లేదా అండర్ బ్రిడ్జి నిర్మాణానికి పూర్తిగా కట్టుబడి ఉన్నామని ఒంగోలు ఎంపీ మాగుంట శ్రీనివాసులు రెడ్డి అన్నారు. గిద్దలూరులో రైల్వే లైన్ వద్ద ఓవర్ బ్రిడ్జి లేదా అండర్ బ్రిడ్జి నిర్మాణానికి అనువైన ప్రాంతంపై స్థానిక ఎమ్మెల్యే ఎం.అశోక్ రెడ్డి, రైల్వే, రెవిన్యూ అధికారులతో కలిసి పరిశీలించారు. ఎన్నికల సమయంలో గిద్దలూరు ప్రాంత ప్రజలకు రైల్వే బ్రిడ్జి నిర్మాణంపై ఇచ్చిన హామీ మేరకు కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాల సహకారంతో బ్రిడ్జి నిర్మాణానికి శ్రీకారం చుట్టటానికి అవసమైన ప్రతిపాదనలు గతిశక్తి డిప్యూటి చీఫ్ ఇంజనీర్ నోయల్ కలసి పరిశీలించామని అన్నారు.
బ్రిడ్జి నిర్మాణంకు అవసరమైన స్థలాన్ని కూడ రెవిన్యూ శాఖ సూచనల మేరకు తీసుకుని త్వరగా బ్రిడ్జి ఏర్పాటుపై తగిన చర్యలు తీసుకుంటామని చెప్పారు.

## జగన్ పాలనలో పంచాయితీ వ్యవస్థ నిర్వీర్యం

### - మంత్రి నిమ్మల రామానాయుడు



**ఏలూరు,ఆగస్టు 23 (ఆంధ్రపత్రిక):** వైసీపీ విధ్వంసక పాలనలో పంచాయతీ వ్యవస్థ, ప్రజా సంక్షేమం నిర్వీర్యం అయిందని మంత్రి నిమ్మల రామానాయుడు విమర్శించారు. పాలకొల్లు మండలం లంకలకోడేరు గ్రామంలో ఉపాధి హామీ పథకం గ్రామసభలో పాల్గొన్నారు. ప్రజా నిర్ణయాలకు గ్రామసభలతో శ్రీకారం చుట్టి వారికి జవాబుదారీగా ఉండాలనేదే తమ ప్రభుత్వ లక్ష్యమని తెలిపారు. జగన్ పాలనలో సర్పంచులు సైతం బిచ్చమెత్తుకున్న దుస్థితిని చూశామని అన్నారు.ఏపీని అప్పులు పాలు చేసి జగన్మోహన్ రెడ్డి వెళ్లిపోయారని భీమవరం ఎమ్మెల్యే పులపర్తి రామాంజ నేయులు ఆరోపించారు. వీరవాసరంలో గ్రామ సభలో ఎమ్మెల్యే రామాంజ నేయులు, జిల్లా కలెక్టర్ నాగరాణి పాల్గొన్నారు. సీఎం కుర్చీని కూడా అమ్మేసి, 30 సంవత్సరాలు తాకెట్టు పెట్టారని విమర్శించారు. వైసీపీ ప్రభుత్వం ఐదేళ్ల పాలనలో గ్రామాల్లో ఒక సీసీ రోడ్డు కూడా వేయలేదని మండిపడ్డారు. గత ప్రభుత్వంలో పనికి రాకుండానే వచ్చినట్లు హాజరు వేయించుకున్నారని ఆరోపించారు. అది నేరం వారిపై కఠిన చర్యలు తీసుకోవాలని హెచ్చరించారు. ఎన్ఆర్‌జీఎస్ నిధులతోనే గ్రామాలు అభివృద్ధి చెందాలని పులపర్తి రామాంజనేయులు అన్నారు.

## గ్రామ స్వరాజ్యమే దేశ ప్రగతికి మెట్లు

### - మంత్రి కొల్లు రవీంద్ర



**మచిలీపట్నం, ఆగస్టు 23 (ఆంధ్రపత్రిక):** రాష్ట్రంలోని 13,326 గ్రామపంచాయతీలను 4,500 కోట్ల రూపాయల వ్యయంతో స్వర్ణ గ్రామ పంచాయతీలుగా తీర్చిదిద్దుతున్నామని రాష్ట్ర గనులు భూగర్భ వనరులు శాఖ మంత్రి కొలు రవీంద్ర పేర్కొన్నారు. శుక్రవారం మచిలీపట్నం మండలంలోని భోగిరెడ్డి పల్లి, చిన్నాపురంగ్రామాల్లో జరిగిన ఉపాధి హామీ గ్రామసభల్లో మంత్రి ముఖ్యఅతిథిగా పాల్గొన్నారు. అనంతరం మాట్లాడుతూ దార్శనిక నాయకులైన రాష్ట్ర ముఖ్యమంత్రి నారా చంద్రబాబు, ఆశయ సాధకులైన ఉప ముఖ్యమంత్రి పవన్ కళ్యాణ్ సూచనల మేరకు రాష్ట్ర వ్యాప్తంగా ఒకే రోజు 13,326 గ్రామ పంచాయతీలలో గ్రామాల అభివృద్ధి కోసం గ్రామ సభలు నిర్వహించి దేశంలోని చరిత్ర సృష్టించామన్నారు. గ్రామ స్వరాజ్యమే దేశ ప్రగతికి మెట్లు అని మహాత్మా గాంధీ అన్నారన్నారు. ప్రతి గ్రామపంచాయతీని స్వర్ణ గ్రామపంచాయతీగా తీర్చిదిద్దరమే తమ ప్రభుత్వం లక్ష్యం అన్నారు. గ్రామ పంచాయతీలో సిమెంట్ రహదారులు, మురికి కాలువలను నిర్మించి సరైన మురుగునీటి వ్యవస్థను ఏర్పాటు చేయనున్నా మన్నారు.



## పంచాయితీ వ్యవస్థని బలోపేతం చేసేలా గ్రామ సభలు

### మంత్రి నాదెండ్ల మనోహర్

**అమరావతి, ఆగస్టు 23 (ఆంధ్రపత్రిక):**అవినీతి లేకుండా పంచాయితీ వ్యవస్థని బలోపేతం చేసుకునే విధంగా గ్రామ సభలు జరగాలని మంత్రి నాదెండ్ల మనోహర్ పేర్కొన్నారు. గుంటూరు జిల్లా కొల్లిపర మండలం వల్లభాపురంలో గ్రామ సభలో మంత్రి నాదెండ్ల మనోహర్ పాల్గొన్నారు. గ్రామ సభలో ప్రజల నుంచి వచ్చిన అర్జీలు స్వీకరించి, వాటి పరిష్కారానికి అధికారులకు ఆదేశాలు జారీ చేశారు.



విజయవాడలోని ఇంద్రకీలాద్రి ఘాట్‌రోడ్డు శుభ్రపరుస్తున్న సిబ్బంది... ఆంధ్రపత్రిక ఫొటో: సిహెచ్.విజయభాస్కర్

## ప్రపంచ దేశాలకు ఆదర్శంగా భారత అంతరిక్ష శాస్త్రవేత్తలు

### జిల్లా విద్యాశాఖ అధికారి యువి.సుబ్బారావు






**విజయవాడ, ఆగస్టు 23 (ఆంధ్రపత్రిక):** ఎన్టీఆర్ జిల్లాలో విజయవాడ నగరంలోని బిషప్ హాజరయ్య బాలికల ఉన్నత పాఠశాలలో జిల్లాస్థాయి పోస్టర్ ప్రజెంటేషన్ కార్యక్రమం జరిగినది. ఈ కార్యక్రమానికి 100కు పైగా విద్యార్థులు హాజరయ్యి వారు అంతరిక్ష పరిశోధనపై ఇస్రో సాధించిన విజయాలపైన పోస్టర్ నమూనాన్ని తయారు చేసుకుని వచ్చి వివరించగా వారిలో మొదటి 10 స్థానాలు సాధిం చిన వారికి జిల్లా విద్యాశాఖ అధికారి వి.సుబ్బారావు బహుమతులను సర్టిఫికెట్స్‌ను అందించారు. ఈ కార్యక్రమం జిల్లా విద్యాశాఖ మరియు సమగ్ర శిక్ష ఆధ్వర్యంలో నిర్వహించగా ఈ కార్యక్రమం జిల్లా సైన్సు అధికారి డాక్టర్ మైనం హుస్సేన్ ఆధ్వర్యంలో నిర్వ హించబడినది. ప్రతి విద్యార్థి కూడా భారతదేశం మొదటి ఉపగ్రహం దగ్గర నుంచి ఈరోజు వరకు రాబోయే రోజుల్లో జరుగుతున్న అనేక ప్రయోగాలుపైన ముఖ్యంగా మంగళయాన్, ఆదిత్య లాంటి ప్రయో గాలు పర్యావరణం అంతరిక్ష వివరణ విపత్తుల గురించి టెలిఫోన్ కమ్యూనికేషన్ గురించి ఆ సాటిలైట్స్ ఏ విధంగా వినియోగించబ డతాయో వివరించారు. భారత అంతరిక్ష పరిశోధన అనేది ప్రపంచ ంలోనే అనేక దేశాల సరసన నిలుస్తూ ప్రపంచ దేశాలకు ఆదర్శంగా ఎవరు చేయలేని అనేక అద్భుత విజయాలను భారత శాస్త్రవేత్తలు ఇస్రో తరఫున సాధిస్తుందని చెప్పి కొనియాడారు. ముఖ్యంగా జిల్లా విద్యాశాఖ అధికారి పోస్టర్లను పరిశీలించి వారందరినీ అభినందించ డం జరిగినది. ఈ కార్యక్రమంలో శాస్త్ర సాంకేతిక సంపదలో భాగస్తులవుతున్న విజయవాడ పరిసర ప్రాంతాల్లో పనిచేస్తున్నటు వంటి ఉమా రమా వచ్చి టెలిస్కోప్ గురించి వివరించారు. ఈ కార్యక్రమంలో విద్యాశాఖ తరపున ఏడి.కుమారు సమగ్ర తరపున అశోక్, శోభారాణి, నాగేశ్వరావు పాల్గొన్నారు.

## ఆపదలో జీవిత భీమాతో వెసులు బాటు

### - పోస్టల్ భీమా చెక్కు అందజేసిన ఎంపీ మాగుంట




**ఒంగోలు,ఆగస్టు 23 (ఆంధ్రపత్రిక):**ఆపదలో భీమా నగదు కుటుంబానికి ఎంతో చేయూతగా ఉంటుందని ఒంగోలు ఎంపీ మాగుంట శ్రీనివాసులు రెడ్డి అన్నారు. ఎంపీ మాగుంట కార్యాలయంలో శుక్రవారం గ్రూప్ ఇన్స్యూరెన్స్ భీమా నగదు చెక్కును బాధిత కుటుంబానికి అందజేసారు. ఉమ్మడి ప్రకాశం జిల్లా మెదరమిట్ట గ్రామానికి చెందిన గుడిపాటి బ్రహ్మాజీ రూ.399లతో పోస్టల్ జీవిత భీమాను తీసుకున్నాను. ఇటీవల జరిగిన ప్రమాదంలో మృతి చెందాడు. ఆయన భార్య గుడిపాటి అరుణకు రూ.10లక్షల విలువైన చెక్కును ఎంపీ శ్రీనివాసులు రెడ్డి అందించారు. పోస్టల్ డివిజన్ ఎస్ఎస్పీ ఎండీ జాఫర్ సాధిక్ మాట్లాడుతూ ప్రజలకు పోస్టల్ ఇన్యూరెన్స్ తీసుకోవాలని ఆపదలో ఎంతో ఆదుకుంటుందని చెప్పారు. రూ.549కి రూ.10 లక్షలు, రూ.749కి రూ.15 లక్షలు భీమా వస్తుందని చెప్పారు.

Printed and Published by KANCHARLA RAMAIAH on behalf of Nageswara Rao Estates Private Limited,Printed at Jagati Publications Limited, Sakshi Press, SY.No.481, Phase-2, Jawahar Autonagar, Vijayawada-520007 Andhra Pradesh, and Published from D.NO.29-28-34, Dasari vari street, Suryaraopeta,Vijayawada-520002, KRISHNA DISTRICT-ANDHRA PRADESH, Editor : KANCHARLA RAMAIAH. Excutive editor V.VIJAYALAKSHMI. RNI no. 10721/65 Mobile:9849998069, Email:andhrapatrikadaily@gmail.com